
గురువారం 21 మే 2026 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



పల్నాడు నిప్పులకొలిమి

## @47.6

- వివరాలు 12 లో..

హైబ్రిడ్ మహానాడు కౌంట్ డౌన్- 6

# మహానాడుకు 19 తీర్మానాలు

- రెండురోజుల సమావేశంలో కమిటీ నిర్ణయం
- అండమాన్‌కు సంబంధించి తొలిసారి తీర్మానం
- రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తుకు కార్యాచరణ
- పొలిట్‌బ్యూరో ఆమోదంతో ప్రవేశపెడతాం
- మోదీ పాదుపు పిలుపుతోనే హైబ్రిడ్‌గా మార్పు
- లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత మొదటిది కావడంతో అందరిలోనూ ఆసక్తి
- క్లస్టర్లలో శ్రేణులు వీక్షించేలా భారీ ఏర్పాట్లు

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే హైబ్రిడ్ మహానాడులో రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు కార్యాచరణపై 19 తీర్మానాలు ప్రవేశపెట్టేందుకు తీర్మానాల కమిటీ నిర్ణయించింది. ఏపీకి సంబంధించి 13 తీర్మానాలు, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి 4 తీర్మానాలు, అండమాన్‌కు సంబంధించి తొలిసారి ఒక తీర్మానం, రాజకీయ తీర్మానాలకు సంబంధించి ఒకటి ప్రవేశపెట్టనున్నారు. లోకేష్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత జరుగుతున్న మొదటి మహానాడు ఇదే కావడంతో అందరిలోనూ భారీ ఆసక్తి నెలకొంది. అన్ని క్లస్టర్లలో పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే హైబ్రిడ్ మహానాడును వీక్షించేందుకు స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. 6

# ఆధునిక భారత్‌కు వారధి గురూజీ



- సనాతన ధర్మం, శాంతికి కృషి ప్రశంసనీయం
- ఆర్ట్ ఆఫ్ లివింగ్ సేవలు ఏపీకి రావాలి
- శాంతి సౌఖ్యాలకు ఆధ్యాత్మికత అత్యవసరం
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ నిర్మాణమే తన సంకల్పం
- 45వ వార్షికోత్సవంలో సీఎం చంద్రబాబు

సనాతన ధర్మం, ఆధునిక ప్రపంచానికి వారధిగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. మానసిక ఒత్తిడిలేని సమాజం- ప్రపంచ శాంతి లక్ష్యంగా నాలుగు దశాబ్దాలుగా ఆ సంస్థ సేవలు ప్రశంసనీయం. సామ రస్య సందేశం చేరవేయడంలో ఆధునిక భారత్‌కు వారధిగా శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ సేవలు చేస్తున్నారని ప్రశంసించారు. ఏపీ లోనూ ఆర్ట్‌ఆఫ్ లీవింగ్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. బెంగుళూరు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ 45వ వార్షికోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 2

## దేశానికే ఆదర్శంగా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్



- నూరుశాతం ఎన్‌రోల్‌మెంట్‌పై దృష్టి సారించాలి
- ప్రభుత్వ విద్యార్థులను సొంత బిడ్డల్లా భావించాలి
- పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు స్టార్ రేటింగ్
- డ్రాపవుట్లను తగ్గించి హాజరు శాతాన్ని పెంచాలి
- డీఈవోలు, ఏపీసీలతో సమీక్షలో మంత్రి లోకేష్

డీఈవోలు, ఏపీసీలతో విద్యాశాఖ మంత్రి లోకేష్ అమరావతి సచివాలయంలో విద్యాశాఖపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. దేశానికే ఆదర్శంగా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ ఉండాలన్నది నా ధ్యేయం. అందుకు అనుగుణంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం. అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ బోధనా పద్ధతులపై అధ్యయనానికి ఉపాధ్యాయులను విదేశాలకూ పంపుతున్నాం. క్వాలిటీ మెరుగుపర్చకపోతే నష్టపోయేది పిల్లలే. వరల్డ్ క్లాస్ బెస్ట్ మోడల్ ఆఫ్ పబ్లిక్ స్కూల్ ఎడ్యుకేషన్ నా లక్ష్యం. ఇందుకోసం చిత్తశుద్ధితో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం స్టార్ రేటింగ్ ప్రవేశపెట్టాం. రెండేళ్లలో విద్యారంగంలో సంస్కరణలు తెచ్చామని తెలిపారు. 3

## రేపు మెగా సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభం

- కర్నూలులో రూ.3 వేల కోట్లతో SAEL రెడీ
- 11 నెలల్లోనే వేగంగా పూర్తి చేసుకుని రికార్డ్
- ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ కింద తొలి ప్రాజెక్ట్
- కూటమి ప్రభుత్వానికి ప్రతిష్టాత్మక విజయం
- భారీస్థాయిలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి శ్రీకారం
- ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేష్ హర్షం

5




## కువైట్‌లో చిక్కుకున్న ఏపీ మహిళ

- బాధితురాలిని సురక్షితంగా తీసుకురావాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- మీడియా కథనాలపై తక్షణ స్పందన

5



### కుప్పంలో గంగమ్మ తల్లికి పట్టువస్త్రాలు



ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు బుధవారం కుప్పం ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని పట్టువస్త్రాలు పట్టువస్త్రాలు సమర్పించారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం చంద్రబాబుకు భారీఎత్తున ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం పలికారు.

### తాటిముంజలు.. ఎంతో హాయి!



కుప్పంలో ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా కుప్పం వచ్చిన సీఎం చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు తిరుగు ప్రయాణంలో తంజమ్మ కొట్టాలు దగ్గర ఆగి కల్లు గీత కార్మికుల దగ్గర తాటి ముంజలు రుచి చూశారు. మా కుప్పం ప్రజల మన సుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటిముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది. మన గ్రామీణ ఆహార ఉత్పత్తులను మించింది ఏముంటుంది" అని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

చైతన్యరథం

# ఆధునిక భారత్‌కు వారధి రవిశంకర్

- సనాతన ధర్మం, శాంతికి కృషి ప్రశంసనీయం
- ఆర్ట్ ఆఫ్ లివింగ్ సేవలు ఏపీకి రావాలి
- శాంతి సౌఖ్యాలకు ఆధ్యాత్మికత అత్యవసరం
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ నిర్మాణమే తన సంకల్పం
- 45వ వార్షికోత్సవంలో సీఎం చంద్రబాబు
- జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు



బెంగుళూరు(చైతన్యరథం): సనాతన ధర్మానికి, ఆధునిక ప్రపం చానికి వారధిగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మానసిక ఒత్తిడిలేని సమాజం-ప్రపంచ శాంతి లక్ష్యంగా నాలుగు దశాబ్దాలుగా ఆ సంస్థ సేవలు అందిస్తోందని కొనియాడారు. బెంగుళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ 45వ వార్షికోత్సవానికి సీఎం హాజరయ్యారు. శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా మానవాళి శ్రేయస్సు, శాంతి సౌఖ్యాల కోసం పనిచేస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ వార్షికోత్సవంలో పాల్గొనటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. శ్రీ రవిశంకర్ గురూజీ కేవలం ఆధ్యాత్మిక బోధనలతో పాటు శాంతి సామరస్యాలను చాటిచెప్పే ప్రపంచ మానవుడని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హింస లేని సమాజం, ఒత్తిడి లేని మనుషులు అనే లక్ష్యాన్ని సాధించాలని ఆయన దశాబ్దాలుగా మానవాళికి గొప్ప సేవ చేస్తున్నారు. యుద్ధాలతో శాంతికి దూరమై న సమాజాన్ని అనిశ్చితి నుంచి బయట పడేసేలా మానవత్వమే అత్యుత్తమ మార్గంగా ఎంచుకున్నారని అన్నారు. ట్రాన్స్‌ఫర్మేటివ్ పవర్, డైలాగ్, ఇన్నర్ స్ట్రెంత్ వంటి విధానాల ద్వారా గ్రామాల నుంచి అంతర్జాతీయ సంస్థల వరకూ, కొలంబియా వంటి సంఘ ర్షణ ప్రాంతాల వరకూ చర్చల మార్గంలో మార్పులు తెచ్చారని స్పష్టం చేశారు. సామాన్య ప్రజలతో పాటు అంతర్జాతీయ సంస్థల విశ్వాసాన్ని గెలుచుకున్న ఆధ్యాత్మిక వేత్తగా రవిశంకర్ గురూజీ నిలిచారని ప్రశంసించారు.

## కోట్లాదిమందికి ప్రేరణగా ఆర్ట్ ఆఫ్ లివింగ్

45 ఏళ్ల క్రితం హ్యాపీ హ్యూమన్ బీయింగ్, స్ట్రెస్ ఫ్రీ సొసైటీ, బెటర్ వరల్డ్ అనే విజన్‌తో ప్రారంభమైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోట్లా ది మందికి ప్రేరణగా నిలిచిందని ముఖ్యమంత్రి అభినందించారు. సురక్షిత తాగునీరు, రివర్ రిజువనేషన్, మహిళా స్వయం సమృద్ధి, విలువలతో కూడిన విద్య వంటి రంగాల్లో ఈ సంస్థ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకే తికతలు రోజువారీ జీవితంలో తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని..భౌగోళిక రాజకీయ పరిస్థితులు సామాన్య ప్రజల జీవితా లను కూడా తీవ్ర ఒడిదుడుకులకు గురి చేస్తున్నాయని తెలిపారు. గ్యాస్, ఇంధనం వంటి వనరుల లభ్యత ప్రజలను ఒత్తిడికి గురి చేస్తోందని.. ఈ నేపథ్యంలో ఒత్తిడిని ఎదుర్కొని సమర్థంగా జీవిం చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు మానవాళికి అత్యుత్తమ సేవలు అందించాలని కోరారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వెలసిన నేల ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలం, అహోబిలం, అన్నవ రం, సింహాచలం వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను కలిగి ఉంది. ఈ ఆధ్యాత్మికతను మరింత విస్తృతం చేసేలా అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు.

## ఆర్థిక ప్రగతి.. ఆనందకరమైన జీవనం

అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక ప్రగతి, సాంకేతికత మాత్రమే కాదు..ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమేనని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ శాంతి సౌఖ్యాలు, ఆనం దంతో జీవించాలన్నది తన లక్ష్యమని తెలిపారు. ఎంత అభివృద్ధి సాధించినా ప్రజల్లో శాంతి సౌఖ్యాలు రావాలంటే ఆధ్యాత్మికత అత్యవసరమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా పనిచేయాలని సీఎం కోరారు. అందుకే పీ4 వంటి కార్యక్రమాలు చేపట్టి స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను అమలు చేస్తున్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ నిర్మాణమే తన సంకల్పమని స్పష్టం చేశారు.

## ఐటీ మ్యాన్ చంద్రబాబు: రవిశంకర్ గురూజీ

శ్రీరవిశంకర్ గురూజీ మాట్లాడుతూ దేశానికి ఐటీ మ్యాన్‌గా చంద్రబాబు సేవలకు కొలమానం లేదు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ చూసినా ఐటీ నిపుణులుగా తెలుగు ప్రజలు కనిపిస్తారు. హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ మేటి నగరంగా ఎదగటంలో సీఎం చంద్రబాబు పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు. అనంతరం శ్రీరవిశంకర్ గురూజీ ఆధ్వర్యంలో కొద్దిసేపు ధ్యాన ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గోవా సీఎం ప్రమోద్ సావంత్, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల మంత్రులు, మాజీ కేంద్ర మంత్రి సురేష్ ప్రభు తదితరులు హాజరయ్యారు.











# దేశానికే ఆదర్శంగా
# ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్



- నూరుశాతం ఎన్‌రోల్‌మెంట్‌పై దృష్టి సారించాలి
- ప్రభుత్వ విద్యార్థులను సొంత బిడ్డల్లా భావించాలి
- కనీస మౌలిక సదుపాయాలకు స్టార్ రేటింగ్
- డీఈవోలు, ఏపీసీలతో మంత్రి లోకేష్ సమావేశం

అమరావతి(చైతన్యరథం): దేశానికే ఆదర్శంగా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ ఉండాలన్నది నా ధ్యేయం. అందుకు అనుగుణంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దేందుకు కృతనిశ్చయంతో ఉన్నా. అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ బోధనా పద్ధతులపై అధ్యయనానికి ఉపా ధ్యాయులను విదేశాలకు పంపుతున్నాం. అక్కడ వారు తెలుసుకు న్న మంచి బోధనాపద్ధతులను రాష్ట్రంలో అమలు చేస్తామని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరావతి సచివాల యంలో రాష్ట్రవ్యాప్తంగా డీఈవోలు, ఏపీసీలతో(అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్స్) మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. క్వాలిటీ మెరుగుపర్చకపోతే నష్టపోయేది పిల్లలు. ప్రభుత్వ విద్యావ్యవస్థ ఓపెన్ మార్కెట్‌తో పోటీపడాలి. ఇందుకోసం అందరం కలిసిక ట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశాం. వరల్డ్ క్లాస్ బెస్ట్ మోడల్ ఆఫ్ పబ్లిక్ స్కూల్ ఎడ్యుకేషన్ నా లక్ష్యం, ఇందుకోసం అధికారులం తా చిత్తశుద్ధితో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## బిడ్డల భవిష్యత్తు కేంద్రంగా నిర్ణయాలు

ఈ సమావేశం కేవలం సమీక్ష కోసం కాదు, యాక్షన్ ప్లాన్ కోసం ఏర్పాటు చేశాం. నేను విద్యామంత్రిగా బాధ్యతలు స్వీక రించే నాటికి రాష్ట్రంలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయి, ఏ పాఠశా లలో ఎంతమంది చదువుతున్నారో రాష్ట్రస్థాయి కనీస డేటా అందుబాటులో లేదు. పంచాయతీరాజ్ మంత్రిగా పనిచేసిన ప్పుడే కేవలం మూడునెలల్లో పూర్తిస్థాయి సమాచారంతో డ్యాష్ బోర్డు తయారుచేశాం. విద్యాశాఖలో కనీస డేటా బేస్ అందుబా టులో లేని పరిస్థితి నుంచి విద్యాశాఖలో నా ప్రయాణం ప్రారం భించాను. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు మన సొంత బిడ్డల్లా భావించి నిర్ణయాలు తీసుకోవాలి. మనం తీసుకునే నిర్ణయాలపై వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. బిడ్డల భవిష్యత్ కేంద్రంగా నిర్ణయాలు ఉండాలి. డ్యాష్ బోర్డు ప్రకారం యాక్షన్ ప్లాన్ దిశగా డీఈవోలు, ఏపీసీలు పనిచేయాలి. రాష్ట్రవ్యాప్తంగా లక్షమంది పిల్లలు డ్రాపవుట్స్‌గా ఉన్నారు. నెవర్ ఎన్ రోల్డ్‌పై కూడా ఫోకస్ చేయాలి. నూరుశాతం ఎన్‌రోల్ మెంట్‌పై అధికారులంతా దృష్టిపెట్టాలి. యువగళం పాదయాత్ర సమయంలో నేను కర్నూలు జిల్లాలో పర్యటించేటప్పుడు వలస కార్మికుల కష్టాలను కళ్లారా చూశాను. ఎట్టిపరిస్థితుల్లో పిల్లలు పొలం పనులకు వెళ్లే పరిస్థితి ఉండకూడదు. ఈ విషయంలో ప్రాపర్ ట్రాకింగ్ మెకానిజం ఉండాలని పేర్కొన్నారు.

## ఉద్యమంలా జీఎఫ్‌ఎల్‌ఎన్ చేపట్టాలి

లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా గ్యారంటీడ్ ఎఫ్‌ఎల్‌ఎన్ ప్రోగ్రామ్‌ను ఒక ఉద్యమంగా అమలుచేయాలి. వాస్తవాలు తెలుసుకున్నపుడే సరైన నిర్ణయాలు తీసుకోగలం. నిజం చేదుగా, అబద్ధం తీయగా ఉంటుంది. వాస్తవాన్ని అంగీక రిస్తేనే మన ప్రయాణం సరైన దిశగా సాగుతుంది. మేం సరైన నిర్ణయాలు తీసుకోవాలంటే మీరు సరైన సమాచారం ఇవ్వాలి. ప్రస్తుతం 9వ తరగతికి క్లిక్కర్ టెక్నాలజీ అమలు చేస్తున్నాం, క్రోమ్ బుక్స్ అందించబోతున్నాం. నూరుశాతం జీఎఫ్‌ఎల్‌ఎన్ సాధనే లక్ష్యంగా పనిచేయాలి. 5 శాతం వెనుకబడటం అంటే సాధారణమైంది కాదు. వాస్తవంలో అది లక్షల సంఖ్యలో ఉంటుంది. వన్ క్లాస్-వన్ టీచర్ విధానాన్ని అమలు చేస్తు న్నాం. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం 10 శాతం ఎన్‌రోల్‌మెంట్ ఇంప్రూవ్ చేయాలి. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇందుకోసం సమష్టిగా పనిచేయాలని సూచించారు.

## ఆత్మవిశ్వాసం నింపిన విద్యాశాఖ ప్రకటన

ప్రభుత్వ స్కూళ్లలో క్వాలిఫైడ్, ప్రతిభావంతమైన టీచర్లు ఉన్నారు. పదోతరగతి ఫలితాలపై ఇటీవల తొలిసారి ప్రభుత్వమే యాడ్ ఇచ్చింది. అది పిల్లల్లో ఆత్మవిశ్వాసం నింపింది. అత్యుత్త మ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ ఏడాది మెరుగైన ఫలితాల సాధనకు వందరోజుల ప్రణాళిక బాగా ఉపకరించింది. అది అవసరం లేకుండానే ట్రాన్సిషన్ జరిగాలి, ఫౌండేషన్ పకడ్బందీగా ఉండా లి. దానిపై అధికారులంతా శ్రద్ధ వహించాలని సూచించారు.

## రెండేళ్లలో రాష్ట్రమంతటా స్మార్ట్ కిచెన్లు

రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ స్కూళ్ల మౌలిక సదుపాయాల కోసం స్టార్ రేటింగ్ ప్రవేశపెట్టాం. దీనిపై అధికారులు ఫోకస్ చేయాల్సిన అవసరం ఉంది. క్రిటికల్ ఇన్ ఫ్రా కోసం ప్రభుత్వం నుంచి నిధులిస్తున్నాం. ఇందుకోసం అవసరమైతే దాతల సహ కారం తీసుకోండి. ప్రతి పాఠశాలకు లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింటింగ్స్, డ్రింకింగ్ వాటర్, టాయ్ లెట్, బెంచిలు కచ్చితంగా ఉండాలి. బేసిక్ ఇన్ ఫ్రా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉండాలన్నదే మా ధ్యేయం. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కడపలో స్మార్ట్ కిచెన్ అద్భుతంగా చేశారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రం మొత్తం స్మార్ట్ కిచెన్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఇంటర్నేషనల్ స్కూలుగా నిడమర్రు పాఠశాల

మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు స్కూలును ఇంటర్నే షనల్ స్కూలుగా తీర్చిదిద్దుతున్నాం. అక్కడ తొలిసారి నో అడ్మిష న్ బోర్డు పెట్టారు. నెల్లూరులో కూడా రెండు స్కూల్స్‌ను మంత్రి నారాయణ అభివృద్ధి చేస్తున్నారు. ప్రతి జిల్లాలో ఒక పాఠశాలను మోడల్ స్కూలుగా తీర్చిదిద్దాలని అధికారులను కోరుతున్నా. అమెరికాలో స్కూల్ డిస్ట్రిక్ట్ అనే కాన్సెప్ట్ అమలులో ఉంది. నిడమర్రులో మేం కల్పించిన అత్యుత్తమ సౌకర్యాల వల్ల పక్క నియోజకవర్గాల వారు మా నియోజకవర్గానికి తమ బిడ్డల అడ్మిషన్ కోసం నివాసం మార్చుకుంటున్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇదే పరిస్థితి కల్పించే లక్ష్యంతో పని చేయాలి. దీనిపై అధికారులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

## బోధనపైనే ఉపాధ్యాయులు దృష్టిపెట్టాలి

నేను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక అనేక సంస్కర ణలు తెచ్చా. ఉపాధ్యాయులు బోధనపైనే దృష్టిపెట్టాలి. అధికారు లు అడ్మినిస్ట్రేషన్‌పై శ్రద్ధ వహించాలి. లీప్ యాప్ ద్వారా పనివిధానాన్ని మెరుగుపర్చుకోవాలి ఇప్పుడు మొత్తం విధానానికి లీప్ యాప్ కేంద్రంగా ఉంటుంది. రాష్ట్ర, జిల్లా, మండల, స్కూలు స్థాయిలో ఒకేవిధమైన డేటా ఉండాలి. లక్ష్య సారూప్యత ఉండాలి. డ్యాష్ బోర్డుపై శ్రద్ధపెట్టాలి. ఇదంతా పూర్తయ్యాక పబ్లిక్ డ్యాష్ బోర్డుకు యాక్సెస్ ఇస్తాం. పాల్, ఏఐ బేస్ లెర్నింగ్, ఏఐ ట్యూటర్ త్వరలోనే అమలు చేయబోతున్నామని వివరిం చారు.

## నైతిక విలువలు ముఖ్యం

టెక్నాలజీతో పాటు నైతిక విలువలు చాలా అవసరం. అందుకే చాగంటి కోటేశ్వరరావును క్యాబినెట్ హోదాతో అడ్వ యిజర్‌గా పెట్టాం. ప్రతి శనివారం వాల్యూ బేస్డ్ ఎడ్యుకేషన్‌పై దృష్టిపెట్టాలి. ఒక సోషల్ మీడియా పోస్టులో కొడుకు తల్లిని చంపే పరిస్థితి చూశాను. నైతిక విలువల బోధనతో ఇటువంటి ఘటనలను నివారించే అవకాశముంది. విద్యాశాఖపై పవిత్రమైన బాధ్యత ఉంది. జెండర్ సెన్సిటివిటీ కూడా చాలా ముఖ్యం. ఉపా ధ్యాయులకు ఎక్స్‌పోజర్ విజిట్స్ ఏర్పాటు చేస్తున్నాం. యోగా, స్పోర్ట్స్‌పై శ్రద్ధ పెడుతున్నాం. స్పోర్ట్స్ కిట్స్ ఇస్తున్నాం. శాప్ ద్వారా స్పోర్ట్స్ కాంపిటీషన్స్ పెడుతున్నాం. విద్యాశాఖ వద్దని చాలామంది నన్ను వారించినా సమాజంలో నేను ఆశించిన మార్పు విద్యతోనే సాధ్యమని నమ్మి ఈ శాఖను తీసుకున్నాను. నూరుశాతం ఫలితా లు సాధించినపుడే నేను విద్యాశాఖ మంత్రిగా సంతృప్తి చెందుతా. అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్‌పై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. మెరుగైన ఫలితాలు సాధించాల్సిన పవిత్ర బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు.

## రెండేళ్లలో విద్యావ్యవస్థలో అనూహ్య మార్పులు

హెచ్‌ఆర్‌డీ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ పాఠశాల విద్య భవిష్యత్ కార్యాచరణ గురించి ఈ సమావేశం ఏర్పాటు చేశాం. గత రెండేళ్లలో పాఠశాల విద్యావ్యవస్థలో మునుపెన్నడూ చూడని సంస్కరణలు చూశాం. ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నా యి. అనేకసార్లు మంత్రి లోకేష్ రాష్ట్రస్థాయి అధికారులతో సమీ క్షించి దశ, దిశ నిర్దేశించారు. ఒక్కోసారి ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు సమావేశాలు నిర్వహించారు. వ్యవస్థలో మార్పులు తెచ్చేందుకు



నిరంతరం చర్చలు జరిపారు. రెండేళ్లలో విద్యాశాఖలో గుణాత్మకమైన మార్పులు తెచ్చిన మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు. కఠినమైనప్పటికీ వాస్తవాన్నే చెబుదాం. ఆయన ఇచ్చిన ధైర్యంతోనే ఇప్పటివరకు ముందుకుసాగాం. కొంతవరకు సఫలీకృతమయ్యాం. ఇప్పుడు మనం సంస్కరణల దశ నుంచి కన్సాలిడేషన్ వైపు వెళుతున్నాం. ఈ స్థితిలో ఎదుగుతున్న మొక్కను మనం సంరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. నిర్దేశిత లక్ష్యాలను చేరుకునే వరకు నిర్విరామంగా కృషిచేయాలి. లక్ష్యాలపై క్లియర్ డెడ్ లైన్ పెట్టుకుని జవాబుదారీతనంతో ముందుకుసాగాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా, ఇతర రాష్ట్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరగాలి

- విద్యార్థులు డ్రాపవుట్ కావొద్దు.. చదువు కొనసాగాలి
- బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలి
- కర్నూలు, ఏఎస్ఆర్ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెడతాం
- డీఈవోలు, ఏపీసీలతో సమీక్షలో మంత్రి లోకేష్

అమరావతి(చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రు ల్లో నమ్మకం కలిగించేలా అధికారులు కృషిచేయాలని, ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సచివాలయంలో డీఈవోలు, ఏపీసీలతో మంత్రి లోకేష్ సమీక్షించారు. కాకినాడ జిల్లాలో అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో స్టూడెంట్, టీచర్ యావరేజ్ అటెండెన్స్ తక్కువగా ఉంది..దీనిపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టెన్త్ ఫలితాలు, మధ్యాహ్న భోజనం వినియోగంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. అపార్ ఐడీ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచారని ప్రశంసించారు. కాకినాడ డీఈవో పి.రమేష్ స్పందిస్తూ జిల్లాలో 3,665 మంది డ్రాపౌట్స్ ఉన్నారు. ఎన్‌రోల్ కాని వారు 14,840 మంది ఉన్నా రు. ఇప్పటివరకు అసలు ఎన్‌రోల్ కాని వారిపై దృష్టిసారించామని చెప్పారు. పలు మండలాల్లో సూడెంట్స్ అటెండెన్స్ తక్కువగా ఉండటంపై తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు వివరించా రు. పదో తరగతి పరీక్షల్లో ఈ ఏడాది 80.47 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. 500కు పైగా మార్కులు సాధించిన వారు 2789 మంది ఉన్నారని తెలిపారు.

### ప్రతి విద్యార్థిని ట్రాక్ చేయాలి

ప్రకాశం జిల్లాలో విద్యార్థుల డ్రాపౌట్స్‌పై లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. వలస వెళ్లే వారిపై ప్రత్యేక



దృష్టిసారించాలి. పాఠ శాలకు సెలవుల అనంతరం విద్యార్థులు ఏ ప్రాంతానికి వెళ్లినా వారి చదువు కొనసాగేలా ట్రాక్ చేయాలని ఆదేశించారు. సీజనల్ హాస్టల్స్‌ను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో స్టూడెం ట్, టీచర్ అటెండెన్స్ తక్కువగా ఉందని, లీప్ యాప్‌లో టీచర్ అటెండెన్స్‌ను ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్టూడెంట్, టీచర్ రేషియోపైనా దృష్టిసారించాలన్నారు. ప్రకాశం జిల్లా డీఈవో సీవీ రేణుక స్పందిస్తూ.. ఈ ఏడాది జిల్లాలో పది శాతం ఎన్ రోల్ మెంట్ పెరిగిందని చెప్పారు. పాఠశాలలకు సెలవుల అనంతరం వ్యవసాయ పనుల్లో పడి విద్యార్థుల హాజరు నమోదు తక్కువగా ఉంటోందని వివరించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యా ర్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారని, పదో తరగతి టాపర్ల ను సన్మానించారని తెలిపారు. వచ్చే ఏడాది మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తామని చెప్పారు.

### బాల్యవివాహాలపై అప్రమత్తం

చిత్తూరు జిల్లాలో బాల్య వివాహాలపై లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్‌లో జీఎఫ్ఎల్ఎన్‌పై దృష్టి సారిం చాలని ఆదేశించారు. స్టూడెంట్స్ ఫెర్ఫార్మెన్స్ కూడా తక్కువగా ఉంది. ఓవరాల్ ఫెర్ఫార్మెన్స్‌లో కూడా చిత్తూరు వెనుకబడి ఉంది. దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. చిత్తూరు డీఈవో కే.రాజేంద్రప్రసాద్ స్పందిస్తూ చిత్తూరుకు తమిళనాడు, బెంగళూ రు దగ్గరగా ఉండటంతో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. పలు చోట్ల బాల్యవివాహాలు కూడా జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. లీప్ యాప్ డౌన్‌లోడ్స్‌పై దృష్టికే ంద్రీకరిస్తామని తెలిపారు.

### ఏఎస్ఆర్ జిల్లాకు అండగా ఉంటాం

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. ఆ జిల్లాకు అన్ని విధాల అండగా ఉంటామని లోకేష్ చెప్పారు. హైస్కూల్స్‌లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉండటంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్‌లో విద్యార్థుల చేరిక తక్కువగా ఉందని..దీనిపైనా దృష్టిపెట్టాలని సూచించారు.

పదో తరగతి పరీక్షా ఫలితాలపై స్పందిస్తూ అక్కడి విద్యార్థుల్లో కసి ఉందని, వారికి దిశానిర్దేశం చేస్తే అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. డీఈవో కే.రామకృష్ణారావు స్పందిస్తూ జిల్లాలో 3,242 మంది డ్రాపౌట్స్ ఉన్నారు. స్టూడెంట్స్ యావరేజ్ అటెండెన్స్ 79.30 శాతం ఉందని, టీచర్ల సరాసరి హాజరు 78.40 శాతంగా ఉందని వివరించారు.

### స్లిప్ టెస్ట్ అటెండెన్స్‌పై దృష్టిపెట్టాలి

ఏలూరు జిల్లాలో స్లిప్ టెస్ట్ అటెండెన్స్ తక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. టీచర్ అటెండెన్స్ పైనా దృష్టిసారించా లన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎందుకు వెనుకబడి ఉన్నారని మంత్రి ఆరా తీశారు. కొన్ని మండలాల్లో ఉత్తీర్ణతా శాతంపై దృష్టిపెట్టాలని ఆదేశిం చారు. డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ స్పందిస్తూ ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. టీ టైమ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వపాఠశాలల పనితీరు గురించి తల్లిదండ్రులకు వివరిస్తున్నట్లు చెప్పారు.

### విద్యార్థుల హాజరుపై దృష్టి కేంద్రీకరించాలి

పల్నాడు జిల్లాలో విద్యార్థుల హాజరుపై దృష్టి కేంద్రీకరించా లని అధికారులను మంత్రి ఆదేశించారు. టీచర్ అటెండెన్స్, లీప్ యాప్ డౌన్‌లోడ్స్‌పైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచిం చారు. పల్నాడుజిల్లాలో స్కూల్ అకడమిక్ స్టార్ రేటిం గ్‌లో హైస్కూల్స్ ఎక్కువగా త్రీస్టార్ రేటింగ్‌లో ఉండ టం పట్ల మంత్రి అభినందించారు. ప్రభుత్వ పాఠశాల లపై తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా కృషిచేయాల న్నారు. పల్నాడు డీఈవో పీవీజే రామారావు స్పంది స్తూ మోడల్ ప్రైమరీ స్కూల్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విద్యార్థుల డ్రాపౌట్స్‌పై దృష్టిసారించినట్లు చెప్పారు.

### కర్నూలు జిల్లాపై ప్రత్యేక దృష్టిసారిస్తాం

కర్నూలు జిల్లా ఫలితాలపై మంత్రి లోకేష్ అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక దృష్టిపె ట్టాలని అధికారులను ఆదే శించారు.యువగళం పాదయాత్ర సమయంలో కర్నూ లు జిల్లాలో భయానక పరిస్థితులు చూశా.. కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అవస రమైన అన్నిచర్యలు చేపడతామని చెప్పారు. ఇందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికా రులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం, డ్రాపౌట్స్‌పై ఎక్కువ దృష్టిపెట్టాలని అధికారులను ఆదే శించారు. గ్యారం టీడ్ ఎఫ్ఎల్ ఎన్, పదో తరగతి పరీక్షా ఫలితాలు, టీచర్, స్టూడెంట్స్ అటెండెన్స్‌లో జిల్లా వెనుకబడి ఉందని చెప్పారు.

### మన్యంజిల్లాలో విద్యార్థుల హాజరు శాతం బాగుంది

పార్వతీపురం మన్యంజిల్లాలో విద్యార్థుల హాజరు శాతం బాగుందని, ఇందుకు గల కారణాలను మంత్రి లోకేష్ ఆరా తీశారు. జిల్లాలో జీఎఫ్ఎల్ఎన్ ఇంప్రూవ్ మెంట్‌కు ఇంకా అవకాశం ఉందని, దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్యంపై కూడా జాగ్రత్త వహించాలని సూచించారు. ముస్తాబు కార్య క్రమాన్ని ప్రశంసించారు. డీఈవో పి.బ్రహ్మాజీరావు స్పందిస్తూ టెన్త్ ఫలితాల్లో జిల్లా అగ్రస్థానంలో ఉందని చెప్పారు. త్వరలో 6వేల మంది విద్యార్థులతో కోలాటం కార్యక్రమం నిర్వహణకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

### అకడమిక్ ఎక్స్‌లెన్స్‌పై దృష్టిపెట్టండి

పశ్చిమగోదావరి జిల్లాలో అకడమిక్ ఎక్స్‌లెన్స్‌పై దృష్టి కేంద్రీకరించాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్టూడెంట్-టీచర్ రేషియో బాగుందని ప్రశంసించారు. డీఈవో నారాయణ స్పందిస్తూ ప్రైమరీస్కూల్స్‌లో టీచర్ అటెం డెన్స్ తక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారిస్తామని చెప్పారు. డోర్ టూ డోర్ ప్రచారంలో లీప్ యాప్ డౌన్ లోడ్స్ పై దృషిపెడతామని తెలిపారు. తిరుపతి జిల్లాకుచెందిన ఎస్జీటీ వాణి,అనంతపురంజిల్లా డీఈవో మోహన్ కృషిని లోకేష్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి

- డ్రాపవుట్స్, ఎన్‌రోల్‌మెంట్‌పై దృష్టిపెట్టండి
- విద్యార్థుల హాజరు పెంపునకు కృషిచేయాలి
- డీఈవోలతో సమీక్షలో మంత్రి నారా లోకేష్

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పాఠశాల విద్య వాస్తవ స్థితిగతులు,మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి నారా లోకేష్ జిల్లాల వారీగా డీఈవోలు,ఏపీసీలు, రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయి సమస్యలపై లోతుగా అధ్యయనం చేస్తున్నారు. తిరుపతి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టాల్సి ఉంది. స్కూళ్ల వారీగా ఇన్ ఫ్రాను అభివృద్ధి చేసి స్టార్ రేటింగ్ మెరుగుపర్చాలని సూచించారు. తిరుపతి డీఈవో కేవీఎన్ కుమార్ స్పందిస్తూ మనబడి మన భవిష్యత్తులో 75 పాఠశాల గదులను సిద్ధం చేశామని చెప్పారు. చంద్రగిరి, శ్రీకాళహస్తి, గూడూరు ఎమ్మెల్యే లు పదోతరగతిలో అత్యుత్తమ ప్రతిభకనబర్చిన విద్యా ర్థులకు ప్రోత్సహకాలు అందించినట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షలు రాసిన 8,500 మందిలో 2 వేల మందికి 500 మార్కులకు పైగా వచ్చా యి. వచ్చే ఏడాది 4 వేల మంది 500 మార్కులు అధిగమించా లని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

### విశాఖలో డ్రాపవుట్స్‌పై దృష్టిపెట్టండి

విశాఖ జిల్లాలోని ప్రభుత్వ స్కూళ్లలో 12 శాతం విద్యార్థులు డ్రాపవుట్ ఉండటంపై మంత్రి లోకేష్ ఆందోళన వ్యక్తంచేశారు. అర్బన్‌లో అడ్మిషన్లపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. తమజిల్లాలో ఇతర ప్రాంతాల నుంచి మైగ్రేషన్ ఎక్కువగా ఉన్నందున డ్రాపవుట్స్ అధికంగా ఉన్నాయని విశాఖపట్నం డీఈవో ఎన్. ప్రేమ్‌కుమార్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ డ్రాప వుట్స్ విశాఖ జిల్లాలోనే ఉన్నాయి. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిందిగా ఆర్ జేడీ, డీఈవోలను మంత్రి లోకేష్ ఆదేశించారు.

### టీచర్ ఎన్‌రోల్‌మెంట్‌పై శ్రద్ధ పెట్టండి

కృష్ణా జిల్లా పరిధిలోని పెనమలూరు, గుడివాడ, మచిలీపట్నం ఎక్కువగా డ్రాపవుట్స్ ఉన్నాయి, ఆరు మండలాల్లో టీచర్ ఎన్‌రోల్ మెంట్ తక్కువగా ఉంది, అక్కడ ఎక్కువగా శ్రద్ధ వహించాలని మంత్రి లోకేష్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవ సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు. తల్లి దండ్రులు లీప్ యాప్ డౌన్‌లోడ్ చేసుకునే విధంగా చైతన్యపర్చాలని సూచించారు. దీనిపై కృష్ణాజిల్లా డీఈవో యూవీ సుబ్బారావు స్పందిస్తూ ఈ ఏడాది ప్రైవేటు నుంచి గవర్నమెంటుకు 8.1శాతం ట్రాన్సి షన్ జరిగింది. పదోతరగతి ఫలితాలపై ఇచ్చిన ప్రక టన ఎన్‌రోల్ మెంట్ డ్రైవ్‌కు ఉపయోగపడుతోంది. అల్పాదాయ వర్గాల వారిని చైతన్యవంతం చేస్తున్నాం. టీచర్లు డోర్ టు డోర్ కాంపెయిన్ చేస్తున్నారు. నెవర్ ఎన్‌రోల్డ్ 12,024, డ్రాపవుట్స్ 3,996 ఉన్నారు. సీఆర్‌పీలతో క్షేత్రస్థాయిలో గుర్తించి చైతన్యం చేస్తు



న్నామని తెలిపారు.

### ప్రత్యేక శిక్షణతో టెన్త్‌లో మంచి ఫలితాలు

గుంటూరుజిల్లాలో జీఎఫ్ఎల్ఎన్‌లో హెచ్చుతగ్గులు ఉన్నాయని మంత్రి లోకేష్ ప్రస్తావించారు. 78శాతం స్కూళ్లు జీరో నుంచి 2 స్టార్ రేటింగ్‌లో ఉన్నాయి, దీనిపై దృష్టిపెట్టాలని కోరారు. గుంటూరు డీఈవో సలీమ్‌బాషా మాట్లాడుతూ సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ ద్వారా మెటీరియల్ ప్రిపేర్ చేయిస్తున్నాం. టెన్త్ పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించాం. టెన్త్‌లో తమ జిల్లాలో ఈ ఏడాది 1,457మందికి 550కి పైగా మార్కులు వచ్చాయి. 10 వేల మందికి హ్యాండ్ రైటింగ్‌పై శిక్షణ ఇచ్చామని తెలిపారు.

### కడపలో జూన్ నుంచి మరో 33 స్మార్ట్ కిచెన్లు

కడప జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, మైదుకూ రులో డ్రాపవుట్స్, నెవర్ ఎన్‌రోల్డ్ ఎక్కువగా ఉన్నాయి. వాటిపై దృష్టిపెట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. కడప డీఈవో షంషు ద్దీన్ మాట్లాడుతూ ఇప్పటికే 5 స్మార్ట్ కిచెన్లు పనిచేస్తున్నాయి, జూన్ నుంచి మరో 33 స్టార్ట్ కిచెన్లు ప్రారంభిస్తాం. లీప్ యాప్ వెను కబడి ఉన్న ప్రాంతాల్లో పేరెంట్స్‌ను చైతన్యవంతం చేస్తున్నాం. టెన్త్ లో ఒక విద్యార్థినికి అత్యధికంగా 595 మార్కులు, మరో విద్యార్థి నికి 592 వచ్చాయి. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తమ పరిధిలోని 52 స్కూళ్లలో ప్రతిభ కనబర్చిన వారికి నగదు ప్రోత్సా హకాలు అందజేశారని తెలిపారు.

### అకడమిక్ రేటింగ్‌పై దృష్టిపెట్టండి

శ్రీకాకుళం జిల్లాపై లోకేష్ సమీక్షిస్తూ ఎకడమిక్ స్టార్ పర్సంటేజీపై ఫోకస్ పెట్టాల్సిందిగా సూచించా రు. వన్ క్లాస్-వన్ టీచర్ ఇచ్చాక గ్యారంటీడ్ ఎఫ్ ఎల్ఎన్ సంతృప్తికరంగా లేకపోవడాన్ని ఆరాతీశారు. శ్రీకాకుళం డీఈవో రవిబాబు మాట్లాడుతూ శ్రీకాకు ళం జిల్లా పదోతరగతిలో మంచి పనితీరు కనబర్చా మని వివరించారు. ఫలితాల్లో 14వ స్థానం నుంచి 5వ స్థానానికి మెరుగు పడ్డామని చెప్పారు.

# విలువిద్య క్రీడాకారిణికి లోకేష్ అభినందన

- ఆసియా క్రీడలకు ఎంపికపై శుభాకాంక్షలు
- ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



ఉండవల్లి(చైతన్యరథం): అంతర్జాతీయ విలువిద్య పోటీల్లో సరి కొత్త చరిత్ర సృష్టిస్తోన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన స్టార్‌క్రీడా కారిణి వెన్నం జ్యోతి సురేఖ ఈ ఉదయం ఉండవల్లి నివా సంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ప్రతి ష్టాత్మక 2026ఆసియా క్రీడలకు భారతజట్టులో ఆమె చోటుదక్కించుకున్నారు. వరుసగా నాలుగోసారి దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులతో కలిసి వెన్నం జ్యోతి సురేఖ మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ఆసియా క్రీడల్లో పోటీపడే అవకాశం దక్కించుకున్న జ్యోతి సురేఖను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినం దించి శుభాకాంక్షలు తెలిపారు. తన ప్రతిభతో విలువిద్య పోటీల్లో రాణిస్తూ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. ఆసియా క్రీడల్లో సత్తా చాటి దేశ కీర్తిప్రతిష్టలు పెంచాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.



## ధైర్యసాహసాలకు ప్రతీక ప్రకాశం
## ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి

అమరావతి(చైతన్యరథం): తెలుగువారి ధైర్యసాహసాలకు, ఆత్మగౌరవానికి ప్రతీక టంగుటూరి ప్రకాశం పంతులు అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో ఆయన సేవలను స్మరించుకున్నారు. అచంచల దేశభక్తి, నిజాయితీ, నిబద్ధతలతో ప్రజల కోసమే జీవించిన మహనీయుడు టంగుటూరి ప్రకాశం. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహోన్నత నాయకుడి సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

# నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమలపై కఠిన చర్యలు

**కాలుష్య తనిఖీల్లో బాధితులు పాల్గొనాలి - ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశం**



అమరావతి(చైతన్యరథం): దేశ ప్రగతి ఎంత ముఖ్యమో... ప్రజల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే నని స్పష్టంచేశారు. కాలుష్యనియంత్రణ మండలి ఉన్నతాధికారులతో పవన్ కళ్యాణ్ బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. గ్రీన్‌బెల్ట్ నిర్వ హణ, శబ్దకాలుష్య నియంత్రణ మార్గ దర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. కాలుష్యాన్ని నియం త్రించి ఉత్తరాంధ్రలోని గోస్తని నదిని కాపాడుదామని పిలుపు నిచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి తనిఖీల్లో బాధితులను భాగ స్వామ్యం చేయాలని సూచించారు. దేశ పురోగతికి పరిశ్రమలు ఎంత అవసరమో... ప్రజల ఆరోగ్యం, పర్యావ'ణాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని నిర్దేశిం చారు. కొన్ని పరిశ్రమలు కేవలం లాభాల కోసమే చూస్తూ నిబంధ నలను పక్కనబెట్టి జనావాసాల మధ్య కాలుష్యాన్ని వెదజల్లడం సరికాదని పేర్కొన్నారు. పరిశ్రమలు చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా గ్రీన్‌బెల్ట్ ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. శబ్దకాలుష్య నియంత్రణపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు కచ్చితం గా పాటించాలని ఆదేశించారు. మత పరమైన, సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో ఇతరుల ప్రశాంతతకు భంగం కలిగించే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండ లి కేవలం నివేదికలకే పరిమితం కాకుండా నిబంధనలు ఉల్లం ఘించే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కువైట్‌లో చిక్కుకున్న చంద్రగిరి మహిళ

- బాధితురాలిని సురక్షితంగా తీసుకురావాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- మీడియా కథనాలపై తక్షణ స్పందన



అమరావతి(చైతన్యరథం): తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ గ్రామానికి చెందిన భాగ్యవతి కువైట్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే మీడియా కథనాలపై ముఖ్యమంత్రి కార్యాల యం తక్షణం స్పందించింది. బాధిత మహిళను సురక్షితంగా భారత్‌కు తీసుకురావడానికి అత్యవసర చర్యలు చేపట్టాలని సంబం ధిత అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఉపాధి కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో కువైట్‌కు వెళ్లిన భాగ్యవతి అక్కడ గృహ సహాయకురాలిగా పనిచేస్తుండగా ఉద్యోగ వీసా కల్పించకుండా ఏజెంట్లు నిర్లక్ష్యం చేసినట్టు తెలిసింది. అంతే కాకుండా తనను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నట్టు కుటుంబసభ్యులకు, సోషల్ మీడియా ద్వారా బాధిత రాలు సెల్ఫీ వీడియో ద్వారా వివరించింది. స్వదేశానికి తిరిగి పంపించాలని కోరితే డబ్బులు చెల్లించా లని ఒత్తిడి తెస్తున్నారని ఆ వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలతో ఏపీఎన్ఆర్‌టీ వెంటనే స్పందించి కువైట్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరిపింది. బాధితురాలి భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆమెను తక్షణం స్వదేశానికి రప్పించే దిశగా ప్రయత్నిస్తోంది. అదేవిధంగా సంబంధిత ఏజెంట్ల పాత్రపై విచారణ చేపట్టాలని, అవసరమైతే న్యాయపరమైన చర్యలు తీసుకో వాలని అధికారులకు సీఎం సూచించారు. తిరుపతి జిల్లా యంత్రాంగం, చంద్రగిరి పోలీసుస్టేషన్ అధికారులు కూడా భాగ్యవతి కుటుంబసభ్యులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ భరోసా ఇచ్చారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, భాగ్యవతి సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చే వరకు అన్ని విధాల సహకారం అందిస్తామని ఆమె కుటుంబసభ్యులకు అధికారులు తెలిపారు.

# రేపు కర్నూలులో మెగా సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభం

- రూ.3000 కోట్లతో SAEL సిద్ధం
- 11 నెలల్లోనే పూర్తి చేసుకుని రికార్డ్
- ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ కింద తొలి ప్రాజెక్ట్
- కూటమి ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మక విజయం
- భారీస్థాయిలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి శ్రీకారం
- ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేష్ హర్షం



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా ఏపీ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024' కింద తొలి భారీ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తిఅయింది. రాయలసీమలో SAEL (సస్టైనబుల్ ఎఫర్డబుల్ ఎనర్జీ ఫర్ లైఫ్) సంస్థ ఏర్పాటు చేసిన 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. రికార్డు స్థాయిలో కేవలం 11 నెలల్లోనే నిర్మాణం పూర్తి చేసుకుని.. ఈ నెల 22న ప్రారంభం కానుంది. కాగా, ఈ ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మక విజయంగా నిలిచింది. ఈ ప్రాజెక్టుపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రూ.3వేల కోట్ల పెట్టుబడితో నిర్మించి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు రాష్ట్రంలో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, ప్రభుత్వ వేగవంతమైన నిర్ణయ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ స్వచ్ఛ ఇంధన రాజధానిగా నిలబె ట్టడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మరోవైపు SAEL నిర్మాణం పూర్తికావడంపై మంత్రి లోకేష్ స్పందించారు. రూ.3 వేల కోట్ల పెట్టుబడి, 600 మెగావాట్ల సామర్థ్యంతో రికార్డు స్థాయిలో ప్రాజెక్టు నిర్మించినట్లు మంత్రి తెలిపారు. కేవలం 11 నెలల్లో పూర్తి చేసినట్లు చెప్పుకొచ్చారు. SAEL భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టు మే 22న రాయలసీమలో ప్రారంభం కానుందన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మేము కేవలం ప్రాజెక్టులకు శంకుస్థాపనలు మాత్రమే చేయం, రికార్డులనూ బద్దలు కొడతాం' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కాగా, రాయలసీమలో ఎస్ఏఈఎల్ ఏర్పాటు చేసిన ఈ మెగా సోలార్ ప్రాజెక్టుతో భారీ స్థాయిలో గ్రీన్ పవర్ ఉత్పత్తి జరగనుంది. దీంతో స్థానిక యువ తకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారు.



# చల్లనైన తాటిముంజలు ఇంతకు మించి ఏముంటుంది!

కుప్పం(చైతన్యరథం): ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సంద ర్భంగా కుప్పంలో గంగమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన అనం తరం తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు తంజమ్మ కొట్టాలు దగ్గర ఆగారు. కల్లుగీత కార్మికులు తాటి ముంజలు తీస్తుండగా కాన్వాయ్‌ను నిలిపి స్వయంగా వారి దగ్గర కు వెళ్లారు. తాటి ముంజలు రుచి చూశారు. కల్లుగీత కార్మికులతో కాసేపు ఆత్మీయంగా సంభాషించారు. వారి కుటుంబ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. "కల్తీ లేదు... కార్బైడ్ లేదు.. పురుగుమందుల గోల లేదు..మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటిముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది. మన గ్రామీణ ఆహార ఉత్పత్తులను మిం చింది ఏముంటుంది" అని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.







# మహానాడుకు 19 తీర్మానాలు

- రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తుకు కార్యాచరణ
- పొలిట్‌బ్యూరో ఆమోదంతో ప్రవేశపెడతాం
- మోదీ పొదుపు పిలుపుతోనే వేదిక మార్పు
- లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత
- మొదటిది కావడంతో అందిరిలోనూ ఆసక్తి
- క్లస్టర్లలో శ్రేణులు వీక్షించేలా భారీ ఏర్పాట్లు
- టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మంగళగిరి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'మహానాడు' ఈనెల 27, 28 తేదీల్లో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా 'హైబ్రిడ్' (వర్చువల్/ఫిజికల్) పద్ధతిలో జరగబోతోందని టీడీపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రకటించారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు 37 మహానాడులు విజయవంతంగా జరిగాయని ఆయన గుర్తుచేశారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మొదట ఈ మహానాడును నెల్లూరులో భారీఎత్తున నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేశాం. నెల్లూరులో జరిగుంటే దాదాపు 7 వేల బస్సులు, వేలాది కార్లు, ట్రక్కులు వచ్చేవి. అయితే అంతర్జాతీయ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో పొదుపు పాటించాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ఆయన పిలుపును గౌరవిస్తూ దేశంలో ఇంధన (పెట్రోల్, డీజిల్) కొరతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాన్ని ఏపీలోనూ అమలు చేయా లని ముఖ్యమంత్రి చంద్రబాబు భావించారు. అందుకే నెల్లూరు కాకుండా మంగళగిరి కేంద్ర కార్యాలయంలో 'హైబ్రిడ్ మహానాడు' నిర్వహించాలని నిర్ణయించారు. ప్రస్తుత పరిస్థితు ల్లో వర్చువల్ హైబ్రిడ్ విధానమే సరైనదని అభిప్రాయపడ్డారు. మంత్రి లోకేష్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత జరుగుతున్న మొదటి మహానాడు ఇదే కావడంతో అందరిలోనూ భారీ ఆసక్తి నెలకొంది. ఈ కార్యక్రమం మొత్తం ఆయన నేతృ త్వంలోనే అట్టహాసంగా జరగబోతోంది. మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ఈనెల 27, 28 తేదీలలో జరిగే ఈ ప్రధాన వేడుకలో ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

## మహానాడును వీక్షించేలా ఘనంగా ఏర్పాట్లు

కొవిడ్ సమయంలోనూ ఇదేవిధంగా రెండు మహానాడులను విజయవంతంగా నిర్వహించాం. ఇప్పుడు కూడా అదే తరహాలో ఫీల్డ్ లెవెల్‌లో అన్ని క్లస్టర్లలో స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నాం. మండ లానికి రెండు క్లస్టర్లు, పెద్ద మండలాల్లో మూడు క్లస్టర్ల చొప్పున విభజించాం. ప్రతి క్లస్టర్‌లో పార్టీ ప్రెసిడెంట్లు, క్లస్టర్, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు కలిపి దాదాపు 300 మంది ఒకేచోట కూర్చుని మంగళగిరి లైవ్ కార్య క్రమాలను వీక్షిస్తారు. ఉదాహరణకు సర్వేపల్లి నియోజకవర్గంలో 12 క్లస్టర్లు ఉన్నాయి. అక్కడ దాదాపు 4 వేల మందికి రెండు రోజుల పాటు అక్కడే భోజన వసతులు కల్పిస్తూ సాయంత్రం వరకు మహానాడును వీక్షించేలా ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నాం. దీనివల్ల ఫీల్డ్ లెవెల్ కార్యకర్తలకు




స్పష్టమైన సందేశం వెళుతుందని తెలిపారు.

## రెండేళ్ల కూటమి పాలనలో ఎన్నో మార్పులు

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలో అనేక సానుకూల మార్పులు వచ్చాయి. గత వైసీపీ హయాంలో ప్రజా స్వామ్యాన్ని కాలరాచి అరాచకాలు, దుర్మార్గాలు, దోపిడీలకు పాల్పడ్డారు. కూటమి పాలనలో వాటికి అడ్డుకట్ట పడింది. ప్రజ లు స్వేచ్ఛగా బతుకుతున్నారు. చట్టాలకు అనుగుణంగా నడుచు కుంటున్నారు. పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, లోకేష్ నిరంతర ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అండ తోడవ్వడంతో రాష్ట్ర అభివృద్ధికి సరికొత్త బాటలు పడ్డాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండేళ్లలోనే లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అనేక పరిశ్రమలు స్థాపించబడటంతో యువతకు మెండుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. రాష్ట్రంలో ఇదొక కొత్త ట్రెండ్. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ఏ పార్టీ అయినా రాష్ట్ర బాగు గురించే ఆలోచించాలి. కానీ, వైసీపీ మాత్రం విధ్వంసానికి మారుపేరుగా నిలిచింది. రాష్ట్రానికి పెట్టు బడులు పెట్టడానికి వచ్చే పారిశ్రామికవేత్తలకు.. "ఇక్కడ పెట్టు బడులు పెట్టొద్దు" అంటూ దొంగ మెసేజ్‌లు పంపి ఆటంకాలు సృష్టిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నాం కదా అని రాష్ట్రం నాశన మవ్వాలని కోరుకునే ఏకైక పార్టీ ఒక్క వైసీపీ మాత్రమే. ఇలాంటి దుర్మార్గపు రాజకీయాలను తామెక్కడా చూడలేదని మండిప డ్డారు.

## మహానాడు తీర్మానాలు ఫైనల్

రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు కార్యాచరణపై ఈ మహానాడులో మొత్తం 19 తీర్మానాలను ప్రవేశపెట్టబోతున్నామని సోమిరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి 13 తీర్మానాలు, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి 4 తీర్మానాలు, అండమాన్ అలయన్స్‌కు సంబంధించి ఒక తీర్మానం, రాజకీయ తీర్మానా లకు సంబంధించి ఒకటి ప్రవేశపెట్టనున్నాం. ఈ తీర్మానాలపై తీర్మానాల కమిటీ సభ్యులు రెండురోజుల పాటు పార్టీ కేంద్ర కార్యాలయంలో క్షుణ్ణంగా చర్చించి ఫైనల్ చేశారు. పొలిట్ బ్యూరో సభ్యుల ఆమోదం అనంతరం ఈనెల 27, 28 తేదీలలో వీటిని మహానాడు వేదికగా అధికారికంగా ప్రవేశపెట్టడం జరు గుతుందని స్పష్టం చేశారు.





# కుప్పంలో గంగమ్మ తల్లికి సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు

**పాల్గొన్న సతీమణి భువనమ్మ**

**ఘనస్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు**

కుప్పం(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు బుధవారం కుప్పం ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా ఆలయాన్ని దర్శించుకున్నారు. పూర్ణకుంభంతో అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం సంప్రదాయ పద్ధతుల్లో ప్రసన్న తిరుపతి గంగమ్మకు పట్టువస్త్రాలు, తిరుమల వేంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని సమర్పించారు.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుప్పానికి వచ్చిన సీఎం చంద్రబాబును కలిసేందుకు భారీ ఎత్తున ప్రజాప్రతినిధులు, అధికారులు తరలివచ్చారు. కుప్పంలో ఘనస్వాగతం పలికారు.











# గాజువాకలో ఐటీ అభివృద్ధికి ప్రత్యేక ఫోకస్

- యారాడ, ఆగనంపూడి సమీపంలో భూములు
- పరిశ్రమలకు వినియోగిస్తే యువతకు ఉద్యోగాలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సమీక్ష
- స్టీల్ ప్లాంట్, జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ,
- గంగవరం పోర్టు సమస్యలపై దిశానిర్దేశం



విశాఖపట్నం (చైతన్యరథం): గాజువాక నియోజకవర్గాన్ని భవిష్యత్తులో ఐటీ, పారిశ్రామిక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీని వాసరావు ప్రత్యేక దృష్టి సారించారు. విశాఖపట్నం కలెక్టర్ కార్యా లయంలో జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. పలు కీలక సమస్యలు, అభివృద్ధి అంశాలపై సవివరంగా చర్చించారు. గాజువాకలో ఐటీ రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి భారీ ఐటీ పెట్టుబడులు తీసుకురావడంలో కృషి చేస్తున్న నేపథ్యంలో గాజువాకలో కూడా ఐటీ రంగాన్ని విస్త రించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. యారాడ కొండపై ఉన్న సుమా రు 400 ఎకరాల ప్రభుత్వ భూమి, ఆగనంపూడి వద్ద రెఫ్రాక్టరీస్‌కు సంబంధించిన 175 ఎకరాల భూమి ఐటీ రంగ అభివృద్ధికి అనువైన ప్రదేశాలుగా ఉన్నాయని సమావేశంలో ప్రతిపాదించా రు. ఈ భూములను ఐటీ, నాలెడ్జ్ టెక్నాలజీ ఆధారిత పరిశ్రమ లకు వినియోగిస్తే స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మొత్తం సుమారు 600 ఎకరాల భూమిని ఐటీ అభివృద్ధికి అనువుగా పరిశీలించాలని అధికారులను కోరారు.

### ఉక్కు నిర్వాసితుల సమస్యలపై సుదీర్ఘ సమీక్ష

విశాఖ ఉక్కు కర్మాగారానికి సంబంధించిన సమస్యలపై సమీక్ష నిర్వహించారు. స్టీల్ ప్లాంట్-సనివాడ మధ్య బౌండరీ వాల్ వివా దానికి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు ఇళ్ల పంపిణీ, డౌట్‌ఫుల్ ఆర్-కార్డ్స్ సమస్యల పరిష్కారంపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. గతంలో ఎంతమందికి పట్టాలు ఇచ్చారు, ఎంతమందికి ఇళ్ల స్థలాలు కేటాయించారు, ప్రస్తుతం ఎంత భూమి ఆక్రమణలకు గురైంది, ఇంకా ఎంతమంది స్థలాల కోసం వేచి ఉన్నారు వంటి అంశాలపై పూర్తి స్థాయి రికార్డు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఉక్కు భూసేకరణ ఎంప్లా యిమెంట్ కార్యాలయంలో ఇంకా ఎంతమంది ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారో పూర్తి వివరాలు తక్షణమే సమర్పించాలని కోరారు. విశాఖ విమల విద్యాలయానికి సంబంధించిన పెండింగ్ అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు.

### గంగవరం పోర్టు నిర్వాసితుల సమస్యలపై చర్చ

గంగవరం పోర్టు పరిధిలోని నిర్వాసితుల సమస్యలపై కూడా విస్తృత చర్చ జరిగింది. గంగవరం పోర్టుకు సంబంధించిన జెట్టీ నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుందో, ఫీజిబిలిటీ రిపోర్ట్ ఏ దశలో ఉందో అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్వాసితులకు ఉపాధి ప్యాకేజీ కింద సుమారు 400 మందికి డబ్బులు చెల్లించినట్లు చెబుతున్న నేపథ్యంలో ఆ వివరాలపై పూర్తి నివేదిక సమర్పించాలని కోరారు. అలాగే గంగవరం నిర్వాసితుల జీవనభృతి, పరిహారం అంశాలను పెండింగ్‌లో ఉంచకుండా త్వరి తగతిన పూర్తి చేయాలని సూచించారు.

### వీఎంఆర్‌డీఏ పరిధిలో ఏపీఐఐసీ అంశాలపై చర్చ

వీఎంఆర్‌డీఏ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ఫార్మా కాలనీకి సంబంధించిన ఏపీఐఐసీ అంశాలపై కూడా సమా వేశంలో చర్చించారు. ఫార్మాసిటీ నిర్వాసిత కాలనీలలో ఇంకా సుమారు 300 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సి ఉందని నిర్వాసి తులు చెబుతున్నారని, రెండు దశాబ్దాలుగా వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. వీరిలో కొద్దిమంది నకిలీ లబ్ధిదారులు ఉంటే వారిని తొలగించి అసలైన నిర్వాసితులకు తక్షణమే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. అవసరమైతే అదనపు భూమి అవసరంపై ప్రభుత్వం స్థాయిలో చర్చించి కేటాయింపులు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశు ద్ధ్యం వంటి మౌలిక సమస్యలతో పాటు అర్బన్ ప్రాంతాల్లో ముంపునకు గురికాకుండా ఉన్న గెడ్డలు, పిల్ల కాల్వలను రెగ్యు లరైజ్ చేసే అంశాన్ని పరిశీలించాలని పల్లా సూచించారు. మూడు దశాబ్దాల క్రితమే గెడ్డలు, వాగుల్లో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న సుమారు 6వేల కుటుంబాల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. గాజువాకలో ఇళ్లు నిర్మించుకుంటున్న పేద వర్గాలపై కొంతమంది మీడియా ముసుగులో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని, జీవీఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లైబ్రరీలకు కేటాయించిన భూములు కోర్టు పరిధిలో ఉన్నాయని అధికారులు చెబుతున్న నేపథ్యంలో ఆ అంశాలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల పూర్తి వివరాలు అందించాలని కోరారు.

# నేటి నుంచి హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్

- ఏడాది పాటు నిర్విరామంగా కార్యక్రమం
- పర్యాటకంలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలి
- హాలిడే టూరిజంకు అధిక ప్రాధాన్యం
- మంత్రి కందుల దుర్గేష్ పిలుపు



అమరావతి (చైతన్యరథం): సొంత లాభం కొంత మానుకుని పొరుగువాడికి తోడుపడవోయ్ అన్న చందాన రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి స్టేక్ హోల్డర్స్ అందరూ సహకరించాలని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. ఏపీ సచివాలయంలోని రెండవ బ్లాక్‌లోని సమావేశ మందిరంలో టూరిజం అభివృద్ధిపై వర్చువల్ సమావేశం నిర్వహించారు. ముందుగా హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ పోస్టర్‌ను పర్యాటక శాఖాధికారులతో కలిసి లాంచ నంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యుద్ధ వాతావరణ నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ పిలుపులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశంలో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టించడానికి పర్యాటక శాఖ పలు కార్యక్ర మాలు నిర్వహిస్తుందని తెలిపారు. డెస్టింగ్ వెడ్డింగ్‌లను మన రాష్ట్రంలోనే నిర్వహించుకోవాలని సూచించారు. దీంతో విదేశీ మారక నిల్వలను కాపాడుకోవచ్చన్నారు. మన రాష్ట్రంలో గండి కోట, అరకు వ్యాలీ, వైజాగ్, కోనసీమ ఇలా ఎన్నో ప్రకృతి అందా లతో అలరారే ప్రాంతాలు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రజలను చైతన్యవంతం చేసి పర్యాటక రంగానికి ఊతమిచ్చేందుకు హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమాన్ని ఏడాది పాటు నిర్వహించను న్నామని వివరించారు. దీంతో ఆయా ప్రాంతాలు పర్యాటకంగా అభివృద్ధి చెందటంతో పాటు స్థానిక యువతకు ఉపాధి, హోటళ్లు, స్టే హోమ్‌లు, రవాణా రంగాల వారికి అధిక ఆదాయం లభి స్తుందని వివరించారు. పర్యాటకులకు అద్భుతమైన జ్ఞాపకంగా మిగిల్చే విధంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దుతా మని తెలిపారు. ఎయిర్ పోర్ట్ టూ ఎయిర్ పోర్ట్ ప్యాకేజీలు కూడా పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పర్యాటకంగా ఏపీ నిలస్తుందనటా నికి నిదర్శనమే ఈ ఏడాది టూరిజం ప్రమోషన్ సిటీగా అవార్డు. వచ్చే నెల 4న ఈ అవార్డు అందుకోనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఇన్‌చార్జి ఎండీ పద్మావతి, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, ఈడీ శేషగిరి రావు, స్టేక్ హోల్డర్స్ పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతం

- ఏస్ అగ్రి బిజినెస్ సంస్థతో ఒప్పందం
- అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్
- మంత్రి టీజీ భరత్ సమక్షంలో ఎంవోయూ



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థ రాష్ట్రంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతం, మార్కెటింగ్ నెటవర్క్‌పై న్యూఢిల్లీలోని నోయిడాకు చెందిన ఏస్ అగ్రి బిజినెస్ ప్రైవేట్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి భరత్ గుప్తా సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. దీనిద్వారా రాష్ట్రం లోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలను సంఘటితం చేసి వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయం, ఆహార శుద్ధి యూనిట్స్ ఏర్పాటు, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పతులను ప్రోత్సహించడం, రైతులకు శిక్షణ కార్యక్రమాలు కల్పించడం జరుగుతుందని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఈ సంస్థ అధిక విలువ ఆధారిత పంటలు అయిన కోకో, కాఫీ, కొబ్బరి, మిరప (ఎండు) పసుపు, మిరియాలు మొదలగు వాటిపై రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా ప్రత్యేకమైన మార్కెటింగ్ నెట్ వర్క్ కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ (ఫుడ్ ప్రాసెసింగ్) చిరంజీవ్ చౌదరి, ఇండస్ట్రీ స్, కామర్స్ శాఖ సెక్రటరీ యువరాజ్, ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శేఖర్‌బాబు గెడ్డం, ఏపీఐఐసీ ఎండీ దినేష్ కుమార్, ఏస్ అగ్రి బిజినెస్ ప్రైవేట్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ త్రివేణి సతి పాల్గొన్నారు.

# రిలయన్స్ డేటా సెంటర్‌కు భారీ ప్రోత్సాహకాలు

***853.97 ఎకరాలు కేటాయిస్తూ ఉత్తర్వులు - మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు***



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో రిలయన్స్ ఇండ స్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) భారీ పెట్టుబడికి కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు విజయనగరం జిల్లా పోలిపల్లి, భోగాపురం పరిధిలో 853.97 ఎకరాల భూమి కేటాయిస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది. రిలయన్స్ ఏఐ డేటా సెంటర్‌కు భారీగా ప్రోత్సాహకాలు ప్రకటించిన ఏపీ ప్రభుత్వం.. వాటికి సంబంధించి తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. విజయనగరం జిల్లాలో గిగా-స్కేల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆర్ఐఎల్ ముందుకొచ్చింది. రూ.1,08,010 కోట్ల భారీ అంచనా వ్యయంతో ఏఐ డేటా సెంట ర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుకు ఆర్ఐఎల్ ప్రతిపాదనలు చేసింది. దీనికి అనుమతులు ఇచ్చిన ఏపీ ప్రభుత్వం డేటా సెంటర్ కోసం 853.97 ఎకరాల భూమిని కేటాయించింది. తాజా ఉత్తర్వు ల ప్రకారం ప్రాజెక్టు కోసం సేకరించే భూమి విలువపై రిలయన్స్ సంస్థకు 25 శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తోంది. అలాగే కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ (సీఎల్ఎస్) ఏర్పాటుకు మరో ఎకరం భూమిని ప్రత్యేకంగా కేటాయించింది. డేటా సెంటర్ కోసం విద్యుత్ గ్రిడ్ మౌలిక సదుపాయాలు, 20 ఏళ్ల పాటు నీటి సరఫరా గ్యారెంటీని ప్రభుత్వం కల్పించనుంది. ప్రాజెక్టుకు 100 శాతం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపులు.. మెషినరీపై 6 శాతం క్యాపిట ల్ సబ్సిడీ ఇవ్వనుంది. 10 ఏళ్ల పాటు నిర్మాణ రంగం, లీజింగ్ ఖర్చులపైనా 100 శాతం నెట్ ఎస్‌జీఎస్‌టీ రీయింబర్స్‌మెంట్ చేయనుంది. యూనిట్ విద్యుత్‌పై రూ.1 చొప్పున 15 ఏళ్ల పాటు రాయితీ.. నీటి పన్నుపై 10 ఏళ్ల పాటు 15 శాతం సబ్సిడీ ఇవ్వ నుంది. రూ.5 వేల కోట్ల పరిమితితో 20 ఏళ్ల పాటు ట్రాన్స్ మిషన్ /వీలింగ్ ఛార్జీల నుంచి 100 శాతం మినహాయింపు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రూల్స్ ప్రకారం ప్రాజెక్టుకు సింగిల్ విండో క్లియరెన్స్ సదుపాయం కల్పి స్తోంది. రూ.5 వేల కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి ఉన్నందున దీనిని 'మెగా ప్రాజెక్ట్'గా పరిగణించి టైలర్ మేడ్ ప్రోత్సాహకాలను ఏపీ ప్రభుత్వం ప్రకటించింది.

# రాష్ట్రంలో ఎరువుల అక్రమాలపై ఉక్కుపాదం

- **వ్యవసాయేతర వినియోగం, బ్లాక్ మార్కెట్‌పై చర్యలు**
- **పక్కదారి పట్టిస్తే లైసెన్సుల రద్దు.. క్రిమినల్ కేసులు**
- **వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంపైనా విచారణ**
- **ప్రత్యేక తనిఖీలు, విజిలెన్స్ నిఘా పెంపుకు ఆదేశాలు**
- **జిల్లాల వారీగా ఎరువుల స్టాక్‌లపై రోజువారీ మానిటరింగ్**
- **వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులను అక్రమంగా పక్కదారి పట్టించడం, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించడం, బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వలు, ఇతర ప్రాంతాలకు తరలింపు వంటి వ్యవహారాలపై రాష్ట్ర ప్రభు త్వం ఉక్కుపాదం మోపుతోంది. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే ఎలాంటి చర్యలనైనా ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తుందని రాష్ట్ర



వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులకు సరైన సమయంలో నాణ్యమైన ఎరువులు అంద కుండా కొరత సృష్టించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోమని ఘాటుగా హెచ్చరించారు. ఎరువులను అక్రమంగా నిల్వ చేయడం, ఇతర రాష్ట్రాలకు తరలించడం, పరిశ్రమలకు మళ్లిం చడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడే డీలర్లు, మధ్యవర్తులు, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎరు వుల డీలర్లు, గోదాములు, రవాణా కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమిషనర్ మంజీర్ జిలానీకి మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్, అనధికార విక్రయాలు, పరిశ్రమలకు, ఇతర అవసరాలకు ఎరు వుల మళ్లింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. 2026-27 సంవత్సరంలో మే 4 నుంచి ఇప్పటివరకు వ్యవసాయ శాఖ అమలు విభాగం చేపట్టిన కఠిన చర్యలను వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఎరువుల డీలర్లకు 182 షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 80 ఎరువుల లైసెన్సులను సస్పెండ్ చేశారు. ఒక ఎరువుల లైసెన్సును రద్దు చేశారు, సెక్షన్ 6ఏ కింద ఒక కేసు నమోదు చేశారు, రూ.707 లక్షల విలువైన 3372 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశారు. రూ.5 లక్షల విలువైన 2 మెట్రిక్ టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

**క్రిమినల్ చర్యలకు ఆదేశం**

ఎరువులను అక్రమంగా నిల్వ చేయడం, రైతులకు అందకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను పక్కదారి పట్టించిన ట్లు రుజువైతే సంబంధిత డీలర్ల లైసెన్సులు వెంటనే రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించిన ట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ వ్యవహారాల్లో నిర్లక్ష్యంగా వ్యవ హరించే వ్యవసాయ శాఖ అధికారులపైనా విచారణ జరిపి బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఒకే జిల్లాలో సంబంధిత అధికారుల పరిధిలో ఎరువుల అమ్మకాల్లో పునరావృ తంగా అవకతవకలు, నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూస్తే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే సంబంధిత అధికారులను తక్షణ మే సస్పెండ్ చేసే అధికారాన్ని జిల్లా జాయింట్ డైరెక్టర్లకు (జేడీలు) అప్పగించినట్లు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగ ణిస్తుందని పేర్కొన్నారు. రైతులకు సరైన సమయంలో సరిపడా పరిమాణంలో నాణ్యమైన ఎరువులు అందేలా జిల్లా వారీగా స్టాక్‌ల పై రోజువారీ మానిటరింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అక్రమ రవాణా, బ్లాక్ మార్కెట్ నియంత్రణ కోసం విజిలెన్స్ విభాగం, ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల నిఘాను మరింత పెంచుతున్నట్లు తెలిపారు. రైతులను మోసం చేసే వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని, రైతుల ప్రయోజనాల రక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.

# ఎండల తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

**- తగిన జాగ్రత్తలతో వడదెబ్బకు దూరం**

**- సచివాలయంలో మంత్రి సత్యకుమార్ సమీక్ష**

అమరావతి (చైతన్యరథం): ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం పిలుపునిచ్చింది. ప్రభుత్వం జారీ చేసే హెచ్చరికలు, వైద్యుల సూచనలు అనుసరించి జాగ్రత్తలు పాటించాలని వైద్య, ఆరోగ్య శాఖ సూచించింది. వడదెబ్బ(హీట్ స్ట్రోక్)గా పిలిచే ఈ విపత్తు నుంచి తప్పించుకోవడానికి తగిన జాగ్రత్తలు అవసరమని వైద్య ఆరోగ్య శాఖ పేర్కొంది. అధిక ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నప్పుడు డీహైడ్రేషన్, వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త పడాలని తెలిపింది. వేసవిలో వడదెబ్బ ముప్పు అధికం. శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య వడగాలులు, ఎండ తీవ్రత విపరీతంగా ఉంటుంది. ఈ సమయంలో బయట తిరగకుండా ఉంటే మంచిది. వీలైనంత వరకు ప్రయాణాలు తగ్గించుకోవడం మంచిది. తరచుగా నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు తీసుకోవాలి. కనీసం రోజుకు మూడు నుంచి నాలుగు లీటర్ల వరకు నీరు తాగితే మంచిది. చిన్నారులు, వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ తెలిపిశీది. దీర్ఘకాలిక రోగులు సాధ్యమైనంత వరకు ఇళ్ల వద్ద ఉంటే మంచిదని వెల్లడించింది. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో వైద్య ఆరోగ్య శాఖ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎండల తీవ్రత-సన్నద్ధతపై మంత్రి సత్యకుమార్ సమీక్షించారు. అన్ని



స్థాయిల్లోని వైద్య సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. వడదెబ్బ పీడితులకు వైద్య సేవలు అందించేందుకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల దగ్గర నుంచి బోధనాసుపత్రుల వరకు సన్నద్ధంగా ఉండాలని స్పష్టంచేశారు. ముఖ్యంగా దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారు, వయో వృద్ధులు, గర్భిణిలు, చిన్నా రుల విషయంలో తగిన జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశశీలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునంధన్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి పాల్గొన్నారు.

**325 అనుమానిత వడదెబ్బ కేసులు**

రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1 నుంచి మే 19 వరకు 325 అనుమానిత వడదెబ్బ కేసులు నమోదైనట్లు అధికారులు చెప్పా రు. ముఖ్యంగా ఈ నెల 1 నుంచి మంగళవారం వరకు 96 కేసులు నమోదైనట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1,44,29,076 ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అత్యవసర సందర్భాల్లో 108 అంబులెన్సులు వాడేందు కు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని తెలిపారు.

**'అవేర్' ఆధారంగా జిల్లా అధికారుల అప్రమత్తం**

అవేర్ (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైజరీ ఫర్ రెసిలియెంట్ ఎకోసిస్టం) ద్వారా రానున్న నాలుగైదు రోజుల వేసవి తీవ్రత గురించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పంపుతున్నారు. అవేర్ ఆధారంగా రాష్ట్రంలోని జిల్లాలు, మండలాల వారీగా వేసవి తీవ్రత ఎలా ఉండబోతుందో తెలుస్తుంది. ఈ సమాచారాన్ని యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్ కాస్ట్ నుంచి తీసు కుంటున్నారు. 27 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 32 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదు జరిగితే దానిని హెచ్చరిక (కాషన్)గా గుర్తిస్తున్నారు. 33 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 41 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదైతే దానిని అపాయం (డేంజర్), 42 నుంచి 54 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదైతే దానిని మరింత ఆపాయం(వెరీ డేంజర్)గా అవేర్ డిజిటల్ ప్లాట్‌ఫాంలో గుర్తిస్తారు.

# ఇళ్ల ముంగిటకే హస్త కళారూపాలు

- **లేపాక్షి షోరూమ్‌లకు నూతన హంగులు**
- **ఢిల్లీ, కాకినాడలో ఉన్న వాటికి మరమ్మతులు**
- **రాజమండ్రి ఎయిర్‌పోర్టులో కొత్తగా ఏర్పాటు**
- **హస్త కళాకారులకు 365 రోజుల ఉపాధే లక్ష్యం**
- **ఏపీహెచ్డీసీ అధికారులతో సమీక్షలో మంత్రి సవిత**

తాడేపల్లి/అమరావతి(చైతన్యరథం): లేపాక్షి షోరూమ్‌లను అభివృద్ధి చేయడంతో పాటు ఈ కామర్స్, సోషల్ మీడియా వేదికగా కళారూపాలను నేరుగా వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ చేయనున్నామని చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హస్త కళాకారులకు 365 రోజుల పాటు ఉపాధి కల్పనే కూటమి లక్ష్యమని స్పష్టం చేశారు. లేపాక్షి షోరూమ్‌లు, హస్తకళా రూపాల విక్రయాలపై తాడేపల్లి క్యాంపు కార్యాల యంలో ఆంధ్రప్రదేశ్ హస్తక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీహెచ్డీసీ) అధికారులతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎండీ విశ్వ,



ఇతర అధికా రు లు పాల్గొని రాష్ట్రంలో నూతన లేపాక్షి షోరూమ్‌ల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న షోరూమ్‌లను వినియోగదారులకు ఆకట్టు కునేలా అభివృద్ధి చేసే అంశాలపై మంత్రి సవితకు వివరించా రు. మరమ్మతులు పూర్తిచేసుకున్న ఢిల్లీ, కాకినాడ లేపాక్షి షోరూ మ్‌లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ మరమ్మతులు పూర్తి చేసుకున్న లేపాక్షి షోరూమ్‌లను త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. రాజమండ్రి ఎయిర్‌పోర్టులో నూతన లేపాక్షి షోరూమ్ ఏర్పాటుకు కేంద్ర విమానయాన శాఖ అంగీకారం తెలిపిందని, త్వరగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. అన్ని లేపాక్షి షోరూమ్‌లను నూతన హంగులతో విని యోగదారులకు ఆకట్టుకునేలా అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కామర్స్ ద్వారా హస్త కళారూపాల అమ్మకాలను పెంచేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికను హస్త కళారూపాల విక్రయాలకు అవకాశంగా వాడుకోవాలన్నా రు. నేరుగా వినియోగదారుల ఇళ్లకే కళారూపాలను డోర్ డెలివరీ చేసేలా ఈ కామర్స్ వేదికలను వినియోగించుకోవాలని వివరించారు. ఇప్పటికే ఆప్కో షోరూమ్‌ల ద్వారా చేనేత వస్త్రా లను డోర్ డెలివరీ చేస్తున్నాం. రాష్ట్రంలో ఉన్న హస్త కళాకారు లకు ఏడాది పాటు ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా హస్త కళారూపాల అమ్మకాలు పెంచేలా అధికారులు ప్రణాళికలు అమలుచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు పాల్గొ న్నారు.




# ఢిల్లీలో స్వచ్ఛ భారత్ జాతీయ సదస్సు

## పాల్గొన్న పురపాలక మంత్రి నారాయణ

న్యూఢిల్లీ (చైతన్యరథం): స్వచ్ఛభారత్ 2.0 కార్యక్రమాల అమలు తీరుపై జాతీయస్థాయిలో జరుగుతున్న సదస్సుకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ హాజర య్యారు. ఏపీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు అమలుచేస్తున్న విధానాలను, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు చేపట్టిన చర్యలను , రాష్ట్రాన్ని డంపింగ్ యార్డ్ రహితంగా మార్చేలా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు నెలకొల్పుతున్న వైనాన్ని మంత్రి నారాయణ, అధికారులు వివరించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతినెలా మూడో శనివారం నవ్యాంధ్రలో నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై సదస్సులో వివరించారు. సదస్సుకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఏపీ మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్‌కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్‌కుమార్‌రెడ్డి, పలు రాష్ట్రాల మున్సిపల్ శాఖ మంత్రులు, అధికారులు హాజరయ్యారు.




# త్వరలోనే మెస్ చార్జీలు పెంచుతాం

**- ఎస్సీల సాధికారతతే చంద్రబాబు లక్ష్యం**

**- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



ఒంగోలు(చైతన్యరథం): ఎస్సీలు సాధికారత సాధించి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం ఒంగోలు దామచర్ల సక్కుబాయమ్మ మహిళా కాలేజీలో పోస్ట్ మెట్రిక్ కాలేజ్ హాస్టల్ అదనపు భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. దామచర్ల సక్కుబాయమ్మ కాలేజిలో రూ.5 కోట్లతో పోస్ట్ మెట్రిక్ కాలేజ్ హాస్టల్ అదనపు భవనాలు నిర్మిస్తున్నాం. పీఎం అజయ్ కింద రూ.86 కోట్లతో రాష్ట్రంలో 25 నూతన హాస్టళ్లు నిర్మిస్తు న్నాం. సాస్కి నిధులు రూ.200 కోట్లతో రాష్ట్రంలోని హాస్టళ్లకు మరమ్మతులు, అదనపు భవనాలు నిర్మిస్తున్నాం. రూ.143 కోట్లతో 700 హాస్టళ్లలో మర మ్మతులు చేశాం. రూ.58 కోట్లతో అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల్లో అదనపు మరుగుదొడ్లు నిర్మించాం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, కనిగిరి, గిద్దలూరులో నూతన హాస్టళ్లు నిర్మిస్తాం. ఒంగోలులో దివ్యాంగ విద్యార్థుల కోసం రూ.3 కోట్లతో ప్రత్యేకంగా హాస్టల్ నిర్మిస్తున్నాం. త్వరలోనే మెస్ చార్జీలు పెంచుతాం. తిరుపతి, విజయవాడ, విశాఖ స్టడీ సర్కిళ్లలో 450 మందికి ఉచితంగా సివిల్స్ కోచింగ్ ఇస్తున్నాం. వీటితో పాటు ఒంగోలు, అమలాపురంలో నూతనంగా స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తాం. 250 మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇచ్చి జర్మనీలో ఉద్యోగావకాశాల కల్పనకు చర్యలు చేపట్టాం. ఐఐటి, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లను 3 నుంచి 10కి పెంచాం. మరో 17 పెంచి 25 జిల్లాలకు 25 ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. ఎస్సీ కార్పొరేషన్, డీఆర్‌డీఏ సహకారంతో సబ్సిడీతో 20 వేల మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తాం. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ నిధులు రూ.60 కోట్లు విడుదల చేశాం. విదేశీ విద్యను అభ్యసించే పేద విద్యార్థుల కోసం కలలకు రెక్కలు పథకానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఎస్సీలు సాధికారత సాధించి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కొండపి నియోజకవర్గం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. కొండపి నియోజకవర్గంలోని 35 మంది లబ్ధిదారులకు సుమారు రూ.19.43 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

# జోగి కల్తీ మద్యం బాగోతం బయటపెట్టిన 'సిట్'

- **రాజకీయ స్వార్థం కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న 'గొడ్డలి పార్టీ'**
- **గత వైసీపీ పాలనలో నాసిరకం బ్రాండ్లతో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు**
- **నాడు బాబాయిని చంపి నిందనెట్టారు.. నేడు కల్తీ మద్యంతో ప్రభుత్వంపై కుట్రకు తెరలేపారు**
- **లిక్కర్, కులమతాల కుట్రల వెనుక ఉన్న తాడేపల్లి ప్యాలెస్ లింకులపై జగన్ సమాధానం చెప్పాలి**
- **ప్రతి 3 బాటిళ్లలో ఒకటి కల్తీ అన్న జగన్.. ఒక్క బాటిల్ అయినా నిరూపించగలరా?**
- **జగన్మోహన్ రెడ్డి అరాచక, దుర్మార్గపు కుట్రలను ప్రజలంతా ఏకమై ఎదిరించాలి**
- **ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో అలజడులు సృష్టించి, ప్రభుత్వంపై అపవాదు వేయడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నిన కల్తీ మద్యం కుట్రలు 'సిట్' దాఖలు చేసిన చార్జ్‌షీట్‌తో పూర్తిగా బట్టబయలయ్యాయని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వాన్ని ఏ రకంగానైనా అస్థిరపరచాలి, రాష్ట్రంలో ఎలాగైనా అలజడులు సృష్టించాలనే ఏకైక లక్ష్యంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అత్యంత దారుణమైన కుట్రలకు తెరలేపారు. కేవలం రాజకీయ స్వార్థం కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటానికి కూడా వెనుకాడరనడానికి ఈ ఘటనే సజీవ సాక్ష్యమని ఆయన మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రవీంద్ర మాట్లాడారు. 'మొలకలచెరువు, ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో కల్తీ మద్యం తయారు చేసి వాటిని దుకాణాలకు తరలించి ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేందుకు ప్రయత్నించిన కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ ప్రధాన నిందితుడిగా తేలారు. ఈ కుట్రలో అద్దేపల్లి జనార్దన్, వాళ్ల సొంత సొంత తమ్ముడు జగన్మోహన్‌తో పాటు పలువురు వైసీపీ నేతల పాత్ర ఉన్నట్టు విచారణలో స్పష్టమైంది. గతంలో సొంత బాబాయిని అత్యంత దారుణంగా హత్య చేయించి, ఆ నిందను ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వేసేందుకు జగన్మోహన్ రెడ్డి ఏ రకంగా కుట్ర పన్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. చంద్రబాబు చేతిలో గొడ్డలి ఉన్నట్లు పేపర్లలో నిలువెత్తు ప్రకటనలు ఇచ్చి 'నారాసుర రక్తచరిత్ర' అంటూ దుష్ప్రచారం చేశారు. అదే తరహాలోనే ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకు, రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య సృష్టించేందుకు కల్తీ మద్యం కుట్రకు తెరలేపారు.' అన్నారు.

నాసిరకం బ్రాండ్లతో ఎందరినో చంపేశారు

2019 ఎన్నికల ముందు సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని నమ్మబలికిన జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఆ విధానాన్నే మార్చేశారు. అప్పటివరకు దేశంలోనే ఉత్తమ మద్యం విధానం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి తన సొంత ఖజానా నింపుకునేలా కొత్త పాలసీ తెచ్చారు. నాసిరకం బ్రాండ్లు, హానికర రసాయనాలతో కూడిన మద్యం అమ్మడం వల్ల రాష్ట్రంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది కిడ్నీలు, లివర్లు, బ్రెయిన్ స్ట్రోక్స్ వంటి తీవ్ర వ్యాధుల బారిన పడ్డారు. దీనిపై కోర్టులు సైతం తీవ్రంగా స్పందించాయి. ఇది దాదాపు రూ.1,500 కోట్ల పైచిలుకు జరిగిన అతిపెద్ద దందా. గతంలో జగన్మోహన్ రెడ్డి అవినీతి సామ్రాజ్యం ఐదు దేశాలకు విస్తరిస్తే, ఇప్పుడు ఆయన అనుచరుల కల్తీ మద్యం నెట్‌వర్క్ ఐదు రాష్ట్రాలకు (లేబుల్స్ ప్రింటింగ్, మూతల తయారీ, సరఫరా) విస్తరించింది. ఈ అక్రమ రవాణాకు సాక్షాత్తు ప్రభుత్వ ఆర్టీసీ బస్సులను కూడా వాడుకోవడం వీరి దోపిడీ పరాకాష్టకు నిదర్శనం.'

### వైసీపీ నాయకుల ముసుగులు తొలగించాం...

గతంలో చంద్రబాబునాయుడు ఇంటిపై దాడి చేసినందుకే జోగి రమేష్‌కు మంత్రి పదవి ఇచ్చి అందలం ఎక్కించిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని, ఇప్పుడు కూడా కల్తీ మద్యం స్కామ్ చేస్తే రేపు ఏదో పెద్ద పదవి ఇస్తారనే ఆశతోనే ఇలాంటి దారుణాలకు ఒడిగట్టించారా అని మంత్రి కొల్లు రవీంద్ర నిలదీశారు. రాష్ట్రంలో ప్రజలను అస్థిరపరచడానికి, శాంతిభద్రతలను అతలాకుతలం చేయడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న ప్రతి ఆటను ప్రభుత్వం బయటపెడుతుందని ఆయన హెచ్చరించారు. గతంలో జరిగిన వేల కోట్ల మద్యం స్కామ్ గానీ, ఇప్పుడు బయటపడిన కల్తీ మద్యం కుట్ర గానీ.. వీటన్నింటికీ తాడేపల్లి ప్యాలెస్‌తో ప్రత్యక్ష



సంబంధాలు ఉన్నాయి. ఈ లింకులు ఉన్నాయి కాబట్టే జగన్మోహన్‌రెడ్డి గానీ, జోగి రమేష్ గానీ దీనిపై నోరు విప్పలేకపోతున్నారు. దీనిపై జగన్ రాష్ట్ర ప్రజలకు వెంటనే సమాధానం చెప్పాలి. రాష్ట్రంలో కేవలం మద్యం ద్వారానే కాకుండా ఇటీవల వెలుగు చూసిన పాస్టర్ వ్యవహారం చూస్తే.. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని వైసీపీ చూస్తోందని స్పష్టమవుతోంది. ఇలాంటి సామాజిక కుట్రల వెనుక ఉన్న నిజాలు, వాస్తవాలు ఏ ఒక్కటీ దాచితే దాగవు, అన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఈ కల్తీ మద్యం నెట్‌వర్క్ ఎక్కడి వరకు విస్తరించింది? దీని వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు? అనే కోణంలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు చాలా లోతుగా, వివరంగా దర్యాప్తు చేశారు. ఈ కుట్రల మూలాలను గుర్తించి, పక్కా ఆధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేయడం వల్లే ఇవాళ వైసీపీ నాయకుల ముసుగులు తొలగిపోయాయి. రాష్ట్రం ఏమైపోయినా పర్లేదు, ప్రజల ప్రాణాలు పోయినా పర్లేదు, తనకు మాత్రం అధికారమే పరమావధి అనే దుర్మార్గపు ఆలోచనతో జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి చిత్తుచిత్తుగా ఓడించినా సరే.. ఇంకా సిగ్గు లేకుండా రోడ్లపైకి వచ్చి బరితెగించి మాట్లాడుతున్నారు. రాష్ట్ర పరువు ప్రతిష్టలను, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న ఇటువంటి అరాచక శక్తులను, 'రక్తపిశాచి' లాంటి మనస్తత్వం ఉన్న నాయకులను రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి.

### పారదర్శకంగా నూతన మద్యం విధానం...

గత వైసీపీ ప్రభుత్వ తుగ్లక్ నిర్ణయాల వల్ల తీవ్ర కష్టాల్లో, ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాత్రింబవళ్లు శ్రమిస్తూ దారిలో పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎక్కడా అవినీతికి తావులేకుండా, అత్యంత పారదర్శకమైన నూతన మద్యం విధానాన్ని అమలులోకి తెచ్చిందని స్పష్టం చేశారు. మద్యం తయారీ కేంద్రం (డిస్టిలరీ) నుంచి డిపోలు, దుకాణాల వరకు ప్రతి బాటిల్‌ను ట్రాక్ చేసే డిజిటల్ విధానాన్ని తీసుకువచ్చాం. మార్కెట్లో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యం ఉందంటూ జగన్మోహన్ రెడ్డి బాధ్యతారహితంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఎక్సైజ్ సురక్ష' యాప్ ద్వారా ప్రజలే స్వయంగా మద్యం బాటిల్ నాణ్యతను ట్రాక్ చేసుకునే సదుపాయం కల్పించాం. జగన్ చెప్పినట్లు ఎక్కడైనా ఒక్క కల్తీ బాటిల్ ఉన్నా నిరూపించమని సవాల్ విసిరితే, నేటికీ ఒక్కటంటే ఒక్కటి కూడా చూపించలేకపోయారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికే ఆయన ఇటువంటి తప్పుడు కూతలు కూస్తున్నారని అర్థమవుతోంది. గత ప్రభుత్వంలో కనీసం బీర్లు కూడా అందుబాటులో లేకుండా చేసి, బ్రాండ్లన్నింటినీ మాయం చేశారు. పొరుగు రాష్ట్రాల నుండి నాసిరకం, కల్తీ మద్యం తెచ్చి ఇక్కడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం అన్ని ప్రముఖ, నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చింది. దీనివల్ల ప్రజలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి తప్పడమే కాకుండా, అక్రమ మద్యం రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోగలిగాం. తద్వారా ఇటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూనే, అటు ప్రభుత్వ ఆదాయాన్ని కూడా నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నాం. జోగి రమేష్ లాంటి వ్యక్తులను అడ్డంపెట్టుకుని జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఇటువంటి దుర్మార్గపు కుట్రలను, అరాచకాలను సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఎదిరించాల్సిన అవసరం ఉంది. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటూ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చాలని చూసే ఇటువంటి శక్తుల పట్ల ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుంది. ఈ కల్తీ మద్యం కేసులో, ఇతర కుట్రల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల అసలు నైజాన్ని, వారి అరాచక విధానాలను ప్రజలు మరోసారి గుర్తుంచుకోవాలి. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, భద్రత కోసం కట్టుబడి ఉంది. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తాం' అని మంత్రి రవీంద్ర అన్నారు.

## కొత్త స్టార్టప్‌లకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు

- కలిసిన ఏఐసీ, ఎస్కేయు ప్రతినిధులు

- ఎలక్ట్రిక్ హబ్‌లెస్ సైకిల్ ప్రదర్శన: మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌ల అభివృద్ధిని ప్రోత్సహించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం విజయవాడ మంత్రి క్యాంపు కార్యాలయంలో అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ – శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సీఈవో సి.చంద్రమౌళి, డాక్టర్ పి.జ్యోతి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఏఐసీ, ఎస్‌కేయూ చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలపై వారు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ఇంక్యుబేషన్ సెంటర్ ఇప్పటివరకు 70కి పైగా స్టార్టప్‌లను ప్రోత్సహించడంతో పాటు 50 ఉన్నత విద్యాసంస్థలకు సపోర్ట్ చేసిందని వారు మంత్రికి వివరించారు. ఈ ప్రజెంటేషన్‌లో క్లీన్ వాటర్ టెక్నాల జీస్, వ్యర్థాల నిర్వహణ, వ్యవసాయం, పునరుత్పాదక ఇంధనం, బయోమెడికల్ పరికరాలు, ఏఐ ఆధారిత పరిష్కారాలు వంటి రంగాలలో విజయవంతమైన స్టార్టప్‌ల గురించి ప్రత్యేకంగా వివరించారు. ఏఐసీ, ఎస్‌కేయూలో అభివృద్ధి చెందిన కొన్ని స్టార్టప్‌లు గ్రాంట్లు, పేటెంట్లు, పెట్టుబడులతో పాటు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు పొందాయని తెలిపారు. ప్రధాని మోదీ ప్రశంసలు అందు కున్న ప్రపంచంలోనే మొట్టమొదటి పూర్తి ఎలక్ట్రిక్ హబ్‌లెస్ సైకిల్‌ను అభివృద్ధి చేసిన హెలెన్ బైక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆవిష్కరణను కూడా ఈ బృందం ప్రదర్శించింది. దీంతో పాటు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు అందుకున్న అవన్ టెక్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన నీటి పొదుపు సాంకేతికతను వారు ప్రదర్శించారు. ఈ నీటి పొదుపు సాంకేతిక తను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేయడానికి వీలుగా ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రి కొండపల్లి వారికి సూచించారు. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద సాంకేతికతను మరింతగా ముందుకు తీసుకువెళ్లాలని మంత్రి సూచించారు. వ్యవసాయ వ్యర్థాల ఆధారిత 'బయోడ్రాప్స్' కంపోస్టింగ్ ఎక్కువ మందికి చేరేలా చేయడం కోసం బాపట్లలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి ముందుకు తీసుకెళ్లవచ్చని మంత్రి సూచించారు. అలాగే స్వర్ణాంధ్ర – వికసిత్ భారత్ ఏ2047 విజన్ కు అనుగుణంగా స్టార్టప్‌లను బలోపేతం చేయడంలో ఏఐసీ, ఎస్‌కేయూ చేస్తున్న కృషిని అభినందించారు.

## కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- వారు బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది
- కార్మిక మంత్రి వాసం శెట్టి సుభాష్
- శ్రమశక్తి పురస్కారాల ప్రదానం



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిలో కార్మికులు, యాజమాన్యం రెండు కళ్లలా భావిస్తూ సమతుల్యంగా ముందుకుసాగుతోందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళా క్షేత్రంలో శ్రమ శక్తి, ఉత్తమ యాజమాన్య పురస్కారాల ప్రదానోత్సవం-2026 కార్యక్రమానికి మంత్రి బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కార్మికుల సంక్షేమం, భద్రత, ఉపాధి, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఒక కార్మికుడు పని కోసం యాజమాన్యం వద్దకు వెళ్తే తన ప్రాణాలను వారి చేతిలో పెట్టి వెళు న్నట్లేనని భావించి, యాజమాన్యాలు పూర్తి భద్రతా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, భవన నిర్మాణ కార్మికులకు అమలులో ఉన్న పథకాలను రద్దు చేసి వారి జీవనోపాధిని దెబ్బతీశారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానాలతో పెట్టుబడులను ఆకర్షిస్తూ పరిశ్రమలకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తోందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు గతంలో నిలిచిపోయిన సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. వివాహ కానుకగా రూ.20,000, ప్రసూతి సహాయంగా రూ.20,000, సహజ మరణ సహాయంగా రూ.60,000, అంత్యక్రియల ఖర్చులకు రూ.20,000 అందిస్తున్న ట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా "లేబర్ అడ్డాస్" ఏర్పాటు చేసి ఉపాధి, విశ్రాంతి, వాష్‌రూమ్, భోజన, శిక్షణ సదుపాయాలు కల్పించడం జరుగు తుందన్నారు. రూ.250 కోట్లతో భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరుపతి, అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలు, విశాఖపట్నంలో ఆధునిక ఈఎస్ఐ ఆసుపత్రుల ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 కొత్త ఈఎస్ఐ డిస్పెన్సరీల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఫ్యాక్టరీలలో కార్మికుల భద్రత కోసం యూనివర్సిటీలతో ఎంఓయూలు కుదుర్చుకొని థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్లు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. పరిశ్రమల్లో జీరో యాక్సిడెంట్స్ లక్ష్యంగా ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అవార్డులు అందుకున్న కార్మికులు, ఉత్తమ యాజమాన్యాలకు అభినందనలు తెలియజేశా రు. మే డే సందర్భంగా ఇవ్వాల్సిన అవార్డులను ఇప్పుడు అందిస్తు న్నామని తెలిపారు.

# ఆర్టీసీపై గొడ్డలి పార్టీ అబద్ధాలు

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్**

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో కోట్లాది మంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతూ విజయవంతంగా నడుస్తున్న 'స్త్రీ శక్తి' పథకంపై గత నాలుగైదు రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ ఖండించారు. ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేయబోతోందంటూ సోషల్ మీడియాలో, వారి సొంత మీడియాలో వక్రభాష్యాలు చెప్తూ ప్రజల్లో లేనిపోని భయాందోళనలు సృష్టించాలని వైసీపీ చూస్తోందని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు... 'వైసీపీ ఆవిర్భావం నుంచే అబద్ధాలను నిజాలుగా, నిజాలను అబద్ధాలుగా చిత్రీకరించడం వారికి అలవాటుగా మారింది. 2019 ఎన్నికల ముందు ఈ తరహా దుష్ప్రచారాలతో ప్రజలను కొంతవరకు నమ్మించి, రాజకీయ లబ్ధి పొంది అధికారంలోకి వచ్చారు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన క్రెడిబిలిటీ ఏంటో, వారి సోషల్ మీడియా వికృత చేష్టలు ఏంటో ప్రజలకు పూర్తిగా అర్థమైంది. అందుకే 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి ఘోర పరాజయాన్ని మిగిల్చారు. సహజంగా అంతటి ఓటమిని చవిచూసిన ఏ రాజకీయ పార్టీ అయినా... ఐదేళ్ల తమ పాలనలో చేసిన తప్పులేంటి, ప్రజలు ఎందుకు ఇంత తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారని ఆత్మపరిశీలన చేసుకుంటుంది. కానీ, వైసీపీకి ఆ సంస్కారం లేదు' అని విమర్శించారు.

**వంకర బుద్ధితో ప్రభుత్వంపై బురదచల్లుతున్నారు..**

కేంద్ర ప్రభుత్వం 'పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్' విధానంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకూ కేటాయిస్తున్న పాలసీ ప్రకారమే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా 1050 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరయ్యాయి. ఈ పద్ధతి ప్రకారం బస్సుల తయారీదారులు, సప్లైదారులే వాటి మెయింటెనెన్స్, ఛార్జింగ్, సిబ్బంది నిర్వహణ చూసుకుంటారు. ఇది కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతున్న ప్రక్రియ. దీనిపై కూడా ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా వైసీపీ వంకర బుద్ధితో ప్రచారం చేస్తోంది. "2019 ఎన్నికల నాటి తమ పాత 'దుష్ప్రచార' ఫార్ములానే నమ్ముకుని, ప్రతి విజయవంతమైన పథకానికి తప్పుడు అర్థాలు తీస్తూ ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచాలని వైసీపీ చూస్తోంది. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా, 'స్త్రీ శక్తి' వంటి ప్రజాసంక్షేమ పథకాలు నిరంతరాయంగా సాగుతాయి. ప్రజలు వీరి అబద్ధాలను మరోసారి నమ్మే పరిస్థితి లేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 1050 ఈవీ బస్సులను సాకుగా చూపిస్తూ... ఏపీఎస్ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయబోతోందంటూ వైసీపీ సోషల్ మీడియా, ఆ పార్టీ మాజీ రవాణా శాఖ మంత్రి పేర్ని నాని చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఇదంతా రాజకీయ పగతో, ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి వైసీపీ ఆడుతున్న డ్రామా' అని దుయ్యబట్టారు.

**వైసీపీవి పచ్చి అబద్ధాలు**

రాష్ట్రంలో ప్రస్తుతం 129 డిపోలు, 357 బస్ స్టేషన్లలో, 8,800కు పైగా బస్సుల ద్వారా 48,000 మంది ఆర్టీసీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర పాలసీ ప్రకారం వచ్చే 1050 కొత్త ఈవీ బస్సులను మాత్రమే పీపీపీ పద్ధతిలో నడుపుతుంటే... మొత్తం 8,800 బస్సులను ప్రైవేట్ పరం చేస్తున్నారని, 48 వేల మంది సిబ్బంది ఉద్యోగాలకు ముప్పుతెస్తున్నారని వైసీపీ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తోంది. 'స్త్రీ శక్తి' పథకం ప్రవేశపెట్టక ముందు ఆర్టీసీ బస్సుల ఆక్యుపెన్సీ రేషియో కేవలం 60%గా ఉండేది. గత ఆగస్టులో ఈ పథకం ప్రారంభమైన తర్వాత అది ఏకంగా 92% కి పెరిగింది. అంటే అదనంగా పెరిగిన ఈ 32% ఆక్యుపెన్సీ ఆర్టీసీని బతికించడమా? లేక నిర్వీర్యం చేయడమా? అని రాజేష్ ప్రశ్నించారు. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా గడిచిన 9 నెలల్లో మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా 67 కోట్ల ప్రయాణాలు చేశారు. దీనికి బదులుగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి రూ.2,350 కోట్ల సబ్సిడీని చెల్లించబోతోంది. ఇందులో ఇప్పటికే ?720 కోట్లను ముందస్తుగా ఆర్టీసీకి చెల్లించడం కూడా జరిగింది.



ప్రస్తుతం ఆర్టీసీకి అతిపెద్ద కస్టమర్ మన రాష్ట్ర ప్రభుత్వమే. ఆర్టీసీకి ఇంతటి భారీ ఆదాయాన్ని, జవసత్వాలను అందిస్తున్న 'స్త్రీ శక్తి' పథకాన్ని రద్దు చేస్తారనడం పూర్తిగా అక్షేపణీయం. బస్సుల్లో ప్రయాణించే వారిలో 40% పురుషులు ఉండగా, వారికి అదనంగా 52% మంది మహిళలు 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రయాణిస్తున్నారు. ఈ పథకాన్ని వాడుకుంటున్న వారిలో ఎక్కువ శాతం చిన్న, సన్నకారు కులవృత్తులు చేసుకునేవారు, చిరుద్యోగులు, పాఠశాలలు, కాలేజీలకు వెళ్లే విద్యార్థినులే ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు చదువు కోసమో, ఉద్యోగాల కోసమో వెళ్లే ప్రతి మహిళకు నెలకు రూ.2వేల నుంచి రూ.5వేల వరకు ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయి. ఈ డబ్బు వారి కుటుంబాల ఆర్థిక అవసరాలకు తోడ్పడుతోంది.

**ఐదేళ్లలో ఒక్క బస్సూ కొనలేదు...**

గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆర్టీసీలో ఉన్న 8,800 బస్సుల్లో ఒక్కటంటే ఒక్క కొత్త బస్సు కూడా కొనలేదు. ఫలితంగా బస్సులన్నీ కాలం చెల్లిపోయి, 'స్క్రాప్' (పనికిరాని) స్టేజీకి చేరుకున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఉంది, డీజిల్ ధరలు మండిపోతున్నాయి. ఇటువంటి తరుణంలో పాత డీజిల్ బస్సుల స్థానంలో పర్యావరణ హితమైన, ఆధునిక వసతులు గల ఈవీ (ఎలక్ట్రానిక్) బస్సులను ప్రవేశపెట్టడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. లీటర్ డీజిల్ ఖర్చుతో పోలిస్తే, కరెంట్ చార్జింగ్ ద్వారా నడిచే ఈవీ బస్సుల నిర్వహణ వ్యయం చాలా తక్కువ. దీనివల్ల ఆర్టీసీకి భారీగా ఆర్థిక భారం తగ్గుతుంది. ఈవీ బస్సుల వల్ల 'జీరో ఎమిషన్' (సున్నా కాలుష్యం) సాధ్యమవుతుంది. వాయు, శబ్ద కాలుష్యాలు తగ్గి పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు. ఈ దూరదృష్టితోనే భవిష్యత్తులో ఆర్టీసీలోని అన్ని బస్సులను దశలవారీగా 'ఈవీ'లుగా మార్చాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రయాణికులకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం. కేంద్ర ప్రభుత్వంతో దాదాపు ఏడాది కాలంగా సంప్రదింపులు జరిపి 1050 ఈవీ బస్సులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయించుకుంది. అందులో ఇప్పటివరకు కేవలం 750 బస్సులకు మాత్రమే టెండర్ ప్రక్రియ పూర్తయింది. ఇవి త్వరలోనే ఆర్టీసీ పరిధిలోకి రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న బస్సులన్నింటినీ ఈవీలుగా మార్చడానికి కనీసం ఒక దశాబ్ద కాలం (10 ఏళ్లు) పడుతుంది. కానీ వైసీపీ మాత్రం... ఇప్పుడేదో మొత్తం బస్సులు ప్రైవేట్‌పరం అయిపోతున్నాయని, 'స్త్రీ శక్తి' పథకం రద్దు కాబోతోందని సోషల్ మీడియాలో, వారి కిరాయి మేధావుల ద్వారా విష ప్రచారం చేస్తోంది. "2019 ఎన్నికలకు ముందు వైసీపీ సోషల్ మీడియా, వారి సొంత మీడియా, వారు పెంచి పోషించిన కొందరు కిరాయి మేధావులు అబద్ధాలను చాలా కన్విన్సింగ్‌గా చెప్పి ప్రజలను నమ్మించారు. కానీ 2019-2024 మధ్య జగన్ గారి పాలనా దక్షత ఏంటో, ఆయన మాట నిలుపుకునే తీరు ఏంటో ప్రజలు కళ్లారా చూశారు. అందుకే 2024లో తిరస్కరిస్తూ తీర్పు ఇచ్చారు. అంతటి ఘోర పరాజయం తర్వాత కూడా వైసీపీ ఇంకా పాత అబద్ధాల ఫార్ములానే నమ్ముకుని బతకాలని చూడటం నూటికి నూరు పాళ్లు ఆక్షేపణీయం. మహిళలకు నెలకు ?2,000 నుండి ?5,000 వరకు ఆదా చేస్తూ, ఆర్టీసీకి కొత్త జవసత్వాలు ఇస్తున్న 'స్త్రీ శక్తి' పథకం నిరంతరాయంగా సాగుతుందని.. వైసీపీ చేస్తున్న చౌకబారు, అబద్ధపు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని ప్రజలకు మంత్రి రవీంద్ర విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

# నకిలీ దస్తావేజులతో భూ దందా

- **వైసీపీ నేతలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు**
- **తప్పుడు జాబితాతో పూర్వీకుల భూమికి ఎసరు... చర్యలు తీసుకోవాలని వినతి**
- **రాజమండ్రిలో దారుణం.. ప్రేమ పేరుతో నమ్మించి రూ. 2.94 లక్షలు, 15 కాసుల బంగారం స్వాహా**
- **దశాబ్దాల నాటి సొంత భూమి నిషేధిత జాబితాలోకి మార్పు.. న్యాయం చేయాలంటూ వినతి**
- **అర్జీలు స్వీకరించిన గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఏపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్-డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్**

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్-డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

పల్నాడు జిల్లా మాచర్ల మండలం కొప్పునూరుకు చెందిన కుందురు శివారెడ్డి అర్జీ... మా గ్రామంలో మా తాతకి సర్వే నెం. 364లో 9.61 ఎకరాల భూమి ఉంది. ఆయన మరణానంతరం తన నా తండ్రి తిమ్మారెడ్డికి, ఆ తర్వాత వారసత్వంగా నాకు ఈ భూమి సంక్రమించింది. గత వైసీపీ ప్రభుత్వంలో కొందరు నాయకులు ఈ భూమికి నకిలీ దస్తావేజులు సృష్టించి అమ్మేయాలని చూడగా నేను అడ్డుకున్నాను. భూమి సర్వే చేయాలని ఐదు నెలల క్రితం మాచర్ల తహశీల్దారుని కలవగా, ఆయన కొప్పునూరు వీఆర్వో భాస్కర్‌ని సర్వే చేయాల్సిందిగా ఆదేశించారు. అయితే వీఆర్వో ఆ ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా "సర్వే నెంబర్లు లేవు" అంటూ అబద్ధాలు చెప్తూ నన్ను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 1-7-2023న అప్పటి ప్రభుత్వమే సర్వే చేసి రిపోర్ట్ ఇచ్చినప్పటికీ ప్రస్తుత వీఆర్వో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సర్వే నెం.381(ఎ)లో 3.38 ఎకరాల ముత్యాలమ్మ గుడి పొలం ఉంది. అది ప్రస్తుతం గ్రామ కంఠంలో కలిసిపోయింది. ఈ భూమిని సపరేటుగా విభజించి నాకు పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయండి.

వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన సయ్యద్ నజీర్ అహ్మద్ వినతి... మార్కాపురం జిల్లా మిల్లంపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.162/1లో 11.45 సెంట్లు, సర్వే నెం.162/2లో 0.08 సెంట్లు (మొత్తం 11.53 సెంట్లు) భూమి మా పూర్వీకులకు చెందినది. ఈ భూమిని ఆన్‌లైన్ చేయాలని మేము కోరగా గతంలో కొందరు అధికారులు ఎటువంటి ఆస్తి పత్రాలు లేకుండా, గుర్తు తెలియని వ్యక్తుల



పేర్లు రికార్డుల్లో నమోదు చేసినట్టు వెలుగులోకి వచ్చింది. ఈ అక్రమ ఆన్‌లైన్ నమోదుపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరగా యర్రగొండపాలెం తహసీల్దార్ కార్యాలయం నుంచి విస్తుపోయే సమాధానం వచ్చింది. ఇతరుల పేర్లు ఆన్‌లైన్ చేయడానికి సంబంధించిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, డెత్ సర్టిఫికెట్లు లేదా ఎలాంటి వారసత్వ హక్కు పత్రాలు మా ఆఫీసులో లేవని అధికారులు లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. కేవలం ఒక తప్పుడు జాబితా ఆధారంగానే రికార్డులు మార్చేశామని చెప్పడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది. ఇదే గ్రామంలోని సర్వే నెం.161లో ఉన్న 8.26 ఎకరాల భూమికి సంబంధించిన వివరాలు కోరగా.. దానికి సంబంధించిన ఎటువంటి ఆధారాలు తమ కార్యాలయంలో లేవని 18-07-2024న తహసీల్దార్ కార్యాలయ అధికారులు సమాధానమిచ్చారు.

తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరానికి చెందిన భార్గవి అర్జీ... నాకు రాజమండ్రికి చెందిన షేక్ అఖిల్ అలేషా అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. 'నేను ఏ తప్పూ చేయలేదని, ఇంట్లో వాళ్లు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారని" ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తూ ప్రేమిస్తున్నాననే మాయమాటలతో నన్ను నమ్మించి లోబరుచుకున్నాడు. వివిధ అవసరాల నెపంతో నా వద్ద రూ.94, 500 నగదు, స్థలం కొనుగోలుకు రూ.2 లక్షలు తీసుకున్నాడు. తిరిగి ఇవ్వమని అడిగితే అసభ్య పదజాలంతో దూషిస్తూ తప్పుడు సంబంధాలు అంటగడతానని భయపెట్టాడు. తల్లి అనారోగ్య పరిస్థితిని ఆసరాగా చేసుకుని తక్కువ వడ్డీకి తాకట్టు విడిపించి ఇస్తానని చెప్పి 15 కాసుల బంగారు నగలు తీసుకున్నాడు. వాటిని వేరేచోట తాకట్టు పెట్టానని నమ్మించి, గత రెండేళ్లుగా కాలయాపన చేశాడు. నగలు ఎక్కడ పెట్టావని గట్టిగా అడిగితే నన్ను, నా తల్లిని వేధిస్తున్నాడు. ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానని, నా తండ్రి, అన్నయ్య, స్నేహితులకు పంపిస్తానని బెదిరిస్తున్నాడు. స్థానిక పోలీసులను ఆశ్రయించగా నిందితుడి తండ్రి షేక్ కమల్ బాషా కలెక్టరేట్‌లో పనిచేస్తున్నాడనే కారణంతో పోలీసులు వారికే అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. నాకు ఎటువంటి సహకారం అందించకపోగా సదరు వ్యక్తులను వెనకేసుకొస్తూ నా తల్లిని తీవ్రంగా దూషించారు.

ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలం శ్రీనివాసపురానికి చెందిన మురళి వినతి... మా గ్రామంలో సర్వే నెం.87, 87/ఈ, 87/దీ, 87/2, 87/3ల్లో దాదాపు 19.66 ఎకరాల భూమి ఉంది. ఇది నా తండ్రి మలకలపల్లి శ్రీరామమూర్తికి వారి పూర్వీకుల నుంచి వచ్చిన స్వార్జిత ఆస్తి. దశాబ్దాలుగా మా స్వాధీనంలోనే ఉంది. మేమే సాగు చేసుకుంటూ జీవిస్తున్నాం. అయితే ఇటీవల ఈ భూమికి సంబంధించిన '1-దీ' (అడంగల్/పట్టాదారు పాస్‌బుక్ రికార్డు) కోసం రెవెన్యూ అధికారులను సంప్రదించగా.. ఈ భూమిని '22(ఎ) నిషేధిత భూముల జాబితాలో చేర్చినట్టు చెప్పారు. దీంతో కంప్యూటర్ ఆన్‌లైన్ రికార్డుల్లో మా భూమి వివరాలు రావట్లేదు. మా తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న సొంత భూమిని రికార్డుల్లో మార్చేయడంతో ఇప్పుడు మేము ఎవరికీ రిజిస్ట్రేషన్ చేయడానికి, అమ్ముకోవడానికి వీలుపడట్లేదు. రెవెన్యూ అధికారుల పొరపాటుతో మేము మానసికంగా ఆందోళన చెందుతున్నాము.

పల్నాడు జిల్లా మాచర్ల మండలం హస్నాబాద్ తండాకు చెందిన గుండు రామ్‌నాయక్ విజ్ఞప్తి... నాగార్జునసాగర్ ప్రాజెక్టులో భూమి కోల్పోయిన మా కుటుంబానికి ప్రత్యామ్నాయంగా సాగర్ రైట్ బ్యాంక్ వద్ద ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమి కేటాయించాలని గతంలో అప్పటి పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్‌ను ఆశ్రయించాము. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సర్వే కూడా చేయించి, సదరు భూమిని నాకే ఇవ్వమని మాచర్ల తహశీల్దార్‌ను ఆదేశించారు. అయితే ఆయన కలెక్టర్ ఉత్తర్వులను సైతం పక్కనబెట్టి నాకు భూమి ఇవ్వకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర అన్యాయం చేస్తున్నారు.

ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలం కొల్లివారిగూడేనికి చెందిన పుష్పావతి అర్జీ... నా భర్త వాసిరెడ్డి శ్రీమన్నారాయణ కొల్లివారిగూడెం రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.134-3, 85/1, 85/2, 2-72ల్లో వున్న మా సొంత భూమిని 1991 సంవత్సరంలోనే మా పేరు మీద దఖలుపరిచారు. అప్పటి నుంచీ 35 ఏళ్లుగా ఆ భూమి తమ ఆధీనంలోనే ఉంది. అయితే ఇటీవల ఈ భూమికి సంబంధించిన ఆన్‌లైన్ రికార్డులను (1-బి/అడంగల్) పరిశీలించగా.. రెవెన్యూ అధికారులు ఈ భూమిని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా '22(ఎ) నిషేధిత భూముల జాబితాలో చేర్చారు. దీంతో మేము ఇప్పుడు ఆ భూమిపై హక్కులు కోల్పోయే ప్రమాదం రావడమే కాకుండా, అత్యవసరాల కోసం అమ్ముకోవడానికి లేదా ఎవరికైనా రిజిస్ట్రేషన్ చేయడానికి వీలుపడటం లేదు. అధికారుల పొరపాటు వల్ల మా సొంత భూమి నిషేధిత జాబితాలోకి వెళ్లింది.

అనకాపల్లి జిల్లా పరవాడకు చెందిన ఆర్ఆర్ నాయుడు వినతి... పెందుర్తి, చోడవరం, పరవాడ, అచ్యుతాపురం తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా ఆక్రమణకు గురవుతున్నాయి. వీటిపై గతంలోనే పెందుర్తి తహసీల్దారుకి ఫిర్యాదు చేసినప్పటికీ ఆక్రమణల తొలగింపునకు అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఆక్రమణదారుల నుంచి నా భూమికి, నా ఉనికికే ప్రమాదం ఏర్పడింది.

పై వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థనలు అందించారు.

# నిప్పులకొలిమి



**పిడుగురాళ్లలో రికార్డు స్థాయిలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత**

**రాష్ట్రంలో ముదురుతున్న ఎండల తీవ్రత**

రాబోయే నాలుగు రోజులు మరింత జాగ్రత్త: విపత్తుల నిర్వహణ సంస్థ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఎండ తీవ్ర రూపం దాల్చుతోందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. బుధవారం ఈ వేసవి సీజన్లోనే గరిష్ఠ ఉష్ణోగ్రత పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 47.6 డిగ్రీలు నమోదైందని, 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు దాటాయని తెలిపారు. రానున్న నాలుగు రోజులూ ఇదే తీవ్రత కొనసాగే అవకాశం ఉందన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వీలైనంత వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్య ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. బుధవారం రాష్ట్రంలోని 28 జిల్లాలకు గాను 18 జిల్లాల పరిధిలోని 204 మండలాల్లో 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని ఆయన వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా పల్నాడు జిల్లాలో 23, కృష్ణాలో 21, ప్రకాశంలో 20, ఏలూరులో 20, బాపట్లలో 17, నెల్లూరులో 16, ఎన్టీఆర్ లో 15, గుంటూరులో 15, మార్కాపురం జిల్లాలోని 12 మండలాల్లో ఎండ తీవ్రత ఎక్కువ ఉందన్నారు.

రాబోయే మూడు రోజులు కింది విధంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వివరించారు.

21వ తేదీ: పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45-47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

విజయనగరం, మార్కాపురం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 44 -45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 40-43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

22వ తేదీ: కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45-47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

కాకినాడ, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 44-45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

శ్రీకాకాళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 40-43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

23వ తేదీ: ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 44 -45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 42-44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 40-42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

శుక్రవారం 74 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 232 మండలాల్లో వడగాల్పులు, శనివారం 24 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 270 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది.

వడగాల్పులు, అధిక ఉష్ణోగ్రతలు నమోదైయ్యే మండలాల పూర్తి వివరాలు లింక్‌లో... https://apsdma.ap.gov.in/files/f1cd56924615bb5ed7c8fc216c004a2c.pdf

బుధవారం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 47.6 డిగ్రీలు, కృష్ణా జిల్లా కంకిపాడు, మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో 46.1, పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో 46, బాపట్ల జిల్లా కొల్లూరు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడులో 45.9, ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 45.7, ప్రకాశం జిల్లా కొండపి 45.6, తూర్పు గోదావరి జిల్లా చిట్యాలలో 45.5, నెల్లూరు జిల్లా గూడూరులో 45.4, పోలవరం జిల్లా కూనవరంలో 45, గుంటూరు జిల్లా పాంద్రపాడులో 44.8, కోనసీమ జిల్లా రామచంద్రపురంలో 44.5, అనకాపల్లి జిల్లా మాకవరపాలెం, తిరుపతి జిల్లా పూలతోటలో 44.4, విశాఖ జిల్లా ములగాడలో 43.6, కాకినాడ జిల్లా కాజులూరులో 43.5, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 43.1 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచించారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

## ఆదర్శ మహిళ లీడర్‌కు ఎంపీ కలిశెట్టి నివాళి



శ్రీకాకుళం (చైతన్యరథం): ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలానికి చెందిన దళిత మహిళ లీడర్, సామాజిక నేత, మాజీ సర్పంచ్ గండి పార్వతి ఇటీవల స్వర్గస్థులైనారు. విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు లావేరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలుతో కలిసి బుధవారం గండి పార్వతి సంతాప సభకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్వతి చిత్రపటం వద్ద పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గం ఏఎంసీ చైర్మన్ నిదగండ్ల పద్మ, EX. AMC చైర్మన్ ఇనపకుర్తి తోటయ్య దొర, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లంకలపల్లి శ్రీను, లంకలపల్లి జగ్గన్న దొర, లావేరు మాజీ సర్పంచ్ శంకర్రావు, EX. ZPTC నిదగండ్ల త్రినాథ్, ఆరేళ్ల కృష్ణ, కొత్తపల్లి శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కీర్తిశేషులు గండి పార్వతి తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందిస్తూనే, సర్పంచ్‌గా ప్రజలకు సేవ చేస్తూ సమాజంలో ఉన్న వెనుకబాటుతనం గురించి, బడుగు బలహీన వర్గాల గురించి దళిత మహిళ లీడర్ గా ఆమె చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని, ఆమెకున్న మానవత్వం భవిష్యత్ తరాల వారికి ఆదర్శప్రాయం అని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది : మంత్రి కొండపల్లి



అమరావతి (చైతన్యరథం): ప్రవాసాంధ్రుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఏపీ ఎన్ఆర్టీ భవన్‌లో మంత్రి కొండపల్లితో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై సలహా కమిటీ సమావేశమైంది. ఏపీలో అమలవుతున్న ఉత్తమ ఎన్నారై పద్ధతులు, సంక్షేమ కార్యక్రమాల అధ్యయనం కోసం ఏపీలో తెలంగాణ కమిటీ పర్యటిస్తోంది. గల్ఫ్ వలసదారులు, విదేశీ కార్మికుల సంక్షేమంపై ఏపీలో అమలవుతున్న పద్ధతులపై తెలంగాణ కమిటీ అధ్యయనం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ప్రవాసాంధ్రులకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అత్యవసర సహాయక చర్యలను తెలంగాణ బృందం పరిశీలించింది. విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న వలస కార్మికుల సమస్యలు, నకిలీ ఏజెంట్లపై ఏపీ పోలీస్ ఎన్నారై సెల్ తీసుకుంటున్న చట్టపరమైన చర్యలపై చర్చించారు. గల్ఫ్ వలసదారుల భద్రత, బీమా సౌకర్యాలు, స్వదేశానికి తిరిగి వచ్చిన వారి కోసం అమలు చేస్తున్న పునరావాస పథకాలపై అధికారులను అడిగి తెలంగాణ సభ్యులు తెలుసుకున్నారు. ఏపీఎన్ఆర్టీ విధానాలపై అక్కడి ప్రభుత్వానికి తెలంగాణ ఎన్నారై సలహా కమిటీ సభ్యులు ఓ నివేదిక ఇవ్వనున్నారు. మంత్రి కొండపల్లితో జరిపిన చర్చల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ బీఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకుల భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘాల్లో అవినీతిపై ఫిర్యాదులు



పలాస (చైతన్యరథం): పలాస నియోజకవర్గంలోని మందస, వజ్రపుకొత్తూరు ప్రాథమిక సహకార సంఘాల్లో గత ప్రభుత్వ హయాంలో అవినీతి జరిగిందనే ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు దర్యాప్తు చేపట్టాలని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. పలాస టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాథమిక సహకార సంఘాల్లో తప్పుడు ధ్రువపత్రాలతో రుణాలు అందించారని ఆరోపించారు. తద్వారా రూ. కోట్లు మింగేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో పలాస, మందస, వజ్రకొత్తూరు మండల ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు ఉన్నారు.

## వైసీపీ హయాంలో దళితులకు రక్షణే లేదు : కోండ్రు

రాజాం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో దళితులకు రక్షణే లేకుండా పోయిందని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. తన వద్ద పనిచేసే డ్రైవర్‌ని హత్య చేయించి ఇంటికి డోర్ డెలివరీ చేయించిన ఎమ్మెల్సీపై అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కనీసం చర్యలు చేపట్టలేదన్నారు. కరోనా సమయంలో కనీస సౌకర్యాలు లేవని డా.సుధా కర్‌బాబు అన్నందుకు ఆయనను వేధింపులకు గురిచేశారన్నారు. ప్రస్తుత కూట మి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ప్రసాదుల ప్రసాద్, మామిడి రవిశంకర్, మైలిపిల్లి పైడిరాజుతో పాటు, టీడీపీ ఎస్సీ సెల్ విభాగం నాయకులు పాల్గొన్నారు.

## ఐటీ అభివృద్ధిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రత్యేక ఫోకస్

- యారాడలో 450 ఎకరాల భూమిని ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన



గాజువాక (చైతన్యరథం): నియోజకవర్గాన్ని భవిష్యత్తులో ఐటీ మరియు పారిశ్రామిక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టి సారించారు. విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమగ్ర సమీక్ష సమావేశంలో నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలు, అభివృద్ధి అంశాలపై సవివరంగా చర్చించారు.

### ఐటీ అభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్

దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో గాజువాకలో ఐటీ రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి భారీ ఐటీ పెట్టుబడులు తీసుకురావడంలో కృషి చేస్తున్న నేపథ్యంలో గాజువాకలో కూడా ఐటీ రంగాన్ని విస్తరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. యారాడ కొండపై ఉన్న సుమారు 400 ఎకరాల ప్రభుత్వ భూమి, ఆగనంపూడి వద్ద రెఫ్రాక్టరీస్‌కు సంబంధించిన 175 ఎకరాల భూమి ఐటీ రంగ అభివృద్ధికి అనువైన ప్రదేశాలుగా ఉన్నాయని సమావేశంలో ప్రతిపాదించారు. ఈ భూములను ఐటీ, నాలెడ్జ్ మరియు టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలకు వినియోగిస్తే స్థానిక యువతీ యువకులకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మొత్తం సుమారు 600 ఎకరాల భూమిని ఐటీ అభివృద్ధికి అనువుగా పరిశీలించాలని అధికారులను కోరారు.

### ఉక్కు నిర్వాసితుల సమస్యలపై అధికారులతో సుదీర్ఘ సమీక్ష

విశాఖ ఉక్కు కర్మాగారానికి సంబంధించిన సమస్యలపై సమీక్ష నిర్వహించారు. స్టీల్ ప్లాంట్-సనివాడ మధ్య బౌండరీ వాల్ వివాదం చాలాకాలంగా కొనసాగుతోందని పేర్కొంటూ, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఉక్కు కర్మాగారం కోసం భూములు ఇచ్చిన నిర్వాసితుల సమస్యలు ఇప్పటికీ పూర్తిగా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామందికి ఇప్పటికీ ప్లాట్లు కేటాయించలేదని, ఉద్యోగాలు ఇవ్వలేదని తెలిపారు. ముఖ్యంగా స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు ఇళ్ల పంపిణీ, డౌట్‌ఫుల్ ఆర్-కార్డ్స్ సమస్యల పరిష్కారంపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. గతంలో ఎంతమందికి పట్టాలు ఇచ్చారు, ఎంతమందికి ఇళ్ల స్థలాలు కేటాయించారు, ప్రస్తుతం ఎంత భూమి ఆక్రమణలకు గురైంది, ఇంకా ఎంతమంది స్థలాల కోసం వేచి ఉన్నారు వంటి అంశాలపై పూర్తిస్థాయి రికార్డు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఉక్కు భూసేకరణ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఇంకా ఎంతమంది ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారో పూర్తి వివరాలు తక్షణమే సమర్పించాలని కోరారు. విశాఖ విమల విద్యాలయానికి సంబంధించిన పెండింగ్ అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు.

### గంగవరం పోర్టు నిర్వాసితుల సమస్యలు, జెట్టి నిర్మాణంపై చర్చ

గంగవరం పోర్టు పరిధిలోని నిర్వాసితుల సమస్యలపై కూడా విస్తృత చర్చ జరిగింది. గంగవరం పోర్టుకు సంబంధించిన జెట్టి నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుందో, ఫీజిబిలిటీ రిపోర్ట్ ఏ దశలో ఉందో అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్వాసితులకు ఉపాధి ప్యాకేజీ కింద సుమారు 400 మందికి డబ్బులు చెల్లించినట్లు చెబుతున్న నేపథ్యంలో, ఆ వివరాలపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను కోరారు. అలాగే గంగవరం నిర్వాసితుల జీవనభృతి, పరిహారం అంశాలను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వీఎంఆర్‌డీఏ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ఫార్మా కాలనీకి సంబంధించిన ఏపీఐఐసీ అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ఫార్మాసిటీ నిర్వాసిత కాలనీలలో ఇంకా సుమారు 300 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సి ఉందని నిర్వాసితులు చెబుతున్నారని, రెండు దశాబ్దాలుగా వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. వీరిలో కొద్దిమంది నకిలీ లబ్ధిదారులు ఉంటే వారిని తొలగించి అసలైన నిర్వాసితులకు తక్షణమే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. అవసరమైతే అదనపు భూమి అవసరంపై ప్రభుత్వం స్థాయిలో చర్చించి కేటాయింపులు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

జీవీఎంసీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలతో పాటు అర్బన్ ప్రాంతాల్లో ముంపునకు గురికాకుండా ఉన్న గెడ్డలు, పిల్లకాల్వలను రెగ్యులరైజ్ చేసే అంశాన్ని పరిశీలించాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు. మూడు దశాబ్దాల క్రితమే గెడ్డలు, వాగుల్లో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న సుమారు ఆరు వేల కుటుంబాల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల పేరుతో చెరువులు, గెడ్డలు కాని ప్రాంతాల్లో ఉన్న ఆక్రమణలను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అర్హులైన వారికి క్రమబద్ధీకరణ చేసి సొంత గూడు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### మీడియా ముసుగులో ఇబ్బందులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

గాజువాకలో ఇళ్లు నిర్మించుకుంటున్న పేద వర్గాలను కొంతమంది మీడియా ముసుగులో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో జీవీఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నిప్పుల వర్షం కురిపిస్తున్న సూర్యుడు... నేడు అంతకుమించి

- మరో ఐదు రోజుల పాటు విపరీతమైన ఎండలు... అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని వాతావరణ శాఖ హెచ్చరిక



అమరావతి (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగలాడిపోతున్నాడు. నిన్నటిదాకా నిప్పుల వర్షం కురిపించిన సూర్యాభాయ్, నేటి నుంచి అంతకుమించి విజృంభించేందుకు సిద్ధమయ్యాడు. రానున్న ఐదు రోజుల పాటు తన విశ్వరూపం చూపించబోతున్నాడు. బయటకు రా చూసుకుందాం అంటూ సవాల్ విసురుతున్నాడు. ఇన్నాళ్లు ఓ లెక్క.. ఈ ఐదురోజులు మరో లెక్క అన్నట్లుగా హీట్ తుఫాన్‌తో విరుచుకుపడేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు. వాతావరణశాఖ అధికారులు సైతం పరిస్థితి దారుణంగా ఉండబోతోందని, భానుడి చర్యలు ఊహాతీతమని డేంజర్ బెల్స్ మోగిస్తున్నారు. ప్రస్తుతం ఇంటి నుంచి అడుగు బయటపెడితే నిప్పుల వాన కురుస్తోంది. కిలోమీటరు ప్రయాణం చేస్తేనే కళ్లు బైర్లు కమ్మేంత వేడి పుడుతోంది. సరే, ఇంట్లోనైనా ప్రశాంతంగా ఉందామా అంటే భరించలేనంత ఉక్కపోత వేధిస్తోంది. ఫ్యాన్లు, కూలర్లు ఆగకుండా తిరుగుతున్నా శరీరం చెమటలు కక్కుతోంది. తెలుగు రాష్ట్రాల్లో జనాలు ఎదుర్కొంటున్న కష్టాలివి. అయితే అధికారులు మాత్రం ముందుంది ముసళ్ల పండుగ అని హెచ్చరిస్తున్నారు. ఇవాళ్టి నుంచి ఐదురోజులపాటు మాడు పగిలిపోయే ఎండలు ఉంటాయని, జాగ్రత్తగా ఉండకపోతే ఇబ్బందులు తప్పవని చెబుతున్నారు. ఏపీలో ఈ నెల 26 వరకు హైఅలర్ట్ ప్రకటించారు. రానున్న వారం రోజులపాటు కోస్తా, ఉత్తర కోస్తా జిల్లాల్లో సాధారణం కంటే అత్యధిక ఉష్ణోగ్రతలు, తీవ్రమైన ఉక్కపోత ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ బయటకు రావొద్దని అధికారులు గట్టిగా వార్నింగ్ ఇస్తున్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈ వారం రోజులు వడగాల్పుల తీవ్రత గరిష్ట స్థాయికి చేరనుంది. నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకిన తర్వాతే ఉష్ణోగ్రతలు కాస్త శాంతించే అవకాశం ఉంది. అప్పటివరకు ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి.

# సిరివెన్నెల సీతారామశాస్త్రి స్మృతివనానికి శంకుస్థాపన

అనకాపల్లి (చైతన్యరథం): తెలుగు సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి సిరివెన్నెల సీతారామశాస్త్రి అని ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు అన్నారు. అనకాపల్లిలో సిరివెన్నెల సీతారామశాస్త్రి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆయన పుట్టి పెరిగిన అనకాపల్లిలో ఆయన పేరు మీద రూ.39.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీతారామశాస్త్రి స్మృతి వనం శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాగబాబు పాల్గొన్నారు. నాగబాబు మాట్లాడుతూ.. మంచి వ్యక్తిత్వం ఉన్న సిరివెన్నెల సంపాదించుకున్న ఎంతోమంది అభిమానుల్లో తానూ ఒకడినని నాగబాబు తెలిపారు. పవన్ కల్యాణ్ సినీ రంగంలో రాణిస్తున్న సమయంలోనే కల్యాణ్ ప్రజల కోసం పుట్టిన వాడని.. ప్రజా సేవకు వెళ్లాలని సిరివెన్నెల ఎప్పుడూ చెబుతుండేవారని తెలిపారు. నిజాన్ని నిర్భయంగా మాట్లాడడంలో సిరివెన్నెలకు పవన్ కల్యాణ్కు పోలికలు ఉన్నాయన్నారు. తాను సంపాదించిన దాంట్లో కొంత మేర సేవా కార్యక్రమాలకు ఉపయోగించేవారని పేర్కొన్నారు. స్మృతి వనం శంకుస్థాపన కార్యక్రమంలో సిరివెన్నెల సీతారామశాస్త్రి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి భరోసాగా సీఎం సహాయనిధి : కటకంశెట్టి వెంకట ప్రభాకర్



కాకినాడ (చైతన్యరథం): ప్రజారోగ్యానికి భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని, దీని ద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారికి ఆర్థికంగా గొప్ప చేయూత లభిస్తుందని కాకినాడ రూరల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో నియోజకవర్గంలోని ముగ్గురికి లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ హయాంలో సీఎం సహాయనిది పేదలకు అందని ద్రాక్షలా ఉండేదని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరుగుతోందన్నారు. అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవతో పాటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు కూడా ఈ సహాయ నిధి తోడ్పాటుగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాష్ గౌడ్, తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాందేవు సీతయ్య దొర, కరప మండలం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుల్లిపల్లి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కౌజు నెహ్రూ, గుబ్బల భాస్కరరావు, పబ్బినేడి సోమరాజు,చెల్లిబోయిన సూర్యప్రకాశరావు, కాకరపల్లి చలపతిరావు, కంచుమర్తి లావణ్య,గుడాల లోవరాజు, పొదరుపు ఉమా, పిల్లి వీరభద్రరావు, మార్కండేయులు, మందరపు చిట్టిబాబు, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు, అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కృషి



విజయవాడ తూర్పు (చైతన్యరథం): ఎంతటి పెద్ద సమస్య అయినా ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కూర్చుని చర్చించుకోవడం ద్వారా ఆ సమస్యను పరిష్కరించుకోవచ్చునని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఈ విధంగా నియోజకవర్గంలో ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాలను చూపినట్లు తెలిపారు. బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్లోని అయ్యప్ప నగర్ ట్రెజరీ ఎంప్లాయిస్ కాలనీలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన స్వయంగా అక్కడి వారిని అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాల్సిందిగా కార్పొరేషన్ అధికారులను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదేశించారు. అనంతరం డివిజన్లో రూ.12 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... ఈ కాలనీలో డ్రైనేజీ సమస్య ఎప్పటి నుంచో ఉందని, ఈ సమస్యను పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. డ్రైనేజీ అంటే కాలకృత్యాలు తీర్చుకోడానికే కాని, ఇంటిలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను వాటిలో వేయడానికి కాదన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయడం అంటే ఒక వరంగా భావించాలని, ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో యూజీడీ లేని ప్రాంతాలు చాలా ఉన్నాయన్నారు. అందువల్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. డ్రైనేజీ మ్యాన్ హోల్స్ మూతలు ఎత్తుగా ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, అందువల్ల రోడ్డు నిర్మాణం కావాలని స్థానికులు అడుగుతున్నారని, కమీషనర్కు తెలియజేసిన వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని అన్నారు. ఎంతటి సమస్యను అయినా అధికారులు, ప్రజలను సమన్వయం చేసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి తనవంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.

# వైసీపీ పాలనలో దళితులపై అనేక అకృత్యాలు : బండారు

**●ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంకు నివాళిగా పలివెలలో కొవ్వొత్తుల ర్యాలీ**



కొత్తపేట (చైతన్యరథం): వైసీపీ పాలనలో దళితులపై అనేక అకృత్యాలు జరిగాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన అతని డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంకు నివాళిగా కొత్తపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లా రమణ ఆధ్వర్యంలో మంగళవారం పలివెల పెదపేటలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారు ముందుగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వీధి సుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సుబ్రమణ్యం హత్య జరిగి నేటికీ నాలుగేళ్లు గడిచాయని, నాటి వైకాపా పాలనలో దళితులపై అనేక అకృత్యాలు జరిగాయన్నారు. సుబ్రమణ్యంను హత్య చేసి, డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును వైకాపా అధినేత జగన్ కాపాడుతున్నారని విమర్శించారు. వైసిపి హయాంలో వీధి సుబ్రహ్మణ్యం హత్య, డాక్టర్ సుధాకర్ మరణానికి కారణమయ్యేలా వేధింపులు జరిగాయన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య తదితర అనేక సంక్షేమ పథకాలను సైతం రద్దు చేయడం జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక తిరిగి సంక్షేమ పథకాల్ని అమలు చేస్తున్నామన్నారు. అనంతరం కొవ్వొత్తులను వెలిగించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యకు కొత్త దిశ : ఆదిరెడ్డి శ్రీనివాస్

**● ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం అభినందనీయం**




రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలోని స్థానిక మూడవ వార్డు పరిధిలోని నెహ్రూ నగర్ మున్సిపల్ హై స్కూల్లో పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో ప్రోత్సాహక నగదు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ ఉన్నత ఫలితాలు సాధించడం ఆనందకర విషయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంస్కరణలు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తూ ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫార్ములు, బ్యాగులు, బూట్లు వంటి అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తోందని అన్నారు.

**రూ.1.10 లక్షల నగదు ప్రోత్సాహం అందజేసిన కుడుపూడి సత్తిబాబు**

అనంతరం రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు 10వ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 22 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.1,10,000 ప్రోత్సాహక నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు అమలు చేశారని కొనియాడారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అధికంగా చదివే ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దుతూ విద్యా ప్రమాణాలను పెంచారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం, ఉత్తీర్ణత శాతం పెరగడమే కాకుండా అత్యుత్తమ ఫలితాలు నమోదవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

# జగన్ పాలనలో వందలాది దళితుల హత్య

**●డ్రైవర్ సుబ్రహ్మణ్యంకు నివాళులర్పించిన టీడీపీ నేతలు**



రాజమండ్రి (చైతన్యరథం): నియోజకవర్గం కడియం గ్రామం ఎస్సీ పేటలో తెలుగుదేశం పార్టీ దళిత నాయకులందరూ ఎమ్మెల్సీ అనంతబాబు క్రూరమైన అహంకార హత్యకు బలి అయిన డ్రైవర్ వీరి సుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా సుబ్రహ్మణ్యంకు నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసారం క్లస్టర్ ఇన్‌ఛార్జ్ తలారి మూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి మూర్తి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి అండ చూసుకొని అతని రౌడీ నాయకులు ఫ్యాక్షన్ అనుచరులు వందలాది మంది దళితులను హత్య చేసి దళిత మహిళలను అత్యాచారం చేసి వేలాదిమంది దళితులను వేధిస్తూ వారి భూములను ఆస్తులను ఆక్రమిస్తూ పూర్తిగా దళితులను అణిచివేత చేసే ధోరణిలో ఎన్నో బాధల గురి చేశారని, దళితులంతా ఏకమై జగన్ రెడ్డిని తుంగలో తొక్కి గద్దె దింపి కూటమి ప్రభుత్వాన్ని తెచ్చుకొని ఈ రోజు స్వేచ్ఛ సంతోష జీవితాలు సాగిస్తున్నామని దళితులకు పెద్దన్న లాగా మరో అంబేద్కర్ లాగా మాకు రక్షకుడుగా నిలబడి మా అభివృద్ధికి మా తోడ్పాటుకు అన్ని రకాలుగా ఆదుకొని మా జీవితాలకు వెలుగు ఇస్తున్న చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ కుల రాజకీయాలు మత రాజకీయాలకు దూరంగా అభివృద్ధి చేసే నాయకులతో కలిసి నడుస్తామని మరోసారి ఏ దళితుడికి అన్యాయం జరగకుండా ఎమ్మెల్సీ అనంతబాబుని కఠిన శిక్ష వేసి డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబం పడ్డ వేదనకు న్యాయం జరిపించాలని తెలియజేశారు.

# మున్నేరు కాలువ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం

నందిగామ (చైతన్యరథం): నందిగామ మండలం రామిరెడ్డిపల్లి గ్రామం వద్ద మున్నేరు కాలువ మరమ్మతు పనులకు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య శంకుస్థాపన చేశారు. వత్సవాయి మండలం పోలంపల్లి ఆనకట్ట నుంచి నందిగామ మండలం సోమవరం వరకు కాలువపై కంప చెట్ల తొలగింపునకు రూ.38 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టిన పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయకట్టు పరిధిలో 25 వేల ఎకరాలకు సాగునీరు అందేలా కాలువలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కూటమి పాలనలో సాగునీటి రక్షణ చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా ఏపీ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్న మంత్రి నారా లోకేశ్ : గద్దె క్రాంతి



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలబెట్టే దిశగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని విజయవాడ తూర్పు నియోజకవర్గ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ నేడొక ప్రకటనలో అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్యార్థుల శాతం పెంపుపై మంత్రి లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించడం రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను సొంత బిడ్డల్లా భావించి అధికారులు, ఉపాధ్యాయులు పనిచేయాలన్న మంత్రి లోకేశ్ సూచనలు విద్యాపై ఆయనకున్న అంకితభావానికి నిదర్శనమని గద్దె క్రాంతికుమార్ అన్నారు.

## ఆంధ్రుల ఆవేశం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక ప్రకాశం పంతులు

**● సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు**



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, భారత స్వతంత్ర సమరయోధుడు, సుప్రసిద్ధ జాతీయ ప్రజానాయకుడు, ప్రకాశం బ్యారేజీ నిర్మాణ కర్త ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 69వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం విజయవాడ ప్రకాశం బ్యారేజీ మీద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి జలవనురుల రంగ నిపుణులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ... సామాన్య కుటుంబంలో జన్మించిన టంగుటూరి ప్రకాశం పంతులు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగువారిని వేరుచేసి ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి ఆజ్యుడయ్యారని కొనియాడారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే భాష్యం



పెదకూరపాడు (చైతన్యరథం): ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ సంజనా సిన్హాతో కలిసి అమరావతి మండల కేంద్రంలో నియోజకవర్గ రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, ఆర్డీవో శ్రీరాములు, సిఆర్డిఏ సబ్ కలెక్టర్ సుజాత, ఏడి కీర్తి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఐదుగురు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. సమావేశంలో భూ సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్స్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి కీలక అంశాలపై ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సేవలను వేగంగా అందించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఢిల్లీ విద్యా విహారయాత్ర

**● టాపర్లకు ప్రోత్సాహంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక కార్యక్రమం**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరులోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఢిల్లీ విద్యా విహారయాత్రకు తీసుకెళ్తున్న సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, దాతలు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఢిల్లీ పర్యటన తమ జీవితంలో మరపురాని అనుభవంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, "ప్రజల్లో ఉండే నాయకురాలు గళ్ళా మాధవి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం" అన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను "భావ విప్లవ నాయకుడు"గా అభివర్ణించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, "ప్రభుత్వ బడుల్లో ఈ స్థాయి మార్పు రావడానికి ప్రధాన కారణం నారా లోకేష్ ఆలోచనలేనని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హైబ్రిడ్ మోడ్‌లో టీడీపీ మహానాడు-2026

**●శ్రేణులను సమాయత్తం కావాలి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆదర్శాలతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ ఔన్నత్యాన్ని చాటేలా, అధినేత నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో 'మహానాడు-2026'ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. వినుకొండ నియోజకవర్గంలోని క్లస్టర్ల ఇన్‌ఛార్జ్‌లతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయంగా పశ్చిమాసియా (మిడిల్ ఈస్ట్) లో నెలకొన్న యుద్ధ వాతావరణం, చమురు సంక్షోభం, ఇంధన పొదుపు చర్యలు మరియు ప్రభుత్వ పొదుపు వ్యూహాలలో భాగంగా ఈసారి మహానాడును నెల్లూరులో కాకుండా, ఈ నెల 27, 28 తేదీలలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో భౌతికంగా (ఫిజికల్) మరియు వర్చువల్ విధానంలో కలిపి 'హైబ్రిడ్ మోడ్' లో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మహానాడు సభలో సీనియర్ నేత యనమల రామకృష్ణుడు నేతృత్వంలోని కమిటీ రూపొందించిన ఎన్టీఆర్ జయంతి ప్రత్యేక తీర్మానం, సూపర్ సిక్స్ పథకాల ప్రగతి, కేంద్ర సహకారం, యువతకు ఉపాధి, ప్రతిపక్షాల తీరును ఎండగట్టడం వంటి దాదాపు 20 కీలక తీర్మానాలపై సుదీర్ఘంగా చర్చించి ఆమోదించనున్నట్లు పేర్కొన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కార్యకర్తల కోసం ఎల్ఈడీ స్క్రీన్స్, హైస్పీడ్ ఇంటర్నెట్, క్వాలిటీ మైక్ సిస్టమ్‌తో పాటు సభా ప్రాంగణాల్లో ఏసీ వసతి, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ మరియు మధ్యాహ్న భోజన సౌకర్యాలు లోపం లేకుండా ఏర్పాటు చేయాలని పర్యవేక్షకులను ఆదేశించారు. యువనేత నారా లోకేష్ సమర్థవంతమైన నాయకత్వంలో భవిష్యత్తు తరాలకు దిశానిర్దేశం చేసేలా ఈ సమావేశాలు సాగుతాయని భరోసా ఇచ్చారు.

**పూర్తి సమన్వయంతో కలిసి నడవాలి**

గత సాధారణ ఎన్నికల్లో ప్రాణాలకు తెగించి పోరాడిన శ్రేణుల ఐక్యతను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పునరావృతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా చీఫ్ విప్ గుర్తుచేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలోని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇగోలు, చిన్నపాటి విభేదాలకు తావివ్వకుండా, పూర్తి సమన్వయంతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు.

## ఉద్యాన పంటల సాగుతో రైతులకు ఆర్థిక స్థిరత్వం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుపెంపుపై దృష్టి సారించడం వల్ల, రాష్ట్రంతో పాటు.. రైతాంగానికి లబ్ధి కలుగుతుంది. సంప్రదాయ వ్యవసాయ విధానాలతో నష్టాల పాలవుతున్న రైతులకు ఉద్యాన పంటలసాగు తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందనే చెప్పాలి. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతు కుటుంబాల ఆర్థిక పరిస్థితి తప్పకుండా మెరుగు పడుతుంది. దాంతో పాటే రాష్ట్ర వ్యవసాయరంగం గణనీయమైన పురోగతి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఉద్యాన పంటల సాగులో ఇప్పటికే దేశంలో ముందంజలో ఉన్న రాష్ట్రం... రాయలసీమతో పాటు.. ఆయా పంటల సాగుకు అనువైన ఇతర ప్రాంతాలను హార్టీ కల్చర్ హబ్‌గా మార్చేందుకు మరిన్ని చర్యలు తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వం ఉద్యాన పంటల సాగు ప్రోత్సాహం దిశగా తీసుకుంటున్న చర్యలు తప్పక సత్ఫలితాలనిస్తాయి. పండ్లు, పూల తోటలు, ఆయిల్ పామ్ వంటి భిన్నమైన పంటల సాగుతో రైతులకు ప్రత్యక్షంగా అనేక లాభాలు చేకూరుతాయి. తక్కువ ఖర్చు.. స్వల్ప పెట్టుబడితో సంప్రదాయ పంటలకంటే అధిక ఆధాయం రైతులు పొందవచ్చు. ఎక్కువ ఎండలు. అధిక వర్షాలు.. వర్షాభావ పరిస్థితులను తట్టుకొని నిలకడైన ఉత్పత్తిని అందించడంలో ఉద్యాన పంటలది ఎప్పుడూ పైచేయే. ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిన నీటి భద్రత చర్యలకు ఈ తరహా పంటల సాగు మరింత మేలు చేస్తుంది. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి ఉద్యాన పంటలతోనే సాధ్యమవుతుంది. ఉద్యాన ఉత్పత్తుల ఎగుమతులతో రైతులకు మునుపెన్నడూ చూడని లాభాలు సొంతమవుతాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసే కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఈ-మార్కెటింగ్ సౌకర్యాలతో పంట ఉత్పత్తుల అమ్మకం సమస్యలు, దళారుల దోపిడీ నుంచి రైతులకు విముక్తి లభిస్తుంది. సాగుదారులకే కాకుండా.. అదనపు ఉపాధి అవకాశాల లభ్యతతో నిరుద్యోగులు, బడావ్యాపారులతో పాటు.. చిన్నాచితకా వర్తకులకు అదనపు ప్రయోజనాలు లభిస్తాయి.

## టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయం : దేవినేని ఉమా



విజయవాడ (చైతన్యరథం): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు దేశ స్వాతంత్ర్యం కోసం తన సంపాదన, జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కొనియాడారు. ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని కార్యాలయంలో స్థానిక నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ.. ఇంగ్లాండ్‌లో బారిష్టర్ విద్యాభ్యాసం పూర్తి చేసి కోట్లాది రూపాయల ఆదాయాన్ని పొందే అవకాశాన్ని వదులుకుని, దేశ స్వాతంత్ర్య ఉద్యమం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతుడు ప్రకాశం పంతులని పేర్కొన్నారు. మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలకు విశేష సేవలు అందించారని తెలిపారు. బ్రిటిష్ వారి తుపాకీ గుండుకు ఎదురుగా తన గుండెను చూపించి ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచినందుకే ప్రజలు ఆయనను "ఆంధ్రకేసరి"గా గౌరవించారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక పోరాటాల్లో పాల్గొని "స్వరాజ్య" పత్రికను నడిపిన ఘనత కూడా ప్రకాశం పంతులుదేనని గుర్తుచేశారు. విజయవాడ బ్యారేజ్ నిర్మాణం ఆయన పట్టుదలకు నిదర్శనమని, తెలుగు జాతి చరిత్రలో ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయమని దేవినేని ఉమా పేర్కొన్నారు.

## ఇంధన పొదుపులో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వినూత్న అడుగు!



బాపట్ల (చైతన్యరథం): దేశంలో ఇంధన పొదుపును ప్రోత్సహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపునకు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మద్దతుగా నిలిచారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలనే అవగాహన కల్పిస్తూ... ఆయన బుధవారం నియోజకవర్గంలో నిర్వహించిన పలు అధికారిక కార్యక్రమాలకు స్వయంగా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై ప్రయాణించారు. సమాజంలో మార్పు కోసం ఒక ప్రజాప్రతినిధిగా ఆయన చూపిన ఈ చొరవ అందరినీ ఆకట్టుకుంటోంది.



స్వాతంత్ర సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ఒంగోలు నగరంలోని ప్రకాశం భవన్ లాయర్ పేటలో ఆయన విగ్రహానికి రాష్ట్ర మంత్రి స్వామి పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధన్ రావు, సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బీఎన్‌విజయ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి, ఉడా చైర్మన్ షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



పామూరు మండలం ఇనిమెర్ల గ్రామంలో నిర్మించిన వాటర్ ప్లాంట్ షెడ్‌ను ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డితో కలిసి ప్రారంభించిన కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

## ప్రభుత్వ పాఠశాల్లో ప్రవేశాల కోసం ప్రచారం

### రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి

ఒంగోలు (చైతన్యరథం): విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పార్లమెంట్ అధ్యక్షుడు, కనిగిరి శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల ప్రకారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల్ని చేర్పించే భాగంగా



బొట్లగూడూరు ఉన్నత పాఠశాల లో అడ్మిషన్ల కోసం డోర్ టు డోర్ క్యాంపియన్ చేశారు. ప్రైవేట్ స్కూల్స్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సిందిగా ప్రచారం నిర్వహించారు. పభుత్వం విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ ఉన్నది. మంచి రుచికరమైన మధ్యాహ్నం భోజనము, స్కూల్ డ్రెస్సులు, షూస్ బెల్టు, బుక్స్, తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి పిల్లవాడికి 15000 రూపాయలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణయ్య, కోటపాటి రాజా, గుండారపు బాల కృష్ణ, సోషల్ అసిస్టెంట్ రామారావు, తెలుగు అసిస్టెంట్ లోకనాథం, అసిస్టెంట్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.



కనిగిరిలో దొరువు వాటర్ స్టోరేజ్ ఆధునీకరణ పనులను పరిశీలించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, స్థానిక నాయకులు




## భేషజాల్లేకుండా రీసర్వేకి సహకరించండి

### ప్రజలకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు

మార్కాపురం (చైతన్యరథం): కందుల నారాయణరెడ్డి మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామంలో భూముల రిసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇది సదవకాశమని ఈ గ్రామంలో కొంత రెవెన్యూ సమస్యలు ఉన్నమాట వాస్తవమని రైతులు ఎటువంటి భేష్ జాలకు పోకుండా నిజాయితీగా ఈ భూముల రీ సర్వే కార్యక్రమానికి సహకరించాలని అన్నారు.



మార్కాపురం నూతన జిల్లాగా ఏర్పడిన సందర్భంగా జిల్లాకు పలు సదుపాయాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ యం. విజయ సునీత తో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యుడు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి , ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు, కందుల నారాయణ రెడ్డి, యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు బెజవాడ సురేష్ రెడ్డి

## దళిత ద్రోహి జగన్‌రెడ్డి

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, తెలుగుదేశం పార్టీ రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరవ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తుమ్మా తనూజ విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో దళితులపై 10రెట్లు దాడులు పెరిగాయన్నారు. నా ఎస్సీలు నా ఎస్టీలు అంటూ నమ్మించి గొంతు కోశాడన్నారు. కోడి కత్తి డ్రామాతో దళిత బిడ్డ జనుపల్లి శ్రీనివాసుని అకారణంగా 5 ఏళ్లు జైల్లో మగ్గపెట్టి తల్లిదండ్రులను కష్టాలు పాలు చేసిన చరిత్ర వైఎస్ జగన్ రెడ్డిదేనన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే జగన్ రెడ్డికి దళితుల యోగక్షేమాలు గుర్తుకు వస్తాయన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 33 వేల కోట్లను దళితులకు చెందకుండా దారి మళ్లించిన ఘనత జగన్ రెడ్డి కే దక్కుతుంది.జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 200 మందికి పైగా దళితులను దారుణంగా హతమార్చిన ఘనత జగన్ రెడ్డిదేనన్నారు.



## జగన్‌రెడ్డి హయాంలో దళితులకు రక్షణ కరవు

నెల్లూరు (చైతన్యరథం): వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చీదర్ల మల్లికార్జున ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలకు హక్కుగా రావాల్సిన 27 రకాల సంక్షేమ పథకాలను రద్దుచేసి ఎస్సీలకు కార్పొరేట్ విద్యను దూరం చేసే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు అత్యాచారాలు జరగకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కఠినతరం చేసి దళితులకు రక్షణ కల్పించారని చీదర్ల మల్లికార్జున పేర్కొన్నారు.



# సమ సమాజ నిర్మాణానికి కృషి జరగాలి

## డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి



డోన్ (చైతన్యరథం): ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గురువారం డోన్ పట్టణంలోని చిగురుమాన్ పేట నందుగత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ వర్గాలపై చోటుచేసుకున్న దౌర్జన్యాలు, అన్యాయాలు వివక్షాత్మక ఘటనలను తీవ్రంగా ఖండించారు. ఎస్సీ సమాజానికి న్యాయం చేయాలని, బాధితులకు పూర్తి స్థాయిలో రక్షణ భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్న సమ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే గత వైసీపీ పాలనలో సామాజిక న్యాయం పేరుతో ప్రజలను మభ్యపెట్టి, వాస్తవానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర బలహీన వర్గాల హక్కులను కాలరాసే విధంగా పాలన సాగిందని విమర్శించారు. ఎస్సీలపై దాడులు, బెదిరింపులు, భూకబ్జాలు, తప్పుడు కేసులు నమోదు చేయడం వంటి ఘటనలు పెరిగినా, అప్పటి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. అనేక ప్రాంతాల్లో ఎస్సీ యువతపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు జరిగాయని, బాధిత కుటుంబాలు న్యాయం కోసం తిరిగినా సరైన స్పందన లభించలేదని అన్నారు. సామాజిక న్యాయం అంటే కేవలం మాటల్లో కాకుండా, ప్రతి బలహీన వర్గానికి రక్షణ, విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పించడం కావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎస్సీల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కానీ గత పాలకులు ఆ నిధులను మళ్లించడం, సంక్షేమ కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ఎస్సీ వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని ఆరోపించారు. డోన్ నియోజకవర్గంలో ఎస్సీ కాలనీల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, విద్యా సదుపాయాలు, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం పారదర్శక పాలనతో పాటు బలహీన వర్గాల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని అన్నారు. ఎస్సీలపై ఎలాంటి అన్యాయం జరిగినా సహించబోమని, చట్టపరమైన చర్యలు తీసుకునేలా కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం సమాజాన్ని విభజించే ప్రయత్నాలు ఎవరూ చేయకూడదని, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ప్రజాసేవ కొనసాగిస్తామని తెలిపారు.



# ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో మాదాపురానికి కదిలొచ్చిన ఆర్టీసీ సర్వీసు

రాప్తాడు (చైతన్యరథం): ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, మాదాపురం గ్రామానికి ఏపీఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కలిగింది. మాదాపురం గ్రామానికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ లాంటి అనేక సౌకర్యాలు కల్పించారు. గ్రామానికి గతంలో ఉన్న బస్సు సౌకర్యం రద్దు చేశారు. రామగిరి, పేరూరు రహదారిలోని గంగంపల్లి బస్ స్టాప్ నుంచి అనంతపురం ధర్మవరం లేదా మండల కేంద్రం రామగిరికి వెళ్లాల్సి వచ్చేది. ఈ క్రమంలో జనం ఎండ వాన గాలికి చాలా ఇబ్బందుల్ని ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో బస్సు సౌకర్యాన్ని కల్పించాలని గ్రామస్థులు అడిగిన తక్షణమే ప్రతిరోజు అనంతపురం నుంచి మాదాపురం గ్రామానికి ఉదయం సాయంత్రం బస్సు సౌకర్యాన్ని కల్పించేలా... అనంతపురం, ఎగువపల్లి బస్సు సర్వీస్) ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, అనంతపురం రీజినల్ మేనేజర్‌తో చర్చించి మాదాపురం గ్రామం నుంచి బస్సు సర్వీసును ప్రారంభించి అదే బస్సులో ఎమ్మెల్యే పరిటాల ప్రయాణించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, పూల నాగరాజు, రీజనల్ మేనేజర్, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.




# దళితులకు ద్రోహం చేసిన దగాకోరు జగన్‌రెడ్డి

## కూటమి ప్రభుత్వంలోనే దళితుల సంక్షేమాభివృద్ధి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



అనంతపురం (చైతన్యరథం)దళిత ద్రోహి జగన్ రెడ్డి అని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో రౌడీ మూకలు దళితులపై రెచ్చిపోయి దాడులకు పాల్పడ్డారన్నారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులతో కలిసి పూల నాగరాజు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు, బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ జగన్ రెడ్డి నా ఎస్సీలు, నా ఎస్టీలు, అంటూ నమ్మించి దళితుల గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి ఐదేళ్లపాలనలో 220 మంది దళితులను దారుణంగా హతమార్చారని తెలిపారు. జగన్ రెడ్డి చేసిన తన ఐదేళ్ల పాలనలో 637 మంది దళిత మహిళలపై అత్యాచారాలు జరిగాయని, 56,981 మంది దళితులపై దాడులు జరిగాయని, 11,000 వేల ఎకరాల దళిత భూములను బలవంతంగా లాక్కున్నారని జగన్ ప్రభుత్వ హయాంలో దళితులను ఎంతగా ఊచకోత కోశారో దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ అచ్చెన్న ఘటనలే సాక్ష్యాలని పేర్కొన్నారు.

జగన్ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని స్వయంగా రాజ్యసభలో కేంద్రం లెక్కలతో సహా వివరించిన విషయాన్ని గుర్తు చేశారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ. 27,000కోట్లు, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ. 5,000 కోట్లు మొత్తం రూ. 33వేల కోట్లను దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారన్నారు. దీంతో లక్షలాదిమంది దళిత సోదరులు కోట్లాది రూపాయల బ్యాంకు సబ్సిడీ లోన్లు కోల్పోవలసి వచ్చిందన్నారు. ప్రజలు ఎన్నికల్లో వైసిపికి కేవలం 11 సీట్లకు పరిమితం చేసి శిక్షించినా జగన్ తీరు మారలేదన్నారు. 2029లో కూతమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, మంత్రి నారా లోకేష్ గారి సారధ్యంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. వైసిపి నాయకులు ఎన్ని డ్రామాలాడిన దళితులు జగన్ రెడ్డిని నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు సాకే లక్ష్మీనరసింహ, వన్నూరప్ప, భూలక్ష్మి, సుధీర్, శివ, వెంకటసుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# పరిస్థితులకనుగుణంగా మహానాడు

## ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ వెల్లడి

ధర్మవరం (చైతన్యరథం): టీడీపీ కార్యాలయంలో కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించబోయే మహానాడుకి సంబంధించి చర్చించారు. పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి హైబ్రీడ్ విధానంలో మహానాడు నిర్వహిస్తున్నామన్నారు. భారీ జన సమీకరణకు బదులుగా సాంకేతికతను వినియోగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులను అనుసంధానించే విధంగా ఈసారి మహానాడు ఉండనున్నదని వివరించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పరిమిత సంఖ్యలో నేతలు ప్రత్యక్షంగా పాల్గొంటారని వివరించారు. జిల్లాలు, నియోజకవర్గాలు, క్లస్టర్ల స్థాయిలో నాయకులు, కార్యకర్తలు వర్చువల్ విధానంలో హాజరుకావాల్సి ఉంటుంది. నియోజకవర్గంలోని అన్ని క్లస్టర్ల పరిధిలో నాయకులు ఈ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో పాల్గొనాలి. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి మహానాడును వీక్షించేలా పార్టీ ఏర్పాట్లు చేస్తోంది.. దీనికి అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## దళితుల గొంతు కోసిన నమ్మకద్రోహి జగన్

మడకశిర (చైతన్యరథం): సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబెర్, మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ఆదేశాల మేరకు పుట్టపర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప అధ్యకతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమప్ప మాట్లాడుతూ జగన్ రెడ్డి రౌడీ మూకలు దళితులపై రెచ్చిపోయి దాడులకు పాల్పడుతున్నాయన్నారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, అంటూ దళితుల గొంతు కోశారన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్లపాలనలో 200 మందికి పైగా దళితులను దారుణంగా హతమార్చారు. జగన్ ప్రభుత్వ హయాంలో దళితులను ఎంతగా ఊచకోత కోశారో దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ అచ్చెన్న ఘటనలే చెబుతాయి. జగన్ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని స్వయంగా రాజ్యసభలో కేంద్రం లెక్కలతో సహా వివరించిందన్నారు.





వైసీపీ హయాంలో అరాచకాలకు నిరసనగా కదిరిలో కొవొత్తుల ప్రదర్శన నిర్వహించిన టీడీపీ శ్రేణులు



# ఛార్లెట్‌లో ఘనంగా మదర్స్ డే వేడుకలు

**ఛార్లెట్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు ఛార్లెట్‌లో ఘనంగా జరిగాయి. దాదాపు 500 మందికిపైగా మహిళలు తరలివచ్చారు. తల్లీ కూతుళ్లు పెద్ద సంఖ్యలో వేడుకకు హాజరై సరికొత్త రికార్డు సృష్టించారు. ఆటలు, పాటలు, విందు భోజనాలు, డ్యాన్స్‌లు, ఇతర కార్యక్రమాలతో వేడుకలు కనుల విందుగా జరిగాయి.

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, జాయింట్ ట్రెజరర్ రాజేష్ యార్లగడ్డ, కమ్యూనిటీ సర్వీస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేని తదితరులు వేడుకలకు హాజరయ్యారు. ఛార్లెట్‌లో ఉన్న తానా హెల్త్ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ మాధురి ఏలూరి మొదటి నుంచీ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించడంతో పాటు వచ్చినవారంతా ఎంజాయ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. ఛార్లెట్‌లో ఉన్న తానా నాయకులు నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, కిరణ్ కొత్తపల్లి, రవి (నాని) వద్లముడి తదితరులు విజయవంతానికి కృషి చేశారు. వర్జీనియా నుంచి అతిథిగా విచ్చేసిన 'అందెలరవమిది' ఫేమ్ ఇంద్రాణి దావలూరి మహిళల ప్రాముఖ్యతను తెలియజేశారు.

సిన్సినాటి నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన ప్రముఖ యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్ 'అమ్మమ్మడు' ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె ఒక గేమ్ నిర్వహించి వచ్చిన వారిలో ఉత్సాహం నింపారు. యాంకర్ స్రవంతి ప్రత్తిపాటి ఎంతో హుందాగా, ఆకట్టుకునేలా కార్యక్రమాన్ని నడిపించడంతో పాటు వచ్చిన వారికి వివిధ రకాలైన గేమ్స్ నిర్వహించారు. సింగర్ స్నిగ్ధ ఎల్లేశ్వరపు ఆలపించిన మధురమైన గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పద్మజ కొమ్మినేని, జ్యోత్స్న గంట, సౌమ్యశ్రీ తల్లాంకి, ఝాన్సీ అబ్బూరి, జ్యోత్స్న కాండ్లగుంటల అంకితభావాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు.









# ఎన్ఆర్ఐ సంక్షేమ కార్యక్రమాలకు సహకరిస్తాం

## తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ బృందానికి ఏపీ మంత్రి కొండపల్లి, ఏపీఎన్ఆర్టీఎస్ చైర్మన్ రవి హామీ

**అమరావతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ బుధవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించింది. కమిటీ ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వహిస్తున్న పర్యటనలో భాగంగా మొదటి రోజు తాడేపల్లిలోని ఏపీఎన్ఆర్టీఎస్ కార్యాలయాన్ని సందర్శించింది. రాష్ట్ర ఎన్ఆర్ఐ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీఎన్ఆర్టీఎస్ చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రవి వేమూరి, సీఈవో కృష్ణమోహన్, డైరెక్టర్ నాగేంద్రబాబు అక్కిలి, ఇతర అధికారులతో సమావేశమై పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నారైలు, గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు అభినందించారు. విదేశాల్లో ప్రత్యేక ప్రతినిధులను నియమించడం, ప్రవాసాంధ్రులను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఏపీఎన్ఆర్టీ సొసైటీ ఏర్పాటు చేయడం, ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో ఎన్ఆర్ఐ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని కేటాయించడం, 24 గంటల సహాయ కేంద్రం నిర్వహించడం, పంజాబ్ స్ఫూర్తితో ఏపీ పోలీస్ ఎన్ఆర్ఐ సెల్ ఏర్పాటు చేయడం, ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, పరిమితులు లేకుండా ప్రవాసాంధ్ర బీమా అమలు వంటి కార్యక్రమాలు ఆదర్శవంతమైనవిగా కొనియాడారు.

అలాగే విదేశాలకు ఉపాధి కోసం వెళ్లే యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవడం, అత్యవసర పరిస్థితుల్లో ప్రవాస భారతీయులకు వేగవంతమైన సహాయం అందించడం వంటి అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్రాల మధ్య పరస్పర సహకారంతో ఎన్నారై సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఇందుకోసం తమవంతు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీఎన్ఆర్టీఎస్ చైర్మన్ రవి వేమూరి హామీ ఇచ్చారు.

# తెలుగు ప్రజల ఆశాసౌధం అమరావతి

## మేరీల్యాండ్ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**మేరీల్యాండ్:** తెలుగు ప్రజల ఆశల సౌధం రాజధాని అమరావతి అని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. అమెరికాలోని మేరీల్యాండ్‌లో శ్రీనాథ్ రావుల అధ్యక్షతన ప్రవాసాంధ్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్, గుంటూరు మర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. రాజధాని నిర్మాణం, పోలవరం పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. ఇటీవల రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం శుభపరిణామం అన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా రాజధానిని మార్చడం సాధ్యం కాదని, ఈ సమయంలో అభివృద్ధి నిరోధక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో సంస్కరణలు చాలా వేగంగా అమలవుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు, లోకేష్ మూడు తరాల ప్రస్థానంలో తెలుగుదేశం పార్టీ కోటి మంది సభ్యులతో పటిష్టంగా ఉందన్నారు. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రానికి అనేక రూపాల్లో పెట్టుబడులు వచ్చాయని, తద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయని తెలిపారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏటా మహానాడు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అయితే ఈ ఏడాది పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఆన్‌లైన్‌లో నిర్వహించుకుంటున్నామన్నారు. 44 వసంతాలు పూర్తి చేసుకున్న టీడీపీ అభివృద్ధి, సంక్షేమంతో శక్తివంతమైన ప్రజా పార్టీగా రూపుదిద్దుకుందన్నారు. కార్యక్రమంలో భాను మాగులూరి, చల్లా ప్రభాకర్, నూతక్కి రమేష్, శ్రీనివాస్ దామా, శివనాగ మహేష్ నెలకుదిటి, సతీష్ సూదిరెడ్డి, శివ నెల్లూరి, పైడి శ్రీనివాసరావు, హర్ష పేరంనేని తదితరులు ప్రసంగించారు. పర్సిస్ ఇండియన్ గ్రిల్ రెస్టారెంట్ యాజమాన్యం సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది.









మన కుటుంబ పెద్ద చంద్రబాబునాయుడు గారు, యువ నేత నారా లోకేష్ గారి మార్గనిర్దేశకత్వంలో చైతన్యరథం ప్రవాసాంధ్ర దిగ్విజయంగా 100 రోజులు పూర్తి చేసుకుంది.

తెలుగు పత్రికా రంగంలో తొలిసారిగా ఎన్నారైల కోసం చైతన్యరథం ప్రవేశపెట్టిన ప్రవాసాంధ్ర నిరంతరాయంగా, నిరాటంకంగా తన జైత్రయాత్రను ఇక ముందు కూడా కొనసాగిస్తుంది.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, విస్తృతమైన పార్టీ నెట్‌వర్క్ కలిగిన చైతన్యరథం డిజిటల్ దినపత్రిక ప్రతిరోజూ వాట్సాప్ గ్రూపుల ద్వారా సూర్యోదయానికి ముందే కోటి మందికి పైగా పార్టీ కేడర్‌కు చేరుతోంది.

చైతన్యరథాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన తెలుగువారికి చేర్చడంలో తమవంతు సహాయ, సహకారాలను అందిస్తున్న ప్రవాసాంధ్ర టీడీపీ కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతాభినందనలు.

మన చైతన్యరథాన్ని మరింత ఆకర్షణీయంగా, సమాచారయుతంగా తీర్చిదిద్దేందుకు ఇక ముందు కూడా మీ వంతు సహకారాన్ని అందించాల్సిందిగా కోరుకుంటున్నాము.

మీ...
చైతన్య రథం టీమ్.

ప్రవాసాంధ్ర
NRI TDP
చైతన్యరథం



# క్రమశిక్షణే జీవితానికి పునాది

## తెలుగు సంస్కృతిని తర్వాతి తరాలకు అందించాలి

### కాన్సస్ సువర్ణ సత్కార వేడుకలో ప్రముఖ నటుడు మురళీమోహన్

**కాన్సస్:** జీవితంలో క్రమశిక్షణ, కృషి, సేవాభావం ఎంతో ముఖ్యమని పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన ప్రముఖ నటుడు మురళీమోహన్ అన్నారు. జీవితంలో ఎదగడానికి ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ అలవరుచుకోవాలన్నారు. అమెరికాలోని కాన్సస్ నగరంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్), తెలుగు అసోసియేషన్ అఫ్ గ్రేటర్ కాన్సాస్ సిటీ (టాగ్‌కేసి) సంయుక్తంగా డాక్టర్ మాగంటి మురళీ మోహన్‌కు సువర్ణ సత్కారం నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన తన జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్లు, అనుభవాలను హృదయానికి హత్తుకునేలా వివరించారు. ముఖ్యంగా అమెరికాలో పెరుగుతున్న తెలుగు పిల్లలకు మాతృ భాష, తెలుగు సంస్కృతి, సంప్రదాయ జీవన విధానం పట్ల అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. పిల్లలను సిలికానాంధ్ర మనబడిలో చేర్పించి మాతృ భాష తెలుగు నేర్పించాలని, తెలుగు సంస్కృతి మూలాలను తదుపరి తరాలకు అందించాలని ప్రవాసాంధ్రులకు పిలుపునిచ్చారు.

మురళీమోహన్‌లోని వ్యాపార నిపుణత, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల అంకితభావం ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందికి స్ఫూర్తినిచ్చాయని నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల అన్నారు. ఇదే క్రమంలో డల్లాస్ నగరంలో జరగబోయే మహాసభలకు అందరినీ ఆహ్వానించారు. మురళీమోహన్ వివిధ రంగాల్లో చేసిన సేవలను టాగ్ కేసి చైర్మన్ సరిత ఏడ్మా ప్రశంసించారు. అమెరికాలో తెలుగు సంస్థల తరపున, తెలుగు సమాజం తరపున ఆమె అభినందనలు తెలిపారు.

ఈ సత్కార వేడుకకు తెలుగు ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. సభ ప్రారంభానికి ముందు స్థానిక హిందూ దేవాలయ ప్రధానార్చకుడు శ్రీనివాసాచార్య డాక్టర్ మురళీమోహన్‌కి ఆలయ మర్యాదలతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయ విశేషాలను వివరించి దేవాలయాన్ని చూపించారు.

తెలుగు సినీ రంగంలో మురళీమోహన్ విశిష్ట నటన, నిర్మాతగా సాధించిన విజయాలను సత్కార వేడుకలో సభికులు గుర్తు చేశారు. ప్రజా సేవలో తన నిబద్ధతతో కోట్లాది అభిమానుల మనసుల్లో మురళీమోహన్ స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. భారత ప్రభుత్వం మురళీమోహన్‌ని గుర్తించి పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం యావత్తు తెలుగు సమాజానికి గర్వకారణమని వక్తలు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమానికి నాట్స్ నిర్వహణ మండలి సభ్యుడు విజయ్‌వర్మ కొండ, మురళీమోహన్ కుమార్తె మధుబిందు, అల్లుడు తుమ్మల రంగారావు, ఇతర కుటుంబ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాట్స్ జాతీయ నాయకులు రవి గుమ్మడిపూడి, వెంకట్ మంత్రి, నాట్స్ కాన్సాస్ విభాగ సమన్వయకర్త ప్రసాద్ ఇసుకపల్లి, సంయుక్త సమన్వయకర్త చైతన్య ద్యావనపల్లి పాల్గొన్నారు. టాగ్ కేసి చైర్మన్ సరిత ఏడ్మా, కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి చెవూరు, అధ్యక్షులు మధు గంట, ఉపాధ్యక్షురాలు సరిత రాయన్నగారి, తదితర స్థానిక ప్రముఖులు ఇతర సభ్యులు పాలుపంచుకున్నారు.

ఈ కార్యక్రమానికి శ్రీవిద్య ఇసుకపల్లి, సొనాలికా పడాల వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. చైతాలిక మంత్రి గణేశ స్తోత్రంతో సభను ఆధ్యాత్మికంగా ప్రారంభించారు. చైతన్య ద్యావనపల్లి డాక్టర్ మురళీమోహన్ జీవిత విశేషాలు, సాధించిన విజయాలు, సేవా కార్యక్రమాలను సభకు పరిచయం చేశారు. పలువురు సినీ ప్రముఖులు, నాయకులు దృశ్య సందేశాల ద్వారా మురళీమోహన్‌కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విశ్వమోహన్ అమ్ముల, నిధి రావు, శ్రీవిద్య ఇసుకపల్లి సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది. మంజుల చిట్టెంపల్లి విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం, సొనాలికా పడాల "మహా నటి" ఏకపాత్రాభినయం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమం సాకారం కావడానికి ప్రధాన భూమిక పోషించి రెండు తెలుగు సంస్థలను ఒక తాటిపైకి తీసుకువచ్చి మధుర జ్ఞాపకంగా మలిచిన వెంకట్ మంత్రి, వెంకటేష్‌రావు చదలవాడ, సరిత ఏడ్మా, మధు గంటలను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. నాట్స్ కార్యవర్గ సభ్యులు శ్రీవిద్య ఇసుకపల్లి, మదన్ సానె, సౌజన్యరావు, సాయిరామ్ గండ్రోతుల, విజయ్ రంగిణి, భారతి రెడ్డి, వేణు గారా, శ్రీనివాస్ దామా, గిరి చుండూరు, శ్రీనివాస్ అబ్బూరి, నాగార్జున రెడ్డి, రమణ కారే, నిఖిల్, టాగ్‌కేసి నిర్వహణ మండలి సభ్యులు డాక్టర్ రాజా గోపాల్ రంగినేని, చంద్ర యక్కలి, దివాకర్ చెన్నారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఫణికుమార్ కాశిరెడ్డి, సురేష్ తుమ్మల, విజయ్ కొండి, ప్రవల్లిక హేమంత్ వట్టెం, యమున కళువల్పల్లి, అనిత బెల్లంకొండ, దినేష్ రాయబారపు, ఉదయ్‌కుమార్ అడుదొడ్ల, గౌతమ్ నల్లూరి, అరవింద్ పెంటపాటి, ఉమాకాంత్ పార్సి, తిరుమలకుమార్ ముద్దన, స్వరూప్ కుండేటి, శ్రీధర్ అమ్మిరెడ్డి, నరేంద్ర దుద్దెల, భార్గవ్, శ్రీనివాస్ పెనుగొండ, పాండురంగారావు తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వీరికి తోడుగా సిలికానాంధ్ర మనబడి కాన్సాస్ ప్రతినిధులు రత్నేశ్వర్ మర్రె, శ్రీనివాస్ దామా, శ్రీదేవి గొబ్బూరితో పాటు వారి బృందం కూడా పాల్గొని మురళీమోహన్‌ను అభినందించారు.

అతిథులందరికీ రుచికరమైన విందు భోజనం ఏర్పాటు చేశారు. విశేష సహకారం అందించిన స్టాఫింగ్ ట్రీ సంస్థ, మంత్రి సంస్థ, అట్‌మోస్ట్ కృత్రిమ మేధస్సు సంస్థ, భారతి రెడ్డి భూనివాస నిపుణులు, గిరి చుండూరు, రత్నేశ్వర్ మర్రెలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. భోజన ప్రాయోజకులు బావర్చి, దేశీ బైట్స్, చాయ్ కేఫే, హ్యాష్‌ట్యాగ్ ఇండియా, టచ్ ఆఫ్ ఏషియా, రాజధాని, యువ ఈట్స్, సహకారం అందించిన సరిత రాయన్న మిత్ర బృందం, భార్గవ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. విజయ్ అయినాపురపు, సూర్య రాయరావు ఛాయాచిత్ర, దృశ్యచిత్ర సేవలు, హేమంత్ రూపొందించిన ప్రత్యేక చిత్రాల అలంకరణ వేదిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రంగస్థల సహాయక బృందం, కళాకారులు, స్వచ్ఛంద సేవకులు, దాతలు, వేదికను అందించిన కాన్సాస్ హిందూ దేవాలయ సాంస్కృతిక కేంద్ర ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా టాగ్ కేసి కార్యవర్గ కార్యదర్శి చందన తియాగూర వందన సమర్పణతో ఈ ఘనమైన సత్కార మహోత్సవం మంగళప్రదంగా ముగిసింది.



# ఒమాహాలో అంబరాన్నంటిన ఉగాది సంబరాలు

**ఒమాహా:** నెబ్రాస్కాలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సంబరాలు అంబరాన్నంటాయి. నెబ్రాస్కా తెలుగు సమితి ఆధ్వర్యంలో వెస్ట్‌సైడ్ మిడిల్ స్కూల్‌లో నిర్వహించిన ఈ మహోత్సవం తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టింది. ఇప్పటివరకు ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది దాదాపు పన్నెండు వందల మంది తెలుగు ప్రజలు విచ్చేసి వేడుకను విజయవంతం చేశారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. అలంకరణలు, సంప్రదాయ డెకరేషన్లు, రంగవల్లులు, తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే కళారూపాలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. తెలుగు తల్లిని స్మరింపజేసేలా వేదికను ప్రత్యేకంగా అలంకరించడం వేడుకలకు మరింత శోభ తెచ్చింది.

దాదాపు నలభైకి పైగా సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, స్కిట్స్, జానపద కళారూపాలు సభలో ఉత్సాహాన్ని నింపాయి. చిన్నారుల ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ గాయనీ, గాయకులు అంజనా సౌమ్య, తరుణ్ దోనిపాటి తమ మధుర గానంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

ఉగాది సందర్భంగా టీఎస్‌ఎన్ నిర్వహించిన బ్యాడ్మింటన్, టెన్నిస్, బాస్కెట్‌బాల్, చెస్, పికిల్‌బాల్, క్యారమ్స్ తదితర క్రీడా పోటీల్లో పాల్గొన్న సుమారు 200 మంది క్రీడాకారుల్లో విజేతలకు మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. టీఎస్‌ఎన్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుల ప్రదానోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కమ్యూనిటీకి విశిష్ట సేవలందించిన అమల దుగ్గిరాలకు 'లీడర్‌షిప్–కమ్యూనిటీ ఇంపాక్ట్' విభాగంలో టీఎస్‌ఎన్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందజేశారు. సంస్థకు అంకితభావంతో సేవలందించిన సుందర్ చొక్కరకు 'డిస్టింగ్విష్డ్ సర్వీస్–కమిట్‌మెంట్' విభాగంలో



టీఎస్‌ఎన్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం చేశారు. వారిద్దరినీ ఘనంగా సన్మానించారు. కమ్యూనిటీకి విశిష్ట సేవలందించిన అమల దుగ్గిరాల ప్రత్యేకంగా హాజరై టీఎస్‌ఎన్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తెలుగు సంస్కృతిని ముందుకు తీసుకెళ్లాలని సందేశం ఇచ్చారు.

సంస్థకు అంకితభావంతో సేవలందించిన సుందర్ చొక్కర కూడా ఆనందం వ్యక్తపరుస్తూ ఎన్నో సంవత్సరాల సేవకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానన్నారు. ఇప్పటివరకు ఎన్నో సంవత్సరాలుగా ఉగాది వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన టీఎస్‌ఎన్ బృంద సభ్యులందరినీ అధ్యక్షుడు కొల్లి ప్రసాద్ పేరుపేరునా అభినందించి గౌరవించారు. సంస్థ స్థాపనకు పునాది వేసిన పూర్వ అధ్యక్షులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారి సేవలను నవ యువతరానికి పరిచయం చేయడం సభలో హృద్యమైన ఘట్టంగా నిలిచింది.

ఈ వేడుకల్లో మరో విశేషం టీఎస్‌ఎన్ చరిత్రలో తొలిసారిగా డిజిటల్ మ్యాగజైన్ 'టీఎస్‌ఎన్ తరంగిణి' విడుదల కావడం. తెలుగు భాష, సంస్కృతి, కమ్యూనిటీ సేవలను ప్రతిబింబించే ఈ మ్యాగజైన్‌ను సభలో ఆవిష్కరించగా ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. https://telugusamiti.org/tsn-tarangini/

ముఖ్య అతిథిగా విచ్చేసిన చుండ్రు శ్రీనివాస్ సభనుద్దేశించి మాట్లాడుతూ... విదేశాల్లో తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణకు టీఎస్‌ఎన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. తెలుగు వారంతా ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. టీఎస్‌ఎన్ యూత్ కమిటీ సభ్యులు భవిష్యత్ కార్యక్రమాలపై తమ ప్రణాళికలను సభలో వివరించారు. సంప్రదాయ తెలుగు వంటకాలతో పాటు వివిధ రకాల రుచికరమైన వంటకాలు తెలుగువారిని ఎంతో ఆకట్టుకున్నాయి. జ్యూవెలరీ స్టాళ్లు, ఫుడ్ స్టాళ్లు, వ్యాపార ప్రదర్శనలు సందర్శకులను అలరించాయి. కుటుంబసమేతంగా వచ్చిన వారందరూ స్టాళ్లను ఆస్వాదిస్తూ ఉత్సాహంగా గడిపారు.

ఈసారి ఉగాది వేడుకల్లో తొలిసారిగా భారీ ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. వేదికపై ప్రదర్శితమైన ప్రతి పాట, నృత్యానికి అనుగుణంగా అందమైన బ్యాక్‌గ్రౌండ్ విజువల్స్ ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. సంగీతం, నృత్యాలకు తగ్గట్లుగా మారుతూ వచ్చిన దృశ్యాలు కార్యక్రమాలకు మరింత వైభవాన్ని తీసుకువచ్చాయి. జగదీష్ అందే ఫొటోగ్రఫీ సేవలు అందించగా జగదీష్ వల్లభనేని వీడియోగ్రఫీ నిర్వహించారు. ప్రతి ముఖ్యమైన క్షణాన్ని అద్భుతంగా చిత్రీకరించి ఈ మహోత్సవాన్ని మరింత చిరస్మరణీయంగా తీర్చిదిద్దారు.

ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడంలో టీఎస్‌ఎన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ, టీఎస్‌ఎన్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యులు సమన్వయంతో పని చేశారు. నిర్వహణ, ఆతిథ్యం, అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాల సమన్వయం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. సహకరించిన స్పాన్సర్లు, దాతలు, కమ్యూనిటీ సభ్యులకు టీఎస్‌ఎన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఉగాది సందర్భంగా సేకరించిన నిధులను కమ్యూనిటీ అవసరాల సమయంలో సహాయం అందించే అత్యవసర సహాయక కార్యక్రమాలకు వినియోగిస్తామని తెలిపారు.

టీఎస్‌ఎన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన వాలంటీర్లు, దాతలు, స్పాన్సర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించిన ఈ ఉగాది సంబరాలు ఒమాహా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ప్రస్తుత అధ్యక్షుడు కొల్లి ప్రసాద్ పేర్కొన్నారు.





# చంద్రుడిపై మట్టి పొరలను తెరిచిన విక్రమ్ ల్యాండర్



## మిగిలిపోయిన ఇంధనంతో ఇస్రో అద్భుత ప్రయోగం

ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 మిషన్ మరో కీలక శాస్త్రీయ ఆవిష్కరణకు దారితీసింది. విక్రమ్ ల్యాండర్ చేసిన చిన్న 'హాప్ ఎక్స్‌పెరిమెంట్' చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంత ఉపరితలం గురించి కొత్త వివరాలను బయటపెట్టింది. మిగిలిపోయిన ఇంధనాన్ని ఉపయోగించుకోవాలనే అనూహ్య నిర్ణయంతో ఈ ప్రయోగం చేపట్టారు. చంద్రుడిపై శివశక్తి పాయింట్ వద్ద ఉన్న నేల గతంలో భావించిన దానికంటే చాలా వైవిధ్యమైనదని, సంక్లిష్టమైనదని వెల్లడించే ఒక మైలురాయిగా ఈ ప్రయోగం నిలిచింది ఈ ప్రయోగంలో ల్యాండర్ సుమారు 40 నుంచి 50 సెంటీమీటర్లు పైకి ఎగిరి, కొద్దిదూరం పక్కకు వెళ్లి మళ్లీ సాఫ్ట్‌గా ల్యాండ్ అయింది. ఈ ప్రయోగం వల్ల చంద్రుడి ఉపరితలంపై ఉన్న పై పొర తొలగిపోయి, లోపలి మట్టిని చంద్ర సర్ఫేస్ థర్మోఫిజికల్ ఎక్స్‌పెరిమెంట్ పరికరం పరిశీలించే అవకాశం లభించింది. దీంతో చంద్రుడి మట్టి ఒకేలా కాకుండా పలు పొరలుగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. పైభాగం పొర చాలా మెత్తగా ఉండగా, కింద భాగం మరింత ఘనంగా ఉందని అధ్యయనం తెలిపింది. ఈ సమాచారం భవిష్యత్ చంద్ర మిషన్లకు చాలా కీలకంగా మారనుంది. ముఖ్యంగా నాసా ఆర్టెమిస్ మిషన్ ద్వారా చంద్రుడిపై శాశ్వత స్థావరం ఏర్పాటు చేయాలనే ప్రణాళికలకు ఈ డేటా ఉపయోగపడనుందని నిపుణులు చెబుతున్నారు. 2023 జూలై 14న ప్రయోగించిన చంద్రయాన్ 3, చంద్రుని దక్షిణ ధృవం ఉపరితలంపై సురక్షితంగా ల్యాండ్ అయి ప్రపంచాన్ని అబ్బురపరిచింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన మొట్ట మొదటి దేశంగా భారత్ నిలిచింది.

# ప్రభుత్వ భూములు పొందిన
# ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం తప్పనిసరి



## సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ భూములను రాయితీ ధరలకు పొందిన ప్రైవేట్ ఆస్పత్రులు ఆర్థికంగా బలహీన వర్గాలకు తప్పనిసరిగా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో రోగులకు ఉచిత చికిత్స అమలు విషయంలో కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ 51 ఆస్పత్రుల్లో కేవలం నాలుగు ఆస్పత్రులే నిబంధనలు పాటిస్తున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రైవేట్ ఆస్పత్రులు తమ ఇన్‌పేషెంట్ విభాగంలో 10 శాతం, అవుట్‌పేషెంట్ విభాగంలో 25 శాతం వరకు ఉచిత చికిత్స అందించడం తప్పనిసరని మరోసారి స్పష్టం చేసింది. 2018లో ఇచ్చిన తీర్పును సమర్థవంతంగా అమలు చేయడానికి స్పష్టమైన ఎూరా రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. న్యాయస్థానం తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన 51 ఆస్పత్రుల్లో మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వేంకటేశ్వర, మూల్ చంద్ హాస్పిటల్స్ ఉన్నాయి.

### 23న ఉన్నతస్థాయి సమావేశం..

కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలిన ఆస్పత్రులపై గతంలో ధిక్కరణ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడైంది. ఈ అంశంపై ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మే 23వ తేదీన ఢిల్లీ సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. 'యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ మూల్‌చంద్ ఖైరతీ రామ్ ట్రస్ట్' కేసులో జస్టిస్‌ప్రశాంత్ కుమార్ మిశ్రా,



# రైళ్లలో అగ్ని ప్రమాదాల వెనుక భారీ కుట్ర

## అసాంఘిక శక్తుల ప్రమేయం ఉందని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడి

రైళ్లలో ఇటీవల జరిగిన వరుస అగ్నిప్రమాదాలు జరగడం వెనుక కుట్ర ఉందని రైల్వే శాఖ తెలిపింది. అసాంఘిక శక్తుల ప్రమేయం ఇందులో ఉందని తమ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైనట్టు పేర్కొంది. రాజస్థాన్‌లోని అమర్‌పుర, కోటా, బీహార్‌లోని ససరాం, బెంగాల్‌లోని హౌరాలో నాలుగు వేర్వేరు రైళ్లలో ఇటీవల మంటలు చెలరేగాయి. ఈ ఘటనలపై ఆర్‌పీఎఫ్ దర్యాప్తు జరపడంతో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. వరుస అగ్నిప్రమాద ఘటనలపై రైల్వే శాఖ బుధవారంనాడు అధికారిక ప్రకటన విడుదల చేసింది. అమరపుర ఘటనలో బెడ్డింగ్ మెటీరియల్‌కు నిప్పు పెట్టారని తెలిపింది. హౌరాలో పెట్రోల్‌లో ముంచిన క్లాత్‌ను మంటల్లో తగులబడిన బోగీ బాత్‌రూమ్‌లో గుర్తించామని పేర్కొంది. కోటాలోని రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలులో కూడా బాత్‌రూమ్ నుంచి మంటలు మొదలయ్యాయని, ససరాంలో ఖాళీ బోగీలో గుర్తుతెలియని వ్యక్తి మండే వస్తువును విసిరినట్టు తమ దర్యాప్తులో తేలిందని వివరించింది. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కనిపించినా రైల్వే హెల్ప్‌లైన్ నెంబర్ 139కు సమాచారం ఇవ్వాలని రైల్వే శాఖ విజ్ఞప్తి చేసింది.

# అన్నాడీఎంకేతో ఎలాంటి పొత్తులూ లేవు!

## టీవీకే స్పష్టీకరణ



అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించనున్నారనే ఊహాగానాలను తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం తోసిపుచ్చింది. తమ ప్రభుత్వానికి అన్నాడీఎంకేతో ఎలాంటి పొత్తులు లేవని స్పష్టం చేసింది. అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకుంటే ప్రభుత్వానికి మద్దతు కొనసాగించే విషయాన్ని పునరాలోచిస్తామంటూ సీపీఎం హెచ్చరికల నేపథ్యంలో టీవీకే తాజా వివరణ ఇచ్చింది. సీపీఎం, వీసీకేతో సహా మూడు పార్టీలను ప్రభుత్వంలో చేరాల్సిందిగా ఆహ్వానించిన విషయాన్ని టీవీకే నేత, ప్రజాప్రసులు, క్రీడా శాఖ మంత్రి ఆధవ్ అర్జున గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం వారం రోజుల సస్పెన్స్‌కు తెరదించుతూ సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీలు టీవీకేకు మద్దతు ప్రకటించాయి. అయితే అసెంబ్లీలో ప్రభుత్వ బలపరీక్షకు అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలు మద్దతు ప్రకటించడంతో ఆ వర్గానికి ప్రభుత్వంలో చోటు కల్పిస్తారనే ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అన్నాడీఎంకే వర్గం ఎమ్మెల్యేలను మంత్రివర్గంలోకి తీసుకోవాలని టీవీకే ప్రభుత్వం నిర్ణయిస్తే ఆ పార్టీ ప్రభుత్వానికి ఇచ్చిన మద్దతుపై పునరాలోచన చేస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం ఇటీవల హెచ్చరించారు. డీఎంకే, అన్నాడీఎంకేకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచ్చారని, అన్నాడీఎంకే సపోర్ట్ తీసుకున్నా, అన్నాడీఎంకే ప్రభుత్వం కొనసాగించాలనుకున్నా ప్రజా తీర్పును వమ్ము చేసినట్టేనని అన్నారు. తమిళనాడు మరోసారి ఎన్నికలకు సిద్ధంగా లేకపోవడం, గవర్నర్ పాలన ద్వారా బీజేపీ దొడ్డిదారిన తమిళనాడులో అడుగుపెట్టడం ఇష్టంలేకనే తాము టీవీకేకు మద్దతివ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు.




# టెట్రా ప్యాక్‌లు, సాచెట్లలో వోడ్కా లిక్కర్ విక్రయాలపై నిషేధం విధించాలి

## కేంద్రానికి సుప్రీం కోర్టు ఆదేశం

చిన్న పిల్లలు తాగే ఫ్రూట్ జ్యూస్‌లు, మిల్క్ షేక్‌ల తరహాలో టెట్రా ప్యాక్‌లు, సాచెట్లలో వోడ్కా లిక్కర్‌ను విక్రయించడంపై సుప్రీంకోర్టు బుధవారం తీవ్ర ఆక్షేపణ తెలిపింది. ఇది వినియోగదారులను, అభం శుభం తెలియని చిన్నారులను తప్పుదారి పట్టించడమే అవుతుందని పేర్కొంది. ఇది 'మోసపూరితం' అని పేర్కొంటూ దీనిపై వివరణ ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వానికి, పలు రాష్ట్రాల ఎక్సైజ్ శాఖలకు నోటీసులు జారీ చేసింది. కమ్యూనిటీ ఎగైనెస్ట్ డ్రంకెన్ డ్రైవింగ్ అనే స్వచ్ఛంద సంస్థ వేసిన పిటిషన్‌పై సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ నోటీసులు ఇచ్చింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది విపిన్ నాయిర్ తన వాదన వినిపిస్తూ, ఇలాంటి చాలా ఆల్కహాల్ ఉత్పత్తులపై హెచ్చరికలు ఉండటం లేదన్నారు. పొగాకు తరహాలో వార్నింగ్ హెచ్చరికలు లేకపోవడం వల్ల ఇవి పండ్ల రసాల్లా కనిపిస్తాయని, కానీ అందులో ఉండేది మాత్రం వోడ్కా అని చెప్పారు. టెట్రా ప్యాకింగ్ సాధారణంగా చిన్నపిల్లలు తాగే పండ్లరసాలు, పాల ఉత్పత్తులకు వాడతారని, ఫ్రూట్ జ్యూస్‌లను పోలినట్టు ఉండటంతో చిన్నారులు జ్యూస్ అనుకుని తాగే ప్రమాదం ఉందని అన్నారు. ఇలాంటి ప్యాకేజ్‌ల్లో మద్యం అమ్మకాలపై నిషేధం విధిస్తూ యూనిఫాం పాలసీ రూపొందించేలా కేంద్రానికి, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలివ్వాలని అత్యున్నత న్యాయస్థానాన్ని విపిన్ నాయర్ కోరారు. మద్యం వ్యాపారులు ఖర్చు తగ్గించుకోవడానికి, రవాణా సులువుగా ఉండేందుకు గ్లాస్ బాటిల్లకు బదులుగా టెట్రా ప్యాక్‌లు వాడుతున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఇలాంటి ప్యాక్‌లతో వోడ్కా అమ్మకాలు జరపడం మద్యం వినియోగాన్ని, డ్రంక్ అండ్ డ్రైవ్‌ను ప్రోత్సహించడమే అవుతుందని, రాష్ట్రాల సరిహద్దుల వెంబడి స్మగ్లింగ్‌కు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇలాంటి ఉత్పత్తులను మార్కెట్ చేయడం, డిజైన్ చేసే విధానం వినియోగదారులను తప్పుదారి పట్టించేలా ఉందని వాదించారు. ఇరువైపు వాదనల విన్న కోర్టు ఇలాటి మోసపూరిత విక్రయాలు ప్రజారోగ్యానికి ముప్పని భావిస్తూ కేంద్రం, రాష్ట్రాలకు నోటీసులు ఇచ్చింది. టెట్రా ప్యాకెట్లలో మద్యం అమ్మకాలు పెరుగుతుండటంపై 2025 నవంబర్‌లో సుప్రీంకోర్టు విమర్శలు చేసింది. వీటి ప్యాకేజీ ఫ్రూట్ జ్యూస్ కార్టన్లను పోలి ఉందని పేర్కొంది.

# గ్రీన్ టెక్నాలజీ, ఇన్నోవేషన్‌లో వ్యూహాత్మక భాగస్వామ్యం

## నార్డిక్ దేశాల అధినేతలు, ప్రధాని మోదీ భేటీలో నిర్ణయం

ఓస్లో: భవిష్యత్తులో కీలకం కానున్న గ్రీన్ టెక్నాలజీ, సృజనాత్మక ఆవిష్కరణల అంశంలో నార్డిక్ దేశాలు, భారత్ కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ముఖ్యంగా పర్యావరణహిత ఇంధనం, సుస్థిర అభివృద్ధి, సృజనాత్మక ఆవిష్కరణలు, సరికొత్త సాంకేతికతలు కేంద్రంగా సహకరించుకోవాలని అవగాహనకు వచ్చాయి. ఈ మేరకు మంగళవారం నార్వేలోని ఓస్లోలో జరిగిన భారత్–నార్డిక్ దేశాల మూడో శిఖరాగ్ర సదస్సు అనంతరం సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఉత్తర యూరప్, ఉత్తర అట్లాంటిక్ ప్రాంతంలో సాంస్కృతికంగా సారూప్యమున్న డెన్మార్క్, ఫిన్లాండ్, ఐస్‌ల్యాండ్, నార్వే, స్వీడన్ దేశాలను నార్డిక్ దేశాలుగా వ్యవహరిస్తారు. ఇంతకుముందు 2018, 2022లో నార్డిక్–భారత్ సదస్సులు జరిగాయి. తాజాగా ఓస్లోలో జరిగిన మూడో సదస్సులో ఐస్‌ల్యాండ్, ఫిన్లాండ్, డెన్మార్క్, నార్వే, స్వీడన్ ప్రధానులు క్రిస్ట్రన్ ఫ్రోస్టడోటిర్, పెట్టెరి ఓర్పో, మెట్ ఫ్రెడరిక్సన్, జోనాస్ గర్ స్టోర్, ఉల్ఫ్ క్రిస్టెర్సన్, భారత ప్రధాని మోదీ పాల్గొని కీలక అంశాలపై చర్చించారు. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో అంతర్జాతీయంగా నియమాల ఆధారంగా వ్యవస్థలు కొనసాగే విధంగా భారత్, నార్డిక్ దేశాలు కలిసి పనిచేస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉక్రెయిన్ అయినా, పశ్చిమాసియా అయినా సంఘర్షణలకు త్వరిత పరిష్కారం, శాంతి ప్రయత్నాల కోసం మద్దతు ఇస్తామని చెప్పారు. గత పదేళ్లలో నార్డిక్ దేశాల నుంచి భారత్‌కు పెట్టుబడులు 200 శాతం పెరిగాయని.. ఇది అటు భారత్‌కు, అటు నార్డిక్ దేశాల ఆర్థిక అభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడిందన్నారు.



నార్వే, ఐస్‌ల్యాండ్‌లతో వాణిజ్యఒప్పందాలు కుదుర్చుకోబోతున్నామని తెలిపారు.

**నార్డిక్, హిందీ.. అచ్చమైన 'సంబంధం'!**

నార్డిక్ దేశాలు, భారత్ వేర్వేరు భాషలు మాట్లాడుతున్నా.. వీటి మధ్య సహజ సంబంధం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. హిందీలోని 'సంబంధ్' అనే పదానికి బంధం, అనుబంధం అని అర్థమని.. నార్డిక్ భాషల్లోనూ 'సంబంద్' అనే పదానికి ఇవే అర్థాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇది పదాల మధ్య పోలిక మాత్రమేకాదని.. నార్డిక్ దేశాలు, భారత్ మధ్య అనుబంధానికి గుర్తు అని వ్యాఖ్యానించారు.

# రష్యా చమురు కొనుగోలుకు అమెరికా ఓకే

వాషింగ్టన్: రష్యా నుంచి ముడి చమురు కొనుగోలుపై విధించి న ఆంక్షల సడలింపును మరో నెల పొడిగిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. మే 16 వరకు ఉన్న ఈ సడలింపును వచ్చే జూన్ 17 వరకు పొడిగిస్తున్నట్లు అమెరికా ట్రెజరీ శాఖ సోమవారం ఆర్డర్‌ను జారీ చేసింది. ఇంధన సంక్షోభం ఎదుర్కొంటున్న దేశాలకు మద్దతుగా మరో 30 రోజులు ఆంక్షల సడలింపును పొడిగించినట్లు యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో రష్యా నుంచి ముడి చమురు కొనుగోలుపై గతంలో ఇచ్చిన మినహాయింపులు శనివారంతో ముగిశాయి. ఈ నేపథ్యంలో అమెరికా తాజాగా ఆ మినహాయిం పులను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.



# ప్రధాని మోదీపై జాత్యహంకార కార్టూన్

## నార్వే పత్రికపై జనాగ్రహం

నార్వే: నార్వేకు చెందిన ఒక పత్రిక ఇటీవల తన వలసవాద భావజాలాన్ని నిస్సిగ్గుగా ప్రదర్శించింది. ప్రధాని మోదీపై జాత్య హంకార పూరిత కార్టూన్‌ను ప్రచురించి తన దుర్బుద్ధిని బయట పెట్టుకుంది. పాతకాలం నాటి భావజాలాన్ని తాము వదులుకోలేమ ని రుజువు చేసుకున్న ఆఫ్టెన్‌పోస్టెన్ పత్రికపై ప్రస్తుతం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోదీపై వ్యాసంతో పాటు ఈ కార్టూన్‌ను ప్రచురించింది. ఒక తెలివైన, విసిగించే వ్యక్తి అన్న శీర్షికను జోడించింది. ఈ కార్టూన్‌పై నెట్టింట జనాగ్రహం పెల్లుబుకుతోంది. పత్రిక తీరును అనేక మంది దుయ్యబట్టారు. పాత కాలం నాటి వలసవాద భావజాలం నిండిన వ్యాసాన్ని ప్రచురించారని ఆరోపించారు. విదేశీ



ద్వేషం నింపుకున్న ఈ కార్టూన్ అవమానకరమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐరోపాలో ఒక ప్రధాన పత్రిక ఇలాంటి వ్యాసాన్ని ప్రచురించడం దారుణమని వ్యాఖ్యానించారు. వలసవాద భావజాలం నుంచి ఇప్పటికీ ఐరోపా వారు బయటపడలేకపోతున్నారని కొందరు విదేశీయులు కూడా విమర్శించారు. 'ఇది జర్నలిజం కాదు. విశ్లేష ణ ముసుగు తొడుక్కున్న జాత్యహంకారం, భారత్ ఎదుగుదలను చూసి ఓర్వలేక వారు తమ తాతల నాటి ధోరణులను మళ్లీ ప్రదర్శిస్తున్నారు. వారు వేసుకున్న మాస్కు ప్రతిసారీ ఇలా తొలగిపోయి అసలు రంగు బయటపడుతోంది' అని ఒక వ్యక్తి కామెంట్ చేశారు. ప్రధాని మోదీ విషయంలో ఒక నార్వే మహిళా జర్నలిస్టు వ్యవహరించిన తీరుపై ఇప్పటికే వివాదం రగులుతున్న విషయం తెలిసిందే.

# ఏఐతో ఉద్యోగ సంక్షోభం

**- ఆంత్రోపిక్ సీఈవో**



వాషింగ్టన్: కృత్రిమ మేధ(ఏఐ) కారణంగా తీవ్ర ఉద్యోగ సంక్షోభం రానుందని అమెరికాకు చెందిన ప్రముఖ ఏఐ కంపెనీ ఆంథ్రోపిక్‌కు సీఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న డారియో అమొ డెయ్ హెచ్చరించారు. ఏఐ వేగంగా అభివృద్ధి చెందుతోందని, దీని ప్రభావం తొలుత ప్రవేశ స్థాయి (ఎంట్రీ లెవల్) ఉద్యోగా లపై ఉంటుందని చెప్పారు. రెండేళ్ల క్రితం ఏఐ హైస్కూలు విద్యార్థి స్థాయిలో ఉండగా, ఇప్పుడు కాలేజీ విద్యార్థి స్థాయికి ఎదిగిందని చమత్కరించారు. ఉద్యోగాల కల్పన దృష్ట్యా ఏఐ వినియోగాన్ని తగ్గించవచ్చు కదా అన్న సూచనలు వస్తున్నాయ ని, కానీ చైనాతో ఉన్న తీవ్రమైన పోటీ కారణంగా అది సాధ్యం కాదని అన్నారు.

# ట్రంప్‌నకు సొంత పార్టీ సెనేటర్ల షాక్

అమెరికా: ఇరాన్‌పై దాడులకు దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై సొంతపార్టీలో రగులుతున్న అసంతృప్తి తొలి సారిగా సెనేట్‌లో పెల్లుబికింది. ట్రంప్ యుద్ధ చర్యలను కట్టడి చేసే వార్ పవర్స్ తీర్మానానికి అనుకూలంగా అధికార రిపబ్లికన్ పార్టీకి చెందిన నలుగురు సెనేటర్లు ఓటు వేశారు. దీంతో, 50–47 మెజారిటీతో ఈ తీర్మానానికి మంగళవారం సెనేట్ ఆమో దం లభించింది. తీర్మానాన్ని వ్యతిరేకించాలన్న ట్రంప్ అభ్యర్థనను తోసిపుచ్చుతూ రిపబ్లికన్ సెనేటర్లు అనుకూల ఓటు వేశారు. కెంటకీకి చెందిన రిపబ్లికన్ పార్టీ సెనేటర్ రాండ్ పాల్, మెయిన్ సెనేటర్ సుసన్ కోలిన్స్, అలాస్కా సెనేటర్ లీసా ముర్కోవస్కీ, లూసియానా సెనేటర్ బిల్ క్యాసిడీ ఈ తీర్మానికి మద్దతు తెలిపారు. మరో ముగ్గురు రిపబ్లికన్ సెనేటర్లు ఓటింగ్ కు గైర్హాజరయ్యారు. అంతేకాకుండా, డెమోక్రటిక్ పార్టీకి చెంది న జాన్ ఫెటర్‌మన్ (పెన్సిల్వేనియా) మాత్రం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు. సభలో ఈ స్థాయిలో క్రాస్ ఓటింగ్ జరడంతో అధికార పార్టీలో అసంతృప్తికి అద్దం పడుతోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గతంలో ఇలాంటి తీర్మానాలను వ్యతిరేకించిన సెనేటర్ క్యాసిడీ ఈసారి మద్దతు తెలపడం అక్కడి రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఇరాన్‌పై దాడుల విషయంలో అమెరికా ప్రభుత్వం చట్టసభలకు పూర్తి సమాచారం ఇవ్వకుండా అంధకారంలో ఉంచిందని క్యాసిడీ సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు. ట్రంప్ సొంత పార్టీలోనే చీలిక మొదలైందనేందుకు ఇది నిదర్శనమని కొందరు డెమోక్రటిక్ పార్టీ నేతలు కామెంట్ చేశారు. లోడ్ చేసిన గన్నుతో ఆటలాడే చిన్నపిల్లాడిలా ట్రంప్ తీరు ఉందని సెనేట్ ఓటింగ్‌కు మునుపు డెమోక్రటిక్ పార్టీ సెనేటర్ చక్ షూమర్ వ్యాఖ్యానించారు.

# ఆ దేశాలు చెబితే యుద్ధం ఆపా!



వాషింగ్టన్: ఇరాన్‌పై మళ్లీ యుద్ధం మొదలుపెట్టడానికి సన్నద్ధమయ్యామని, ఒక గంటలో దీనిపై నిర్ణయం తీసుకుం టామనగా యూఏఈ, ఖతార్, ఇతర దేశాల విజ్ఞప్తితో ఆగిపో యానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. లేకపోతే ప్రస్తుతం తీవ్రస్థాయిలో దాడులు జరుగుతూ ఉండేవని పేర్కొన్నా రు. అమెరికా అధ్యక్ష నివాసం శ్వేతసౌధం వద్ద మీడియాతో ట్రంప్ మాట్లాడారు. "నేను దాడికి సిద్ధమయ్యానని తెలిసి మధ్యవర్తిత్వం వహిస్తున్న సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్ ప్రతినిధులు నాకు కాల్ చేశారు. గత రెండు రోజులుగా ఇరాన్ నేతలతో చర్చల్లో మంచి పురోగతి వచ్చిందని చెప్పారు. మరో రెండు, మూడు రోజులు సమయమిస్తే.. అవి ఆమోదయోగ్య ఒప్పందానికి మార్గం వేయవచ్చని వివరించారు. అయినా వారికి కొంత సమయమే ఇచ్చా. ఏ క్షణమైనా పూర్తి స్థాయిలో దాడికి సిద్ధంగా ఉండాలని రక్షణ మంత్రి, సైన్యాధికా రులను ఇప్పటికే ఆదేశించానని ట్రంప్ చెప్పారు. ఇరాన్ ఒప్పందానికి రాకుంటే.. ఇక ఎప్పుడనేది కచ్చితంగా చెప్పలేనని, కానీ త్వరలోనే భారీస్థాయిలో దాడులు చేపడతామని పేర్కొన్నా రు. అయితే చర్చలు, ఒప్పందం అంశంలో ఇన్నాళ్లు కీలక మధ్యవర్తిగా వ్యవహరించిన పాకిస్థాన్ పేరును ట్రంప్ ఏమాత్రం ప్రస్తావించకపోవడం గమనార్హం.

## నార్వే మహిళా జర్నలిస్ట్ సోషల్ మీడియా అకౌంట్స్‌పై వేటు



నార్వే: భారత్‌లో మీడియా స్వేచ్ఛపై తన ప్రశ్నలకు ప్రధాని మోదీ బదులివ్వలేదంటూ కలకలం రేపిన నార్వే మహిళా జర్నలిస్టు హెలె లెంగ్ స్వెండ్సన్ సోషల్ మీడియా అకౌంట్స్‌పై వేటు పడింది. తన ఇన్స్టా, ఫేస్‌బుక్ అకౌంట్స్ సస్పెన్షన్‌కు గురైనట్టు ఆమె ఎక్స్ వేదికగా వెల్లడించారు. పత్రికా స్వేచ్ఛ కోసం తాను ఈ చిన్న మూల్యాన్ని చెల్లించేందుకు సిద్ధమేనని కూడా అన్నారు. అయితే ఇలాంటిది తాను గతంలో ఎన్నడూ చూడలేదని కూడా వ్యాఖ్యానించారు. 'నేను భారతీయుల ప్రశ్నలకు సమాధా నం ఇద్దామనే అనుకున్నా. కానీ ఇందులో కాస్త జాప్యం జరగ నుంది. నా అకౌంట్స్‌పై సస్పెన్షన్‌ను ఎత్తేస్తారనే ఆశిస్తున్నా' అని ఆమె తన పోస్టులో రాసుకొచ్చారు. నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌తో కలిసి సంయుక్త ప్రకటన అనంతరం ప్రధాని మోదీ తిరిగెళుతున్న సమయంలో స్వెండ్సన్ ప్రధాని మోదీని మీడియా స్వేచ్ఛపై ప్రశ్నించే ప్రయత్నం చేశారు. అయితే, ప్రధాని మోదీ మాత్రం నార్వే ప్రధానితో కలిసి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని ఆమె ఎక్స్‌లో పోస్టు చేస్తూ తన ప్రశ్నకు బదులేదని ప్రశ్నించారు. స్వెండ్సన్ ప్రశ్నలకు విదేశాంగ శాఖ సెక్రటరీ సిబి జార్జ్ జవాబిచ్చారు. స్వేచ్ఛ, భావవ్యక్తీకరణ భారత రాజ్యాంగ విలువలని అన్నా రు. ప్రపంచంలోని అనేక దేశాలకు భారత్ విశ్వసనీయ భాగ స్వామిగా ఉందని అన్నారు. భారతదేశ స్థాయి ఏమిటనే దానిపై కొందరికి అవగాహన లేదని కూడా అన్నారు. హక్కుల ఉల్లంఘ నలు గురైన వారు భారత కోర్టులను ఆశ్రయించే స్వేచ్ఛ ఉందని అన్నారు. ఈ ఉదంతంతో స్వెండ్సన్ పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. అనేకమంది ఆమెపై విమర్శలు ఎక్కు పెట్టారు. ఆమె చైనా తాబేదారు అని మండిపడ్డారు.

# 82ఏళ్ల వయసులో.. బిల్లీ జీన్‌కు డిగ్రీ



లాస్ ఏంజెలెస్: టెన్నిస్ సుదీర్ఘ కెరీర్లో ఎన్నో ఘనతలు సాధించిన అమెరికా దిగ్గజం బిల్లీ జీన్ కింగ్ 82 ఏళ్ల వయసులో వార్తల్లో నిలిచింది. ఈసారి ఆటతో కాదు చదువుతో... బిల్లీ జీన్ పట్టభద్రురాలైంది. యూనివర్సిటీలో చేరిన 65 సంవత్సరాలకు డిగ్రీ సంపాదించింది. 1961లో కాల్ స్టేట్ యూనివర్సిటీలో బిల్లీ జీన్.. బ్యాచ్లర్ ఆఫ్ హిస్టరీ కోర్సులో చేరింది. అదే ఏడాది వింబుల్డన్ డబుల్స్ టైటిల్ గెలిచింది. అప్పటి నుంచి టెన్నిస్‌పైనే పూర్తిగా దృష్టి సారించాలనే ఉద్దేశంతో చదువుకు దూరమైంది. కెరీర్లో సింగిల్స్, డబుల్స్ కలిపి 30 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచింది. ఇన్నేళ్ల తర్వాత బిల్లీ జీన్ వర్చువల్ డిగ్రీని పూర్తి చేసి పట్టా అందుకుంది. "ఎట్టకేలకు చదువులో డిగ్రీ సంపాదించాను. వయసు ఎంతైనా.. సాధించాలనే తపన ఉంటే అనుకున్నది. పొందొచ్చు" అని బిల్లీ జీన్ తెలిపింది. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో పురుషులతో సమానంగా మహిళలకు కూడా ప్రైజ్ మనీ ఉండాలని బిల్లీ జీన్ పోరాటం చేసింది.

# ఐపీఎల్ ఆదాయంలోనూ కోహ్లీనే కింగ్

### రూ.19వేల కోట్లతో నెం.1 ఫ్రాంచైజీగా కేకేఆర్




ముంబై: ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు, శతకాలు వంటి రికార్డులు సృష్టించిన క్రికెట్ కింగ్ విరాట్ కోహ్లీ ఈ మెగా లీగ్‌లో మరో ఘనత సాధించాడు. లీగ్ చరిత్రలోనే అత్యధిక ఆదాయం గడించిన క్రికెటర్‌గా సరికొత్త రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ మొదలైనప్పటి నుంచి ఆర్‌సీబీ ఫ్రాంచైజీతోనే ఉన్న విరాట్ ఇప్పటివరకు అందరికంటే ఎక్కువగా రూ. 230 కోట్ల ఆదాయాన్ని ఆర్జించినట్టు 'ఫనాటిక్ స్పోర్ట్స్–హరున్' అనే సంస్థ విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. కోహ్లీ తర్వాతి స్థానాల్లో రోహిత్ శర్మ (రూ. 227.2 కోట్లు), ఎంఎస్ ధోనీ (రూ. 200 కోట్లు) నిలిచారు.

కాగా లీగ్‌లోని మొత్తం 10 ఐపీఎల్ ఫ్రాంచైజీల ఉమ్మడి విలువ ప్రస్తుతం రూ. 1.63 లక్షల కోట్లుగా ఉందని ఈ నివేదిక పేర్కొంది. ఇందులో షారూఖ్ ఖాన్‌కు చెందిన కోల్‌కతా నైట్‌రైడర్స్ రూ. 19,200 కోట్ల పైచిలుకు మొత్తంతో అత్యంత విలువైన ఫ్రాంచైజీగా నిలవగా.. ఐదేసి ట్రోఫీలు గెలిచిన ముంబై ఇండియన్స్ (రూ. 18,400 కోట్లు), చెన్నై సూపర్‌కింగ్స్ (రూ. 18,400 కోట్లు) సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాయి. ప్రస్తుత సగటు ఐపీఎల్ జట్టు విలువ 1.8 బిలియన్ డాలర్ల నుంచి 2032 నాటికి 15 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని ఈ నివేదిక అంచనా వేసింది.

# ప్లే ఆఫ్స్ రేసులో కేకేఆర్

## ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం



కోల్‌కతా: ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఐపీఎల్ 2026 లీగ్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ 4 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. టోర్నమెంట్‌లో నిలవాలంటే కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో కేకేఆర్ బ్యాటర్లు, బౌలర్లు సమిష్టిగా రాణించి జట్టుకు విజయాన్ని అందించారు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న కేకేఆర్ మ్యాచ్‌కు ముందు పడిన భారీ వర్షం కారణంగా పిచ్ చాలా సమయం పాటు కవర్ల కింద ఉండిపోయింది. వాతావరణం మేఘావృతంగా ఉండటంతో టాస్ గెలిచిన కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్‌పై ఉన్న తడిని కేకేఆర్ బౌలర్లు అద్భుతంగా ఉపయోగించుకున్నారు. పవర్‌ప్లేలోనే కుప్పకూలిన ముంబై టాప్ ఆర్డర్ తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్‌కు కేకేఆర్ పేసర్లు ఆదిలోనే కోలుకోలేని దెబ్బ తీశారు. ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ బౌలింగ్‌లో విజృంభిస్తూ కేవలం మూడు బంతుల వ్యవధిలో ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (6), నమన్ ధీర్ (0)లను పంపించేశాడు. మరోవైపు లెఫ్ట్ ఆర్మ్ పేసర్ సౌరభ్ దూబే.. ప్రమాదకరమైన సూర్యకుమార్ యాదవ్ (15) వికెట్ పడగొట్టాడు. రోహిత్ శర్మ సైతం 15 పరుగులకే పరిమితమయ్యాడు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి ముంబై 41 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో పడింది. చివరి ఓవర్లలో బోష్ మెరుపులు మిడిల్ ఓవర్లలో సునీల్ నరైన్ కేవలం 13 పరుగులిచ్చి హార్దిక్ పాండ్యా (26) కీలక వికెట్ తీయడమే కాకుండా ముంబైని బాగా కట్టడి చేశాడు. తిలక్ వర్మ 32 బంతుల్లో 20 పరుగులు చేసి ఇబ్బందిపడ్డాడు. అయితే ఆఖర్లో ముంబై ఆల్‌రౌండర్ కార్బిన్ బోష్ కేవలం 18 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 32 పరుగులు చేసి జట్టుకు ఊపిరిలూదాడు. దీనికితోడు కార్తీక్ త్యాగి వేసిన చివరి ఓవర్లో వచ్చిన పరుగులతో ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 147 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది.

148 పరుగుల మోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన కేకేఆర్‌కు ప్రారంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ఫిన్ అలెన్ (8) త్వరగానే అవుట్ కాగా.. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన అజింక్య రహానే (21), కామెరాన్ గ్రీన్ (4)లను ముంబై బౌలర్ కార్బిన్ బోష్ వరుస ఓవర్లలో అవుట్ చేసి మ్యాచ్‌ను ముంబై వైపు తిప్పాడు. కేకేఆర్ 54 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడింది. బోష్ అటు బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్‌లోనూ 3 వికెట్లు తీసి ముంబై పోరాటాన్ని ముందుండి నడిపించాడు. పాండే, పావెల్ భాగస్వామ్యం.. రింకూ సింగ్ ఫినిషింగ్ దశలో అనుభవజ్ఞుడైన బ్యాటర్ మనీష్ పాండే (33 బంతుల్లో 45 పరుగులు, 6 ఫోర్లు), రోవ్‌మన్ పావెల్ (30 బంతుల్లో 40 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) బాధ్యతాయుతంగా ఆడి 4వ వికెట్‌కు కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరిద్దరూ కేకేఆర్‌ను విజయానికి చేరువ చేశారు. చివర్లో జస్ప్రీత్ బుమ్రా మనీష్ పాండేను బోల్డ్ చేసినప్పటికీ.. రింకూ సింగ్ (9 నాటౌట్) క్రీజులోకి వచ్చి బౌండరీతో మ్యాచ్‌ను ముగించాడు. కేకేఆర్ 18.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 148 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది.

# క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసి చరిత్ర సృష్టిస్తాడు


## వైభవ్ సూర్యవంశీపై కుంబ్లే ప్రశంసలు



న్యూఢిల్లీ: టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై.. మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే ప్రశంసలు కురిపించారు. విండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసే సత్తా వైభవ్‌కు ఉన్నట్లు చెప్పారు. సూర్యవంశీ తన బ్యాటింగ్ శైలితో ఆకట్టుకుంటున్నట్టు తెలిపారు. ఐపీఎల్‌లో ఓ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉన్నది. అయితే ఆ రికార్డును సూర్యవంశీ అధిగమిస్తాడని కుంబ్లే అభిప్రాయపడుతున్నారు. మంగళవారం లక్నోతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆరు సిక్సర్లు కొట్టాడు. దీంతో ఇప్పటివరకు ఈ సీజన్‌లో సూర్యవంశీ 53 సిక్సర్లు బాదాడు. అయితే గతంలో క్రిస్‌గేల్ ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధికంగా 59 సిక్సర్లు బాదాడు. ఇక ఆ సిక్సర్ల రికార్డును బ్రేక్ చేసే అవకాశం సూర్యవంశీకి ఉన్నట్లు కుంబ్లే పేర్కొన్నారు. ఆర్ఆర్ జట్టుకు లీగ్ దశలో మరో మ్యాచ్ ఆడనున్నది, ఒకవేళ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తే, అప్పుడు గేల్ రికార్డును కచ్చితంగా సూర్యవంశీ బ్రేక్ చేస్తాడని కుంబ్లే అన్నారు.

వైభవ్‌కు సిక్సర్లు కొట్టే సత్తా ఉందని, అతను కవర్ మీదుగా చాలా ఈజీగా సిక్సర్ కొడుతున్నాడని, దిగ్వేశ్ రాథీ బౌలింగ్‌లో పలుమార్లు ఆ షాట్ ఆడాడనని, ఆ ట్యాలెంట్‌ను పొగిడేందుకు తనకు మాటలు రావడం లేదని కుంబ్లే అన్నారు. చాలా స్పెషల్ ట్యాలెంట్ ఉందని చెప్పారు. అతని మైండ్‌సెట్ కూడా చాలా భిన్నంగా ఉందని, మాట్లాడిన ప్రతిసారీ చాలా పరిపక్వతతో మాట్లాడినట్లుగా ఉంటుందన్నారు. చిన్న వయసులోనే అతను పెద్ద స్టార్ అయిపోయాడని, కానీ చాలా ఒదిగా ఉంటున్నాడని, అంటే చాలా సుదీర్ఘమైన కెరీర్‌కు అతను సిద్ధమైనట్లు తెలుస్తోందని కుంబ్లే అభిప్రాయపడ్డారు.

# ఐపీఎల్ క్రికెట్ టికెట్ మోసాలపై సైబర్ సెక్యూరిటీ హెచ్చరిక




హైదరాబాద్: తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో క్రికెట్ అభిమానులకు పలు సూచనలు చేసింది. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల టికెట్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. క్రికెట్ అభిమానులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా, నకిలీ వెబ్‌సైట్లు, టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపులు , అనధికారిక ఏజెంట్ల ద్వారా నకిలీ ఐపీఎల్ టికెట్ మోసాలు పెరుగుతున్నాయని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ వెల్లడించారు. సైబర్ మోసగాళ్లు వీఐపీ, వీవీఐపీ పాస్‌లు, భారీ డిస్కౌంట్లు, చివరి నిమిషం టికెట్ ఆఫర్ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని వివరించారు. అనేక సందర్భాల్లో యూపీఐ, క్యూఆర్ కోడ్, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డబ్బులు తీసుకుని నకిలీ టికెట్లు పంపించడం, డబ్బుతో పరారు అవుతున్నారని పేర్కొన్నారు. ఐపీఎల్ టికెట్ బుకింగ్‌లకు డిస్ట్రిక్ట్ యాప్ అధికారిక టికెటింగ్ భాగస్వామిగా గుర్తించాలని సూచించారు.

అభిమానులు టికెట్ల కోసం చెల్లింపు ముందు వెబ్‌సైట్ యూఆర్ఎల్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని కోరారు. తెలియని ఏజెంట్లు లేదా సోషల్ మీడియా విక్రేతల ద్వారా టికెట్లు కొనవద్దని, ఓటీపీలు, బ్యాంకింగ్ వివరాలు , స్క్రీన్ షాట్లు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఎవరైనా మోసాలకు పాల్పడితే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, cybercrime.gov.in అనే వెబ్‌సైట్‌కు ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు.

చైతన్య రథం
సినిమా
గురువారం 21 మే 2026 XI

# చిక్కుల్లో 'ధురంధర్-2'

## కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు



బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన బాలీవుడ్ భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్-2' చుట్టూ చట్టపరమైన వివాదం ముసురుకుంది. ఈ సినిమాలో సాయుధ దళాల రహస్యాలు, వారి కార్యకలాపాలకు సంబంధించిన సున్నితమైన వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందంటూ ఢిల్లీ హైకోర్టులో ఒక ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. సశస్త్ర సీమా బల్ (SSB) విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న దీపక్‌కుమార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. బుధవారం ఈ కేసుపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమా అనేది కల్పిత కథ ఆధారంగా తెరకెక్కినప్పటికీ.. దేశ భద్రతా దళాల్లో పని చేస్తున్న సిబ్బంది వ్యక్తం చేసిన ఆందోళనలను, అభ్యంతరాలను అంత తేలికగా తీసిపారేయలేమంది. ఈ వ్యవహారంపై తక్షణం విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌ను న్యాయస్థానం ఆదేశించింది.

# రెడ్ శారీలో... శృతి మెరుపులు

కమల్‌హాసన్ కూతురిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్ తక్కువ టైమ్‌లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన నటనతో పాటు స్టైలిష్ లుక్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేసే శృతి తాజాగా కొన్ని ఫొటోలను షేర్ చేసింది. రెడ్ కలర్ ఫ్యూజన్ శారీలో మోడ్రన్‌గా, ట్రెండ్ లుక్‌లో మెరిసిపోయింది. ఆమె గ్లామర్ మరింత పెరిగిందని నెటిజన్లు ఆ ఫొటోలకు కామెంట్స్ చేస్తూ వాటిని నెట్టింట తెగ షేర్ చేస్తున్నారు.






## 'వడ్డీ కాసులవాడ'

# టైటిల్ లాంచ్

రాకింగ్ మంచు మనోజ్ స్టైలిష్ కమ్‌బ్యాక్‌కు రంగం సిద్ధమైంది. ఏటీవీ సమర్పణలో ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై 'వడ్డీ కాసులవాడ' సినిమాను ప్రకటించారు. మనోజ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఈ టైటిల్ కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో దూసుకెళ్తోంది. వీడియోకు అద్భుతమైన స్పందన వస్తోంది. టైటిల్ క్యాచీగా మనోజ్ మ్యానరిజానికి తగ్గట్టుగా ఉండడంతో అందరిని ఇట్టే ఆకట్టుకుంది. వీరి కాంబినేషన్‌లో 2010లో బిందాస్ సినిమా వచ్చింది. అలాంటి బ్లాక్‌బస్టర్ సక్సెస్ తర్వాత ఇన్నాళ్లకు హీరో మనోజ్ మళ్లీ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో జతకట్టడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

మన జీవితంలో ఈఎంఐలు భాగమైపోయాయి. అదే కాన్సెప్ట్‌తో వడ్డీ కాసులవాడ రూపొందుతోంది. ఈఎంఐ, వాయిదాల నేపథ్యంలో కథ సాగుతుందని, దానికి కావాల్సినంత హాస్యాన్ని జోడించినట్టు తెలుస్తోంది. ఈ వీడియోలో మనోజ్ దేవుడిని కోరుకోవడం చూస్తుంటే నవ్వు ఆగడం లేదు. ఆయనకు ఉన్న ఇబ్బందులు, ఆర్థిక పరిస్థితులు తనదైన స్టైల్‌లో దేవుడిని మొక్కడం చూస్తుంటే ఈ టైటిల్ సరిగ్గా సరిపోతుంది అనిపిస్తుంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కూడా ఈ టైటిల్ బాగా కనెక్ట్ అవుతుంది. అయితే సినిమాలో కేవలం కామెడీ మాత్రమే కాదు గుండెను పిండేసే భావోద్వేగాలు కూడా ఉన్నట్లు అర్థమవుతోంది. మొత్తం మీద కామెడీ, భావోద్వేగాలతో మనోజ్ అలరించబోతున్నట్టు తెలుస్తోంది.

తేజ్ ఉప్పలపాటి రచన, దర్శకత్వంలో పూర్తి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా 'వడ్డీ కాసులవాడ' రూపొందుతోంది. ఈ సినిమాతో వింటేజ్ మనోజ్ ఎనర్జీ, ఆయన కామెడీ టైమింగ్ చూడబోతున్నట్టు మేకర్స్ చెప్తున్నారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ అందిస్తామని పేర్కొన్నారు. ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ నేతృత్వంలో రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కిశోర్ గరికపాటి, అజయ్ సుంకర, దయా పన్నెం సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



# డ్రైవింగ్ సీట్లో 'దళపతి'

తమిళనాడు నూతన ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత 'దళపతి' విజయ్ మరోసారి తనదైన శైలిలో వార్తల్లో నిలిచారు. ఇటీవలే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉన్న ఆయన.. తాజాగా ప్రభుత్వానికి సంబంధించిన ఒక కొత్త మెడికల్ సర్వీస్ జీప్‌ను స్వయంగా టెస్ట్ డ్రైవ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధం చేసిన ఈ అత్యాధునిక అత్యవసర వాహనాన్ని స్వయంగా ఆయనే నడిపి దాని పనితీరును పరిశీలించారు.

ఈ టెస్ట్ డ్రైవ్‌కు సంబంధించిన విజువల్స్, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. సాధారణంగా ముఖ్యమంత్రులు ఇలాంటి వాహనాలను జెండా ఊపి ప్రారంభించడం చూస్తుంటాం. కానీ విజయ్ మాత్రం ప్రొటోకాల్ పక్కనబెట్టి స్వయంగా డ్రైవింగ్ సీట్లో కూర్చుని స్టీరింగ్ తిప్పడం అభిమానులను, ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. బ్లాక్ కలర్ సూట్‌లో పవర్‌ఫుల్‌గా కనిపిస్తూ ఆయన జీప్ నడిపిన తీరు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

తమిళనాడువ్యాప్తంగా... ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు అత్యవసర సమయాల్లో వైద్య సేవలను వేగంగా చేరవేయడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక వాహనాలను రూపకల్పన చేసినట్టు తెలుస్తోంది. సీఎం విజయ్ స్వయంగా ఈ జీప్‌ను డ్రైవ్ చేసి అందులోని సౌకర్యాలను, కంఫర్ట్‌ను స్వయంగా చెక్ చేయడం ఆయనకు ప్రజారోగ్యంపై ఉన్న శ్రద్ధను చూపిస్తోందని నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఆసుపత్రిలో చేరినట్టు వార్తలు

## క్షేమంగా ఉన్నానంటూ అమితాబ్ పోస్ట్

ముంబై: బాలీవుడ్ సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్ సండే దర్శన్ ఈవెంట్‌లో భాగంగా తన ఇంటి ముందు ఉన్న అభిమానులకు అభివాదం చేస్తారు. కానీ మంగళవారం రాత్రి మీడియాలో కొన్ని కథనాలు వ్యాపించాయి. నానావతి ఆస్పత్రిలో అమితాబ్ చేరినట్లు రిపోర్టులు వెలువడ్డాయి. మూడు రోజుల పాటు ఆయన ఆ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే రెగ్యులర్ మెడికల్ చెకప్ కోసం బచ్చన్ ఆస్పత్రికి వెళ్లినట్లు ఓ సోర్స్ ద్వారా తెలిసింది. రొటీన్ హెల్త్ చెకప్ కోసం వెళ్లిన అమితాబ్ మళ్లీ ఇంటికి వెళ్లిపోయారని వైద్యులు తెలిపారు. మరోవైపు తన ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్న అభిమానులనుద్దేశించి బిగ్‌బీ తన బ్లాగ్‌లో పోస్టు పెట్టారు. క్షేమంగా ఉన్నట్టు తెలిపిన ఆయన 'ప్రేమ, ప్రార్థనలు, ఇంకా మరెన్నో... అని నోట్ పెట్టారు. 83 ఏళ్ల వయసులోనూ అమితాబ్ ప్రాజెక్టులతో బిజీగా వున్నారు. రీభూ దాస్‌గుప్తా తీస్తున్న 'సెక్షన్ 84', 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్‌లో కూడా ఆయన నటిస్తున్నారు.

